706564

VISALAANDHRA, VIJAYAWADA, Phone 376 ఉదయం * Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 287 | విజయవాడ 20-1-1966 గురువారం [6 పేజీలు 10 పై

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

కుష్టు సమస్త మహావ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మా లెప్రిసిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంధే రఘురామ గుప్త
అమర జ్యోతి ప్రొడక్ట్స్ మారాపురం, కర్నూలు జిల్లా.

ఇందిరాగాంధి విజయానికి సర్వత్రా హర్షం

భారతదేశ శాంతి, అలీనవిధానాలు కొనసాగగలవని సోవియట్ సంతృప్తి

మౌలిక విధానాలను మరింత చురుకుగా అమలు జరుపవలసిఉందని శ్రీమతి గాంధి ప్రకటన

తాష్కెంట్ ప్రకటనను భారతదేశం గౌరవించుతుందని హామీ

న్యూఢిల్లీ, జనవరి 19

నూతన ప్రధాని పదవికి ఎన్నుకోబడిన శ్రీమతి ఇందిరా గాంధీ నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తాష్కెంట్ ప్రకటన క్రింద ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి యిచ్చిన హామీని భారత దేశం గౌరవించుతుందని తెలియజేశారు.

తాష్కెంటు సరళిని మనం ప్రోత్సహించవలసిన అవసరం ఉందనీ, దేశంలోను, విదేశాలలోను, శాంతి పరిరక్షణకుకృషి చేయవలసి ఉందనీ ఆమె అన్నారు.

ఇంతవరకు భారత దేశ మౌలిక విధానాలు తీవ్రంగా అమలు జరుపబడలేదనీ, అందుచేత వాటిని అంచలంచలుగా అమలు జరుపగలమేమో మనం చూడవలసి వుందనీ ఆమె అన్నారు.

నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా శ్రీమతి గాంధీకి తెలియజేసిన పిమ్మట తన గృహంలో జరిగిన పత్రికా గోష్ఠిలో శ్రీమతి గాంధీ మాట్లాడుతూ తాష్కెంట్ ప్రకటనకు తాను యిదివరకే హర్షం వెలిబుచ్చాననీ, ప్రధాని శాస్త్రి యిచ్చినహామీని గౌరవించవలసి ఉందనీ ఆమె అన్నారు. తాష్కెంటు ప్రకటన మొదటి సోపానమనీ [illegible]ంవైపు వేసిన ఏ అడుగు అయినా [illegible]చేయవలసి అన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రస్తుతం అయూబ్‌ఖాన్‌ను కలుసుకోవడం అవసరం లేదని ఆమె అన్నారు.

తాను అనుసరించబోయే స్థూల విధానాల గురించి త్వరలో ఒక ప్రకటన చేస్తానని ఆమె అన్నారు. శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వా[illegible]ండి అనుసరించిన, కాంగ్రెసు ఆమోదం పొందిన మౌలిక విధానాలను కొనసాగింతాను. ఆ విధానాలకు నేను వెన్నుపోటు [illegible]లేదు.

మౌలిక విధానాలను ఇంతవరకు తీవ్రంగా అమలు జరపలేదని భావించుతున్నాననీ, వీటిని అంచలంచలుగా అమలు జరుపగలమేమో చూడాలనీ విధానాల గురించి ఎక్కువ మాట్లాడడంకంటే ఫలితాలను సాధించడం ప్రధాన లక్ష్యంగా ఉండాలనీ అన్నారు.

శ్రీ నందా రాజీనామా సమర్పణ

శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వ స్థానానికి ఎన్నుకోబడిన పిమ్మట కొంతసేపటికి శ్రీ నందా రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకొని తాత్కాలిక ప్రధాని పదవికి రాజీనామా సమర్పించారు.

నూతన మంత్రి వర్గాన్ని ఏర్పరచ వలసిందిగా శ్రీమతి ఇందిరా గాంధీకి నాలుగంటల సమయానికి రాష్ట్రపతి తెలియజేశారు.

నూతన మంత్రి వర్గం ఏర్పడేలోగా శ్రీ నందాయే ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించాలని రాష్ట్రపతి కోరారు.

రాష్ట్రపతి భవనం నుండి ఈ మేరకు ఒక అధికార ప్రకటన వెలువడింది.

రాష్ట్రపతితో ఇందిరాగాంధి భేటీ

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నాయకురాలిగా ఎన్నుకోబడిన శ్రీమతి ఇందిరాగాంధీ నేటి సాయంత్రం 4 గంటల పిమ్మట రాష్ట్రపతి రాధాకృష్ణను కలుసుకుని మాట్లాడారు. నూతన మంత్రివర్గాన్ని ఏర్పరచ వలసిందిగా రాష్ట్రపతి ఆమెకు తెలియజేశారు.

సోమవారంనాడు మంత్రివర్గ ప్రమాణస్వీకారం

శ్రీమతి ఇందిరాగాంధి మంత్రివర్గం వచ్చే సోమవారం పదవీ ప్రమాణ స్వీకారం చేయవచ్చునని. అంతకు ఒకరోజు ముందుగా మంత్రివర్గ పేర్లు ప్రకటించబడతాయనీ తెలుస్తూంది.

మంత్రివర్గాన్ని ఏర్పరచడానికి తనకు కొన్ని రోజులు పడుతుందని ప్రధానమంత్రి పదవికి ఎన్నికైన శ్రీమతి ఇందిరాగాంధి నేడు చెప్పారు.

భారత రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణను కలుసుకొని వచ్చిన వెంటనే శ్రీమతి ఇందిరా గాంధి పత్రికా గోష్ఠి జరిపారు. కాని మంత్రివర్గ నిర్మాణం ఎప్పుడు జరిగేదీ ఆమె స్పష్టంగా చెప్పలేదు.

ప్రశ్న: మీ మంత్రివర్గంలో సమూలమైన మార్పులు వుంటాయా?

సమాధానం: మీరు కొద్దిరోజులు వేచి వుండడం మంచిది.

ప్రశ్న: మంత్రివర్గంలోకి మురార్జీదేశాయిని ఆహ్వానిస్తారా?

సమాధానం: ఇంకా మంత్రివర్గం ఏర్పడవలసి వుంది.

నేను ఎన్నుకోబడ్డానికి ముందుగానే మంత్రివర్గాన్ని ఏర్పరచడం ప్రారంభించలేదు.

మంత్రివర్గాన్ని ఏర్పాటు చెయ్యడం విషయంలో ఆలోచించ వలసిందిగా రాష్ట్రపతి తనతో నేడే చెప్పారని ఇందిరాగాంధీ తెలియజేశారు.

ప్రశ్న: నేడు జరిగిన కాంగ్రెసు పార్టీ సమావేశంలో ప్రధానమంత్రికి మురార్జీదేశాయి తన సహకారాన్ని వాగ్దానం చేశారుగదా, ఆయన సహకారాన్ని ఏ విధంగా తీసుకుంటారు?

సమాధానం: సహకారం అనేక విధాలుగా చెయ్యవచ్చు, పార్టీ సభ్యులు నాతో సహకరించవలసిందిగా నేనే అర్థించాను.

ప్రశ్న: మీరు ప్రధానమంత్రిగా మీ జన్మస్థలం అలహాబాదు వెళ్ళడానికి వీలుగా మంత్రివర్గాన్ని జనవరి 24 కు ముందర ఏర్పరుస్తారా? మంత్రివర్గంలో మార్పులు ఎలా వుంటాయి? మీరు సమాచారశాఖను నిర్వహిస్తారా?

సమాధానం: మంత్రివర్గం ఏర్పడిన తర్వాత ఆ విషయాలు చూడవచ్చు. కొద్ది కాలంలో లోక్‌సభకు ఎన్నిక కావాలని తాను భావిస్తున్నట్లు ఆమె తెలియజేశారు.

ఫిబ్రవరి 14 న మామూలుగానే పార్లమెంటు బడ్జెటు సమావేశం జరుగుతుందని చెప్పారు.

ప్రశ్న: మొరార్జీదేశాయికి 169 వోట్లు వచ్చాయి గదా? మీరు ఏమనుకుంటున్నారు?

సమాధానం: ఇతర ఎన్నికలకు దీనికి తేడా ఏమీలేదు. కొన్ని పరిస్థితుల్లో అనేక శక్తులు రంగంలోకి వచ్చి పనిచేస్తాయి. నన్ను బలపరచిన పార్లమెంటు సభ్యులతోపాటు, ఎంతోకాలంగా అన్ని ప్రాంతాలలోని భారత ప్రజలు నన్ను బలపరుస్తున్నందుకు వారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

భారత తొలిమహిళా ప్రధాని శ్రీమతి ఇందిర

(జీవిత విశేషాలు 5 వ పేజీలో)

ప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నిక

నాయకత్వానికి పోటీలో 355 - 169 ఓట్లతో శ్రీ మురార్జీదేశాయి పరాజయం

న్యూఢిల్లీ, జనవరి 19

భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రిగా శ్రీమతి ఇందిరా గాంధీ నేడు ఎన్నికయ్యారు. ఆమెతో పోటీచేసిన శ్రీ మురార్జీదేశాయ్ 355-169 ఓట్ల తేడాతో ఘోరమైన పరాజయం పొందారు.

స్వతంత్ర భారతదేశంలో ప్రధాన మంత్రి పదవికి పోటీ జరగడం ఇదేమొదటిసారి. చారిత్రాత్మకమైన ఈ పోటీలో శ్రీమతి ఇందిర అభ్యర్థిత్వాన్ని శ్రీ నందా ప్రతిపాదించగా, శ్రీ నీలం సంజీవరెడ్డి బలపర్చారు.

శ్రీ మురార్జీ దేశాయ్ అభ్యర్థిత్వాన్ని మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య ప్రతిపాదించగా, రాజస్థాన్‌కు చెందిన మరొక సభ్యుడు బలపర్చారు.

ఉదయం పది గంటలనుంచీ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీసభ్యులు ప్రధాన మంత్రి ఎన్నిక జరిగే పార్లమెంటు సెంట్రల్ హాలుకు రావడం ప్రారంభించారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట, ప్రధానమంత్రి పదవికి పోటీ జరగడం ఇదే మొదటిసారి.

ఈ ఎన్నికకు ముందు కనీవినీ ఎరుగని రాజకీయ సంచలనం, తీవ్రమైన ప్రచారం జరిగింది.

మామూలు ఎన్నికలకు జరిగే తతంగమంతా జరుగుతున్నది. సెంట్రల్ హాలు వెలుపల పోలింగ్ బూత్ ఏర్పాటుచేసివుంచారు.

ప్రధానమంత్రి పదవికి పోటీచేస్తున్న శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ మురార్జీ దేశాయ్‌లకు ఎన్నెన్ని ఓట్లు వస్తాయన్న ఊహాగానాలు ఆఖరిక్షణంవరకు చేయబడుతూనే వున్నాయి

శ్రీ మురార్జీదేశాయ్ సరిగా 10.40 గంటలకు పార్లమెంటు సెంట్రల్ హాలుకు వచ్చారు. ఆయన ప్రెస్ ఫొటోగ్రాఫర్ల అభ్యర్థనపై, ఫొటో తీయడానికి ప్రత్యేకంగా నిలబడ్డారు.

ఎన్నికలో విజయం పొందగలనన్న ఆశాభావంతో తాను వెళ్ళుతున్నానని ఆయన విలేకరులకు వివరించారు.

ఆటు తరువాత అయిదు నిముషాలకు శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ జి. ఎల్. నందాతో కలిసి, పార్లమెంటు సెంట్రల్ హాలుకు వచ్చారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యులు ఒకరు శ్రీమతి ఇందిరాగాంధీకి పుష్పగుచ్ఛాన్ని సమర్పించారు, మరొక సభ్యులు శ్రీమతి సుభద్రాజోషి. శ్రీమతి ఇందిర కప్పుకొన్న శాలువపై గులాబీ పుష్పాను అమర్చారు.

శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ నందా [illegible] నిలబడి వుండగా, ప్రెస్ ఫొటోగ్రాఫర్లు ఫొటోలు తీశారు.

శ్రీమతి ఇందిరా సెంట్రల్ హాలులోకి ప్రవేశిస్తున్న సమయంలో, పెద్ద ప్రజా సమూహం ఆమెచుట్టూ చేరి, శుభాకాంక్షలు తెలుపుతూ హర్షధ్వానాలు చేశారు.

శ్రీ మురార్జీ 10.45 గంటలకు సెంట్రల్ హాలులో ప్రవేశించి, చుట్టూ తిరుగుతూ అక్కడ వున్న పార్లమెంటరీపార్టీ సభ్యులందరికీ చేతులు జోడించి, వంగివంగి నమస్కారాలు చేశారు. తరువాత ఆయన ముందు శ్రేణిలోని ఒక సీటులో ఆసీనులయ్యారు.

తరువాత శ్రీమతి ఇందిరా గాంధీ హాలులో ప్రవేశించి, సభ్యులందరికీ వందన సమర్పణ చేశారు. శ్రీ మురార్జీ దగ్గరకు వెళ్ళి ఆమె ఆయనతో కరచాలనం చేశారు.

ప్రధానమంత్రి పదవికి పోటీ చేస్తున్న శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ మురార్జీదేశాయ్‌లిద్దరు పరస్పరం అభినందించుకొన్నప్పుడు కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి

ఆ సమయానికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ నాడార్, కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యదర్శు లిద్దరిని [illegible] నిడుకొని హాలులోకి ప్రవేశించారు. కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశం శ్రీ కామరాజ్ అధ్యక్షతన ప్రారంభం కావడానికి అప్పటికి 5 నిముషాలుంది.

శ్రీ కామరాజ్ హాలులోకి ప్రవేశించగానే మిన్నుముట్టే హర్షధ్వానాలు చెలరేగాయి. శ్రీ కామరాజ్ ఆసీనులైన సీటుకు ఒక వైపున, నందా మరొకవైపున శ్రీ సి. సుబ్రహ్మణ్యం కూర్చున్నారు.

సరిగా 11 గంటలకు శ్రీ కామరాజ్ అధ్యక్షతన చారిత్రాత్మకమైన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశం ప్రారంభమైంది.

సమావేశం ప్రారంభంకాగానే, మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య శ్రీ మురార్జీ పేరును కాంగ్రెసు పార్లమెంటరీ నాయకత్వ పదవికి ప్రతిపాదించారు. రాజస్థాన్‌కు చెందిన శ్రీ టికారామ్ పాలివాల్ బలపర్చారు.

తరువాత ప్రధాన మంత్రి శ్రీ నందా శ్రీమతి ఇందిరాగాంధీ పేరును ప్రతిపాదించగానే సభలో మిన్నుముట్టే హర్షధ్వానాలు చెలరేగాయి. శ్రీమతి ఇందిరాగాంధీ అభ్యర్థిత్వాన్ని కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి బలపర్చారు. శ్రీ దివాన్ చమన్‌లాల్ కూడా శ్రీమతి ఇందిర అభ్యర్థిత్వాన్ని బలపర్చారు.

ఈ సమావేశం ప్రారంభం కావడానికి 5 నిమిషాలముందు ప్రెస్‌ఫొటోగ్రాఫర్లందరినీ హాలునుంచి బయటకు పంపించి వేశారు.

[illegible] మధ్య నున్న బీహార్ సభ్యుడు శ్రీ కె. కె. సిన్హాను 'చక్రాలు' అమర్చివున్న కుర్చీలో హాలులోకి తీసుకు వచ్చారు.

శ్రీ కామరాజ్ సమావేశాన్ని ప్రారంభిస్తూ తమిళంలో క్లుప్తంగా మాట్లాడారు.

రాష్ట్ర ముఖ్యమంత్రులు, కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు ప్రముఖులైన ఇతర ప్రేక్షకులు, పత్రికా విలేకరులు హాలు పై భాగంలోని గ్యాలరీలలో ఆసీనులయ్యారు. అక్కడినుంచి క్రింది భాగంలో జరుగుతున్న ఎన్నికను స్పష్టంగా చూడవచ్చు.

సరిగ్గా 11-05 నిముషాలకు సమావేశాన్ని ప్రారంభిస్తూ, శ్రీ కామరాజ్ చేసిన ముక్తసరి ప్రసంగం ఇది:

"స్నేహితులారా: కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుని ఎన్నుకొనడానికి మనమిక్కడ సమావేశమయ్యారు. 19 నెలల క్రితం ఇదే హాలులో మనమంతా సమావేశమయ్యాం. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని నాయకునిగా ఎన్నుకున్నాం. ఆయన తన తుది శ్వాసవరకు ఈదేశాన్ని అమోఘమైనరీతిలో నడిపించారు. ఇప్పుడు కొత్త నాయకుని ఎన్నుకోవలసిన బాధ్యత మనపై పడింది. అభ్యర్థుల పేర్లను ప్రతిపాదించవలసిందిగా కోరుతున్నాను" అనిచెప్పి శ్రీ కామరాజ్ కూర్చున్నారు.

శ్రీమతి ఇందిరా, శ్రీ మురార్జీ పేర్లు తప్ప, మరే పేరూ ప్రతిపాదించబడలేదు.

ఖాళీ బ్యాలెట్ పెట్టెలను సభ్యులందరికీ చూపించి, ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ జి. ఎస్. పాథక్ సీలు వేశారు.

అంతకు ముందు హాలులో ప్రెస్ ఫొటోగ్రాఫర్లు వున్నందున శ్రీ మహావీర త్యాగి అభ్యంతరం తెలిపారు.

ఎన్నిక కార్యక్రమం ప్రారంభమైంది. మొత్తం 516 మంది సభ్యులు హాజరయ్యారు. "అ"కారాదిక్రమంలో సభ్యులను వరుసగా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి పిలువగా, ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ పాథక్ వారికి బ్యాలట్ పేపరు అందజేస్తున్నారు.

లోకసభలోని కాంగ్రెసుసభ్యులు 375 మందిలో 353 మంది, రాజ్యసభలోని 176 మందిలో 163 మంది హాజరయ్యారు.

శ్రీమతి ఇందిరా గాంధీ ఓటు వేయలేదు. బ్యాలట్ పత్రం ఇవ్వడానికి ఆమెను 11.40 గంటలకు పిలిచారు. ఆమె సరాసరి శ్రీ మురార్జీ దగ్గరకు వెళ్ళి, ఏదో మాటాడిన పిమ్మట, ప్రధాన ఎన్నికల అధికారి వద్దకువెళ్ళి తాను ఓటు వేయదలచ లేదని తెలిపారు. ఆమె తిరిగి వెళ్ళి తన సీటులో కూర్చున్నారు.

శ్రీ మురార్జీకూడా ఓటు వేయలేదు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకి చెందిన మరొక ఇద్దరు సభ్యులు ఆలస్యంగా హాలులో ప్రవేశించటంతో, హాజరైన సభ్యుల సంఖ్య 518 కి పెరిగింది.

మొదట రాజ్యసభ సభ్యులు ఓటు వేశారు.

ఎన్నిక ఫలితం తెలుసుకోవాలన్న ఆతుర

(మిగతా 5 వ పేజీ)

కాంగ్రెస్‌లోని అభివృద్ధికర శక్తులకు ఇది విజయమని పలువురి ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 19

భారతదేశ నూతన ప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నిక కాంగ్రెస్‌లోని అభివృద్ధికర శక్తులకు విజయమనీ. దేశంలో ప్రజాస్వామిక శక్తులు బలపడటానికి దారితీయగలదనీ సర్వత్రా హర్షం వెలిబుచ్చుతున్నారు.

భారతదేశం నెహ్రూ శాస్త్రిగార్ల నాయకత్వాన అనుసరించిన అలీన, శాంతియుత సహజీవన విధానాలను, ప్రభుత్వరంగాన్ని బలపరచడం ద్వారా ఆర్థికాభివృద్ధి విధానాన్ని కొనసాగించే గ్యారంటీ శ్రీమతి ఇందిరా గాంధి ఎన్నికద్వారా ఏర్పడిందని సోవియట్ వర్గాలవారు హర్షం వెలిబుచ్చారు

శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ

లోకసభ ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఎస్ ఎమ్. బెనర్జీ తమ ప్రకటనలో శ్రీమతి ఇందిరాగాంధీ గెలుపు కాంగ్రెసులోని అభివృద్ధికర శక్తులకు విజయంగా తమ హర్షం వెలిబుచ్చారు. కాని సుస్థిర ప్రభుత్వాన్ని సాధించడంకోసం సమర్థవంతమైన శక్తివంతమైన ఉపముఖ్యమంత్రి అవసరం అని ఆయన అన్నారు.

శ్రీమతి అరుణా అసఫాలీ

అభివృద్ధికరమైన దానికంతటికీ శ్రీమతి ఇందిరాగాంధి చిహ్నమని మన ఆలోచనా విధానంలో ఆమె దేశభక్తియుతమైన ప్రగతిశీలకమైన స్వభావాన్ని తీసుకురాగలదనీ శ్రీమతి అరుణా అసఫాలీ విశ్వాసాన్ని వెలిబుచ్చారు. ఊగిసలాట తత్వాన్ని అరికట్టి గత విధానాలను అమలు జరపేటట్లు ఆమె చేయగలదని అన్నారు. ఈ నూతన నాయకత్వం తన పూర్తి పరిధులను అందుకొనడానికీ వీలుగా ఆదిలేవదీసిన ఆశాభావం పూర్తిగా నెరవేరేటట్లుగా మనం శాయశక్తులా పాటుపడాలని శ్రీమతి అసఫాలీ అన్నారు.

శ్రీ కె. పి. ఎస్. మీనన్

తాష్కెంట్ అవగాహనను కొనసాగించడానికి శ్రీమతి ఇందిరాగాంధి ఎంతగానో తగి వున్నారని సోవియట్‌లో మాజీ భారత రాయబారి శ్రీ కె పి. ఎస్. మీనన్ ఇక్కడ ఒక సభలో అన్నారు. స్టాలిన్ జీవించి వుండగా తాను, శ్రీమతి ఇందిరాగాంధి తాష్కెంట్ సందర్శించామని. ఆనగరాన్ని సందర్శించిన విదేశీయులలో తామే ప్రథములని అన్నారు. శ్రీమతి ఇందిరాగాంధి విజయానికి భారతీయులందరూ సంతసించగలరని అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ ఛెర్మన్

కాంగ్రెస్ విధానాలను ప్రగతి పథంలో శ్రీమతి గాంధీ అమలు జరపగలరన్న, ప్రజలకు వ్యతిరేకమైన విధానాలను వదలిపెట్టగలదన్న ఆశాభావాన్ని కమ్యూనిస్టు పార్టీ ఛైర్మన్ శ్రీ డాంగే వ్యక్తంచేశారు.

శ్రీ అచ్యుతమేనన్

భారత ప్రభుత్వ విధానాల్లో సమూలమైన విప్లవ మార్పులు వస్తాయని ఆశించకపోయినప్పటికీ అత్యధిక మెజారిటీతో శ్రీమతి ఇందిరా గాంధీ భారత ప్రధానమంత్రిగా ఎన్నుకోబడటం అత్యంత హర్షణీయమని కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సి. అచ్యుతమేనన్ పత్రికలవారితో చెప్పారు.

ప్రపంచంలోని పెద్ద దేశాల్లో ఒకటైన భారతదేశంలో మొట్టమొదటగా ఒక మహిళ ప్రధానమంత్రిగా ఎన్నుకోబడటం అపూర్వమని అన్నారు.

తన తండ్రితో ఇందిరాగాంధి చాలా సన్నిహితంగా వుండేవారనీ, అందుచేత ఆమె తన తండ్రి రూపొందించిన విధానాలను ముందుకు తీసుకొని పోతారని ఆశిస్తున్నాననీ ఆయన చెప్పారు.

శ్రీ వి. కె. కృష్ణమీనన్

ప్రభుత్వాన్ని, నూతన ప్రధానమంత్రిని అత్యధిక సంఖ్యాకులు బలపరుస్తారనే అనుకుంటూన్నాను ఎన్నిక ఫలితానికి చాలా సంతోషిస్తున్నానని శ్రీమతి ఇందిరాగాంధీకి అభినందనలు తెలియజేస్తూ శ్రీ వి. కె. కృష్ణమీనన్ చెప్పారు.

అనేక కష్టాలు ఎదురైనప్పటికీ, భారత ప్రజలు, పార్లమెంటు, జాతీయ నాయకత్వం సమయం వచ్చినప్పుడు అనేకసార్లు ఏకమయ్యారని ప్రపంచం తెలుసుకొంటుందని ఆయన అన్నారు.

అనేక సంవత్సరాలుగా అమలు జరుగుతున్న నెహ్రూ [illegible] విధానాలు సరియైనవనీ, బలపడుతున్నాయనీ నేడు జరిగిన ఎన్నికలో దేశం సాక్షిగా నిరూపించిందని ఆయన అన్నారు.

సోవియట్ వర్గాల హర్షం

మాస్కో, జనవరి 19

తన తండ్రి పండిత నెహ్రూచే రూపొందించబడి, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిచే ముందుకు తీసుకుపోబడిన అలీన విధానం, శాంతియుత సహజీవనం, ప్రభుత్వ రంగాన్ని బలపరచడం ద్వారా భారతదేశ ఆర్థికాభివృద్ధిని కొనసాగించడానికి పార్లమెంటరీపార్టీ నాయకురాలుగాను, ప్రధాన మంత్రిగాను శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికకావడం హామీగా వుండగలదని మాస్కోలోని రాజకీయ వర్గాలు అభినందిస్తున్నాయి.

నేటి సాయంత్రం న్యూఢిల్లీలో ఎన్నిక ఫలితం ప్రకటించిన కొద్దినిమిషాలకే సోవియట్ వార్తా సంస్థ టాస్ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకురాలుగా శ్రీమతి ఇందిరా గాంధి 'ఎన్నికలో విజయం' సాధించినట్లు ప్రకటించింది.

శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వం క్రింద మంత్రివర్గాన్ని ఏర్పరచుటకు ముందుగా అనుసరించవలసిన కొన్ని విధానాలను కూడా సోవియట్ పాఠకుల [illegible]కోసం టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రస్తుత మంత్రివర్గంలోని ఇందిర సహచరులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీనియర్ కాంగ్రెసు నాయకులు ఇందిరాగాంధీ అభ్యర్థిత్వాన్ని బలపరచిన దృష్ట్యా, ఎన్నిక ఫలితం ఇందిరాగాంధికి అనుకూలంగానే వుంటుందని ఇక్కడ భావించడమైంది.

సోవియట్ యూనియన్‌ను ఇందిరాగాంధీ వ్యక్తిగతంగా సందర్శించినందున సోవియట్ నాయకులు ఆమెను ఎరుగుదురు. ఆ సందర్భాలను పురస్కరించుకొని సోవియట్ నాయకులు ఇందిరాగాంధీతో భారత-సోవియట్ సంబంధాలపై నేకాకుండా, అనేక అంతర్జాతీయ సమస్యలపైన కూడా చర్చలు జరిపారు. నెహ్రూ సోవియట్ యూనియన్ పర్యటనల సందర్భంలో ఇందిరాగాంధీ, తండ్రితో కూడా వెళ్ళారు. అంతేకాకుండా గత సంవత్సరం ఆమె స్వయంగా మాస్కో సందర్శించారు.

జనవరి 19 న జరగబోయే ఎన్నిక, భారత ప్రభుత్వ అధినేత ఎవరయేదీ నిర్ణయిస్తుందని సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా ఎన్నిక సందర్భాన్ని పురస్కరించుకొని నిన్న ప్రచురించింది.

తన తండ్రి జవహర్లాల్ నెహ్రూ విధానాలను, లాల్‌బహదూర్‌శాస్త్రి కొనసాగించిన విధానాలను, ఇందిరా గాంధీ కొనసాగించి

(మిగతా 5 వ పేజీ)

ఇదేగా శ్రీ మురార్జీ ప్రజాస్వామ్యం!

న్యూఢిల్లీ, జనవరి 19

"శ్రీ మురార్జీ దేశాయ్‌గారి" ప్రజాస్వామ్యం" ఎలాంటిదో ఎవరికి తెలియదు?" అని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు ఈ క్రింది ఉదంతాన్ని గుర్తుచేశారు.

శ్రీ మురార్జీ దేశాయ్ కేంద్ర ఆర్థిక మంత్రిగా వున్నప్పుడు బంగారంకంట్రోలు బిల్లుపై అభిప్రాయాన్ని తెలుపడానికి అటార్నీ జనరల్‌ను లోకసభకు పిలిపించవలసిందన్న పార్లమెంటు సభ్యులు కోరగా మొత్తం లోకసభ అంతా ఒక్కటై కోరినా, తానా పనిని చచ్చినా చేయబోనని ప్రకటించినది ఈ మురార్జీయేనన్న సంగతి పార్లమెంటు సభ్యులందరికీ తెలుసు అని శ్రీ డి. పి మిశ్రా అన్నారు.

విశాలాంధ్ర

నూతన ప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నిక

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నాయకత్వ స్థానానికి శ్రీమతి ఇందిరా గాంధీ ఎన్నికయ్యారు

కాంగ్రెస్‌పార్లమెంటుసభ్యుల్లో 355 మంది ఆమెకు ఓటుచేయగా, ఆమెతో పోటీచేసిన శ్రీ మురార్జీదేశాయికి 169 మంది ఓటు చేశారు

భారతదేశ రాజకీయరంగంలో అత్యున్నతమైన ప్రధాన మంత్రి పదవిని మొట్ట మొదటిసారిగా, ఒక మహిళ అలంకరించడ మొక్కటే కాదు ఈ ఎన్నికలోని ప్రత్యేకత స్వతంత్ర భారతావనిలో ఈస్థానానికై అధికార పార్టీలో ఎన్నిక అంటూ జరగడం ఇదే మొదటిసారి.

జవహర్‌లాల్‌నెహ్రూ ఉన్నన్నాళ్ళు ఆయన ఏకైక నాయకత్వాన్ని ప్రశ్నించే సమస్యే ఉత్పన్నంకాలేదు.

చివరి రోజులలో తన బాధ్యతను నిర్వహించడానికై నెహ్రూ ఎన్నుకొన్న శ్రీ శాస్త్రికి, నెహ్రూ అనంతరం ప్రధాని కావాలని ఎదురుచూస్తూ వున్న మురార్జీకి పోటీజరిగేదేకాని, శ్రీ కామరాజ్ చాతుర్యంవల్ల అది కొద్దిలో తప్పిపోయి శ్రీ మురార్జీ కాంగ్రెస్‌లోని బహుజనాభిప్రాయానికి తల ఒగ్గారు.

శ్రీ శాస్త్రి ఆకస్మిక మరణంవల్ల పరిస్థితులే మారిపోయాయి. ప్రధాని పదవి ఖాళీ అయిన సమాచారం అందీ అందకముందే. ఈ దఫా తను ప్రధాని పదవికి పోటీ చేయనున్నానని భువనేశ్వర్‌నుండి శ్రీ మురార్జీ ప్రకటించారు.

ప్రధాన పదవిఅంటే ఎవరికి చేదు? అది అందని పండని అనుకొన్నవారు తప్ప. మిగతా అగ్రనాయకులపేర్లన్నీ ఈసారి ప్రధాని పదవి పోటీ సందర్భంలో వినిపించాయి. శ్రీ చావన్, నందాలు సైతం రంగంనుండి తప్పుకొని శ్రీమతి ఇందిరాగాంధీని బలపరచడానికి నిర్ణయించుకోవడం ఒక్క గుజరాత్ ముఖ్యమంత్రి తప్ప మిగతా రాష్ట్రాల ముఖ్య మంత్రులూ వారి వెనుకవున్న పార్లమెంటు సభ్యులూ శ్రీమతి ఇందిరా గాంధీ పేరును ప్రధాని పదవికి ప్రతిపాదించడంతో ఆమెకే ఎక్కువ విజయావకాశాలున్నాయని తేలిపోయింది అంతవరకు శ్రీ మురార్జీ పక్షంలో వున్న శ్రీ జగ్జీవన్‌రాం సైతం తిరిగిపోయారు

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకత్వ స్థానానికి ఎన్నికయ్యే వ్యక్తే భారతప్రభుత్వాధినేత అవుతారు. కాబట్టి ఈ ఎన్నిక ఇతర రాజకీయ పార్టీల దృష్టినే కాక యావత్ప్రజల దృష్టినీ ఆకర్షించడం సహజం /

ఉభయులూ అధికారపార్టీ సభ్యులే కాబట్టి, ఎవరెన్నికైనా ఒకటే అని నిర్లిప్తత ప్రదర్శించిన పి. యస్ పి నాయకులు తప్ప, మిగతా ప్రతిపక్ష పార్టీలు ఎవరు నెగ్గడం మంచిదో ప్రత్యక్షంగానో పరోక్షంగానో సూచించారు ఇది కేవలం వ్యక్తుల మధ్య పోటీ కాదనేది ఇందువల్లనే స్పష్టమవుతూవుంది. ఇందులో కాంగ్రెస్‌లోని ముఠా స్పర్ధలూ, కొందరు ప్రముఖ నాయకుల పదవీ వ్యామోహమూ పాత్ర వహించడం లేదనికాదు. కాంగ్రెస్‌వంటి పెట్టుబడిదారీ పార్టీ అటువంటివాటికి అతీతంగా వుంటుందని ఏ శాస్త్ర రాజకీయ పరిజ్ఞానమున్నవాడూ అనుకోడు.

కాని, కాంగ్రెస్‌లో అంతరీనంగా వున్న రెండు ధోరణుల్లో శ్రీ మొరార్జీ ఒక దానికి ప్రతినిధి అయితే శ్రీమతి ఇందిరాగాంధీ మరొక దానికి ప్రతినిధిగా వున్న విషయం ఎవరూ కాదన లేరు,

అంతర్జాతీయ రంగంలో శాంతి, అలీన విధానాలకు, సోషలిస్టు దేశాలతో ఇతోధిక సాన్నిహిత్యం సామ్రాజ్యవాద వ్యతిరేకత, దేశీయ రంగంలో ప్రభుత్వరంగ విస్తరణ లౌకిక ప్రజాస్వామ్యం - ఈధోరణికి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రతినిధి.

శాంతి, అలీన విధానంలో మార్పు, సామ్రాజ్య వాదులతో మరింత సాన్నిహిత్యం. వారి పెట్టుబడులను ఆకర్షించడానికై వారికి మరింత లొంగుబాటు ప్రభుత్వ రంగ విస్తరణపై ఆంక్ష, గుత్త పెట్టుబడి దారులకు సంపూర్ణ స్వేచ్ఛ, మత శక్తులతో సహకారం - ఈ ధోరణికి శ్రీ మురార్జీ ప్రతినిధి.

బొంబాయి ముఖ్యమంత్రిగా, కేంద్రంలో ఆర్థిక మంత్రిగా ఆయన వ్యక్తం చేసిన అభిప్రాయాలు, తీసుకొన్న చర్యలేకాక, పదవీ విరమణ చేసిన తరువాత ఆయన "టైమ్స్ ఆఫ్ ఇండియా"లో వ్రాసిన వ్యాస పరంపరలో ఆయన విధానాలేమిటో స్పష్టం చేస్తున్నాయి

ఒక్కమాటలో చెప్పాలంటే కాంగ్రెస్‌లోని ప్రచ్ఛన్న స్వతంత్ర పార్టీ నాయకుల్లో ఆయన ముఖ్యులు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన పద్ధతులు అవలంబిస్తున్నారని నెపంపెట్టి కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ ప్రభృతులంపై స్వతంత్రపార్టీ, జనసంఘ్ పి ఎస్ పి నాయకులు విరుచుకు పడటం అందువల్లనే. కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఎన్నికలలో కాంగ్రెస్ కార్యవర్గం లేక ముఖ్యమంత్రి పదవులలో వున్న కాంగ్రెసు నాయకులు జోక్యం కలిగించుకోవాలా వద్దా అనేది వాస్తవంలో ఆ పార్టీ అంతరంగిక విషయమేకాని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి సంబంధించిన సమస్యకాదు.

కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులకే సంపూర్ణ స్వేచ్ఛ ఇస్తే, తమ విధానాలకు అనుకూలుడైన శ్రీ మురార్జీ ప్రధానిగా ఎన్నిక కాగల అవకాశాలు ఎక్కువ వున్నాయని వారి ఆశ. ఒకానొక ప్రముఖ గుత్త పెట్టుబడిదారు చేతుల్లో40మంది కాంగ్రెస్‌పార్లమెంటు సభ్యులున్నారని శ్రీ నందా గతంలో బయటపెట్టిన సంగతిని గుర్తుకు తెచ్చుకొంటే ఎందుకు కాంగ్రెస్‌లోనిమురార్జీ వర్గమూ, జనసంఘ్, స్వతంత్రపార్టీ నాయకులు కాంగ్రెస్ అధ్యక్షునిపై దాడి ప్రారంభించారో గ్రహించవచ్చు

ఈ వర్గం ఒత్తిడి మూలంగా అసలే ఊగిసలాటలతో కూడిన శాంతి అలీన విధానాలు మురార్జీ తిరగదోడే ప్రమాదం తప్పిపోతుందనే కారణం వలనే శ్రీ డాంగే శ్రీమతి ఇందిరా గాంధీ విజయావకాశానికి హర్షం ప్రకటించారు,

ఈఎన్నికలలో విధానాలకు సంబంధించినవివాదమున్నదనేవిషయంగ్రహించే శ్రీ మురార్జీ ఆపద మొక్కులుకూడా మొక్కారు. అయితే ఒకటి మాత్రం ఆయన సైతం అంగీకరించక తప్పలేదు. కాంగ్రెస్‌పార్టీ విధానాలు ఒకటే అయినప్పటికీ వ్యక్తులనుబట్టి వాటిని అమలు జరపడంలో తేడాలుంటాయన్నారు. తాను అమలుజరిపే పద్ధతికి మచ్చుతునకగా, తాష్కెంట్ ప్రకటన అమలును గురించి ఆయన అన్న మాటలను తీసుకోవచ్చు.

పాకిస్థాన్ నాయకులు చెప్పుతున్న మాటల దృష్ట్యా మనం జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు శ్రీ మురార్జీ ఈ ప్రకటనను ఖచ్చితంగా అమలు జరపాలని అంటున్న అయూబ్ మాటలకు గాక, దానికి వ్యాఖ్యలు చేస్తున్నవారి మాటలకు ప్రాధాన్యం ఇవ్వటం వల్లనే. ఆయన అధికారంలోకి వస్తే అది ఎలా అమలుజరుగుతుందో ఊహించుకోవచ్చు అయితే శ్రీమతి ఇందిరా ప్రధానికాగానే అంతా సవ్యంగా జరుగుతుందని భ్రమపడరాదు ప్రభుత్వంలోను, వారి పార్టీలోను అభివృద్ధి నిరోధక శక్తులు బలమైన స్థానాలలో ఉన్నాయి

కాంగ్రెస్‌లో అభివృద్ధి నిరోధక ముఠాలో ఒక భాగం, వచ్చే ఎన్నికలను దృష్టితో పెట్టుకొని, ప్రజాభిమానం పొందిన శ్రీమతి ఇందిరా గాంధీకో పుతాక్కిన విషయం గమనార్హం మురార్జీ ఓడినా మంత్రివర్గ పునర్నిర్మాణంలో వీరి ఒత్తిడి తీవ్రంగా వుంటుందనడంలో సందేహం లేదు. ప్రభుత్వవిధానాలను అమలు జరపడంలో మంత్రులు కీలక పాత్ర వహించినప్పటికీ, వాటిని తిప్పికొట్టడంలోకాని, ముందుకు తీసుకొని పోవడంలోకాని ప్రజలు నిర్ణయ పాత్ర వహించగలరు

అందువల్ల అతివాద ప్రతిపక్ష పార్టీలు ప్రజాతంత్ర నిర్మాణానికి పూనుకోవలసిన అవసరానికి నేడు అత్యంత ప్రాముఖ్య ముంది,

శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికతో ఒక్కడుగు వెనుకకు వేసిన మితవాద అభివృద్ధినిరోధక శక్తులను దెబ్బతీయగల ఈ ఉద్యమంలో కాంగ్రెసులోని అభ్యుదయ కాముకులందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

నా సోవియట్ పర్యటన అనుభవాలు

[ఆంధ్ర ప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఐ. సుబ్బారెడ్డిగారు గత నవంబరు నెలలో భారత యువజన ప్రతినిధివర్గ నాయకుడుగా సోవియట్ యూనియన్‌లో పర్యటించారు ఆయన తన పర్యటన అనుభవాలను వివరిస్తూ రాసిన మొదటి వ్యాసాన్ని నేడు ప్రకటిస్తున్నాము]

ఐ. సుబ్బారెడ్డి
(ప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షుడు)

నవంబరు 5:
ఉదయం 10 గం॥లు

మహాకవి వూహించిన 'మరో ప్రపంచానికి. మహా నవంబరుకి రూప కల్పన గావించిన మొట్టమొదటి సోషలిస్టు దేశానికి మొదటి సారిగా వెడుతున్నప్పుడు కలిగే వుత్సాహంతో పాలం విమానాశ్రయం చేరుకున్నాం. నవంబరు 7 వ తేదీన మాస్కోలో జరిగే విప్లవ దినోత్సవాలను చూడటానికి రమ్మని సోవియట్ యువజన సంస్థలనుండి మాకాహ్వానం.పాస్‌పోర్టు, వీసా, 'పి' ఫారం వగైరా అన్నీ ఢిల్లీలో మూడు రోజుల వ్యవధిలోనే సంపాదించుకో గలిగాం. అంత తక్కువ వ్యవధిలో అన్నీ అమరడం మా అదృష్టమే.

ఈవారం సోవియట్ "ఏరోఫ్లోట్" సర్వీసు లేదు, 'ఎయిర్ ఇండియా' లో బయలుదేరి బొంబాయిలో ఒక గంటసేపు ఆగి తిరిగి బయలుదేరి వరాసరి మాస్కోకు వెళ్ళాం. ఇండియా పాకిస్థాన్ మధ్య యుద్ధం రాజుకోవడానికి పూర్వం, ఢిల్లీనుండి వరాసరిగా హిమాలయాల మీదుగా, తాష్కెంట్‌ద్వారా మాస్కోకు 6½ గంటల వ్యవధిలో విమానం వెళ్ళేది. ఇప్పుడు కొద్దిగా చుట్టు ప్రయాణం. 2 గంటలు ఎక్కువ పట్టుంది, పాడు యుద్ధం మూలంగా సుందరమైన హిమాలయాలను చూడడానికి వీలులేదు కదా, ఐనా నిరుత్సాహపడవలసిందేమీ లేదు. మా విమానం విశాల అరేబియా సాగరంపైనా సోవియట్ జార్జియా రాష్ట్రంలోని మంచుతో కప్పబడి ధవళకాంతులను వెదజల్లె కాకసస్ శిఖరాలపైనా ఎగిరేటప్పుడు అనిర్వచనీయమైన ప్రకృతి సౌందర్యాన్ని తిలకించి ఆనందించాం. 37 వేల అడుగుల ఎత్తున గంటకు 530 మైళ్ళ వేగంతో దూసుకుపోతున్న మా బోయింగ్ విమానానికి వేల అడుగుల క్రింద ప్రళయ గర్జనలకు పేరుగాంచిన విలిమేఘాలు కొట్టేసిన దూది గుట్టల్లాగా నిశ్చేష్టితంగా పడి వున్నాయి.

గం॥ 8 ల ప్రయాణం సునాయాసంగా సాగింది, భారత విమాన చోదకుల నేర్పు కూడా. జాగ్రత్తగానూ విమానాలను నడపడంలో ప్రపంచ ప్రఖ్యాతిని పొందినవారని ఒక సిరోవ్ [illegible] నాతో అన్నారు.

భారతకాలమానం సాయంత్రం 8 గంటలు (మాస్కో కాలం సాయంత్రం 6-30 గ॥) మాస్కో 'షెరిమెత్యేవో' విమానాశ్రయం. సోవియట్ యువజన సంస్థల కమిటీ ప్రథమ వుపాధ్యక్షుడు యూరోవాయ్, ఆసియా యువజన సంస్థల శాఖాధిపతి వ్యలోవ్, మా దుబాసి 'కషా' (అలెగ్జాండ్రోవిచ్)స్వాగతంచెప్పారు. "యునోస్ట్" (యువజన) హోటల్‌లో మా మకాం, అన్ని ఆధునిక సౌకర్యాలుగల్గి పదంతస్తులతో 530 గదులుగల యీ హోటలును 1961 లో నిర్మించారు. వివిధ దేశాలనుండి, ప్రాంతాలనుండీ వచ్చే యువజన ప్రతినిధులకు సోవియట్ యువజన సంస్థల కమిటీ యిక్కడే బస ఏర్పాటుచేస్తుంది.

మాతోపాటు దక్షిణ అమెరికా, ఆఫ్రికా, యూరోప్, ఆసియాల దేశాలనుంచి వచ్చిన అనేక మంది యువతీ యువకులు యిక్కడేవున్నారు. నలుపు తెలుపు, గోధుమవర్ణం-అనేక రంగులవారూ, జాతులవారూ భాషలవారూ చెందిన యువ ప్రపంచానికి అక్కరైన ప్రతీకగా భాసించింది యునోస్ట్ హోటల్. మొహాలెరక్కపోయినా, భాష అర్థంకాకపోయినా మేమందరం కలిసిమెలసి తిరుగుతూ ఒకరి పరవన మరొకరం బోసేస్తున్నప్పుడు సౌజన్యం, స్నేహం, సౌహార్ద్రం వెల్లివిరుస్తున్నాయి.

రాత్రి భోజన కాలంలో పక్కను అర్కస్టి తయారీ టప్లెర్డర్ రేడియోగ్రామ్ పాడుతున్నది. శాస్త్రీయ సంగీతం మొదలుకొని అమెరికన్ "ట్విస్టు"వరకు ఎవరెవరి కిష్టమైన రికార్డులను యువకులు మెషీన్‌లో కాసెక్కును వేసి పాడించుకుంటున్నారు. అమెరికన్ 'ట్విస్టు' సంగీతం వినపడుతున్నప్పుడు రష్యన్ యువకులు ట్విస్టును కూడా విని ఆనందిస్తారా అని నా పక్కనే కూర్చున్న సోవియట్ యువజన కమిటీ అధ్యక్షవర్గ సభ్యుడు ఆ్యడీని అడిగాను, తనకు అది యిష్టం లేదన్నాడు నెత్తును ప్రకోపించే ప్రయోజన శూన్యమైన బీటల "ట్విస్టు" అన్నారు. ఐతే కొంతమంది రష్యన్ యువకులకు దానిపైన మోజు వుండ వచ్చునన్నాడు, తమ దేశంలోకి రాకుండా దీన్ని నిషేధించడం లేదని అయితే అలాంటివి మంచివికాదని అత్యధిక సంఖ్యాక యువజనుల భావిస్తారనీ, తమ యువజన పత్రికలోనూ, రేడియోలోనూ బోధనాత్మకమైన ప్రచారం చేస్తుంటామనీ అన్నారు. అలాగే మద్యపానం అబ్‌స్ట్రాక్టు అర్థంపంటి ధోరణులను సోవియట్ యువజన సంస్థలు ప్రోత్సహించవన్నారు.

నవంబరు 6 ఉ॥ 11 గం॥లు

సోవియట్ యువజన సంస్థల కమిటీ కార్యాలయానికి ప్రోగ్రాం మేరకు వెళ్ళాం, విశాలమైన ఆటు (సంక్షుయారిటీ) హాలుకు టానికి సోవియెట్ ప్రజల ప్రత్యేక [illegible] స్వాగతం. కొద్ది నిముషాలు అనన్యమైనా ఏదో విలువైన వస్తువును పోగొట్టుకున్నట్లు భావనకలాను.

కమిటీ వుపాధ్యక్షుడు రోమికోవ్ తన గదిలో మా పర్యటన కార్యక్రమాన్ని గురించి మాతో చర్చించారు, మా 15 రోజుల పర్యటనలో మాస్కో, లెనిన్‌గ్రాడ్ జార్జియా రాష్ట్రాలను నిర్ణయించారు. ఇంకా ఏమైనా చూడాలనివుంటే నిర్మొహమాటంగా చెప్పమని అడిగారు. వాళ్ళకి అనుకూలం కాకపోతే వాతావరణం అనుకూలించదనుకుంటె సైబీరియా ప్రాంతంలోని "బ్రాట్స్కు" హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టును చూడాలని వుందన్నాం. సోవియట్ యువకుల ధైర్యసాహసాలకు ప్రతిబింబమైన ప్రాజెక్టు-అది దీనిలో శ్రీ [illegible] మాతో చెప్పారు. వీలైతే తప్పక చూపిస్తామన్నారు. మా అభ్యర్థన మేరకు "బ్రాట్స్కు"లోని యువజన సంస్థ ప్రతినిధులతో మాస్కోలో ప్రోగ్రాం కూడా చేర్చారు.

మాస్కోలో యీ కాలంలో విపరీతమైన చలి. ఇంకా పూర్తిగా చలికాలం ప్రారంభం కాలేదట. అప్పుడే మైనస్ 13 సెంటీగ్రేడ్ వుంది. మంచు కురుస్తూ వుంది. వున్ని సూటు ఓవర్‌కోటూ లేకపోతే వుండటం కష్టం. అందరికీ యీ దుస్తులున్నాయి ఇళ్ళలోనూ హోటళ్ళలోనూ అన్ని రకాల ప్రయాణ సాధనాల్లోనూ హీటింగ్ సిస్టం (వేడిగావుంచే పద్ధతి) వుంది. బయట ఎంత చలిగావున్నా లోపల వెచ్చగా సౌకర్యంగావుంటుంది. 63 లక్షల జనాభాగల మహానగరం మాస్కో ఏవేళ చూసినా ఎంతో హుందాగా వుంది, కలం అనేది వినపడదు. కార్లు, బస్సుల హారన్‌మోతలు వినబడవు. నగర మధ్యంలో ఫ్యాక్టరీలు, పరిశ్రమలు లేవు. రోడ్లు అద్దాల్లాగా పరిశుభ్రంగా వున్నాయి.

సా॥ 5: పురాతన క్రెమ్లిన్ భవనాల మధ్యనున్న అధునాతన భవనం "పాలెస్ ఆఫ్ కాంగ్రెస్" లోని స్వాగత సభకు హాజరైనాం. ఏడు అంతస్తులుగల యీ భవనం గాజుతోనూ, గ్రానైట్‌తోనూ నిర్మించారు, 6 వేల మంది ప్రేక్షకులుకూర్చోవచ్చు. సోవియట్ దేశంలోని ప్రతి రిపబ్లిక్ నుండి వుత్తమ కార్మిక, కర్షక ప్రతినిధులూ, పార్టీ, ప్రభుత్వ వుద్యోగులూ విద్యార్థులూ, విదేశాలనుండి వచ్చిన సౌహార్ద్ర ప్రతినిధులు హాజరైనారు. అంతా పండుగ వాతావరణం. యాంత్రిక చోదితాలైన మెట్లవరుసలతో (ఎస్కలేటర్ స్టెయిర్ కేసెస్), అధునాతనమైన లైటింగు, శబ్ద పరికరాలతో యీ భవనం ఇంద్ర భవనమా అన్న భావన కలిగిస్తుంది, సోవియట్ ప్రథమ ఉపప్రధాని పోల్యాన్స్కీ స్వాగతోపన్యాసం తరువాత సోవియట్ రిపబ్లిక్కులనుండి వుత్తమ సాంస్కృతిక ప్రదర్శన జరిగాయి. ఇక్కడున్న స్టేజి బ్రహ్మాండమైనది. ప్రఖ్యాతిచెందిన బోల్షోయ్ థియేటరు ప్రేక్షకులకు గొప్పది. దక్షిణ అమెరికా ఆఫ్రికా, ఆసియా దేశాలకు చెందిన లుముంబా విశ్వవిద్యాలయ విద్యార్థులూ, విద్యార్థినులూ రంగురంగుల రష్యన్ దుస్తుల్లో రష్యన్ జానపద నృత్యం చేసి ప్రేక్షకుల ప్రశంస లందుకున్నారు. ఈ నృత్యంలో భారతీయ విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

నవంబరు 7 ఉ॥ 10 గం॥లు

మాస్కో రెడ్ స్క్వేర్ పెరేడ్‌కు, మాస్కో నగరం యీ పర్వదినాన కళకళలాడుతూ వుంది. రెపరెపలాడే ఎర్రజెండాలు, బ్యానర్లు రోడ్లనా. భవనాలపై... ఎక్కడ చూసినా బ్రహ్మాండమైన లెనిన్ చిత్రాలు, ఫొటోలు... లెనిన్ క్షణం క్షణం యీ ప్రజలతో జీవించే వున్నాడా అనే భావన కల్గుతుంది.

రెడ్‌స్క్వేర్ పెరేడ్ దృశ్యం అద్భుతమైనది. వివిధ విభాగాలకు చెందిన సైనికదళాల కవాతు,టాంకులు మొదలుఅత్యాధునికశక్తివంతమైన రాకెట్లూ ఖండాంతర క్షిపణులూ సోవియట్ యూనియన్ అజేయ రక్షణ శక్తిని వేనోళ్ళ చాటుతున్నాయి సైనిక ప్రదర్శన వెంట సోవియట్ వివిధ రంగాల్లో సాధించిన అభివృద్ధిని తెలిపే ప్రదర్శనలూ, యువతీ యువకుల క్రమశిక్షణాయుతమైన నయనానందకరమైన వ్యాయామ ప్రదర్శనలూ - పువ్వుగుత్తులు చేబూని జై జై నినాదాలతో వేల సంఖ్యలో బారులు తీరి వరసవరుసలై నడిచే మాస్కో నగర కార్మికులూ - ప్రజలూ - నవంబరు దినోత్సవాలను మరపురానివిస్మృతిగా మా మనః ఫలకాలపై ముద్రించాయి, యీ ప్రదర్శనలను తిలకించిన వారందరూ సోవియట్ రక్షణ దళాలనుగానీ ప్రజలనుగానీ దురాక్రమణచేసే శక్తి ఏదీ యీ భూతలంపైనలేదనే నిర్ధారణకు రాకతప్పదు

ఇంతటి రక్షణ బలసంపదకలిగిన మహా జాతి శాంతికోసం అంతగా ఉవ్విళ్ళూరుతుండటే ఆశ్చర్యంగానే వుంటుంది కొందరికి!

సాయంత్రం విశాలమైన గోర్కీ వీధివెంట వెడుతుంటే ముసలివాళ్ళతోసహా యువతీ యువకులు హార్మోనియాలు పట్టుకొని పాడుతూ, నాట్యాలుచేస్తూ వుత్సాహంగా వెడుతున్నారు. ఎంత పరాయిదేశస్థుడైనా పాలు పంచుకొనక తప్పని మహోత్సవమది!

రాత్రి సర్కస్ కెళ్ళాం. రష్యాలో పెద్ద నగరాలన్నిటిలో శాశ్వతమైన పెద్ద హాళ్ళలో సర్కస్ ప్రదర్శనలు ప్రతిరోజూ జరుగుతుంటాయి. నాటకాలు సినిమాలలాగే వీనికిక్కడ విపరీతమైన రద్దీ వుంటుంది. రెండు మూడు నెలల ముందుగానే టికెట్లు రిజర్వు చేసుకునే సందర్భాలు కూడా వుంటాయి. చిన్నపిల్లలు ప్రత్యేక సర్కస్‌కు [illegible] పంక్తులలో వస్తారు.

నవంబరు 8 ఉదయం

సోదర సౌహార్ద్ర ప్రతినిధివర్గ సభ్యులతో కలిసి లెనిన్ సమాధివద్దకువెళ్ళి గౌరవ పురస్సరంగా పుష్పగుచ్ఛాన్ని సమర్పించాము మరమ్మతుల కోసమని మూతవేసిన ఫలితంగా లెనిన్ మృతకాయాన్ని చూడలేకపోయాము.

సాయంత్రం మా హోటల్‌లో యువజన సౌహార్ద్ర ప్రతినిధులకు సోవియట్ యువ కమ్యూనిస్టులీగ్ ప్రథమ కార్యదర్శి పావ్లోవ్ ఆధ్వర్యాన విందు జరిగింది దేశదేశాల యువకులు, రష్యన్ యువజనుల మధ్య శాశ్వతమైన స్నేహంకొరకు టోస్టులు.

నవంబరు 9 లెనిన్‌గ్రాడ్

మాస్కోకు 400 మైళ్ళ వుత్తరంగా 40 లక్షల జనాభా కల్గిన చరిత్రాత్మకమైన నగరం, లెనిన్‌గ్రాడ్ రైల్వేస్టేషన్లో నగర యువకమ్యూనిస్టులీగ్ కార్యదర్శి స్వాగతం పలికారు.

లెనిన్‌గ్రాడ్ పారిశ్రామిక, సాంస్కృతిక కేంద్రం. దీన్ని "రష్యన్ విప్లవపుటుయ్యాల" అని పిలుస్తారు. ప్రఖ్యాత రష్యన్ కవులూ, రచయితలూ గోగోల్ పుష్కిన్, మరి

(మిగతా 5 వ పేజీలో)

భారత యువజన ప్రతినిధివర్గం శ్రీయుతులు ఐ సుబ్బారెడ్డి, ప్రమోద్‌కుమార్‌నాగ్, వినాయక్ కరాదే

మన ఆర్థికవ్యవస్థకు బలం చేకూర్చే భారత-సోవియట్ వ్యాపార ఒప్పందం

భారత రష్యా దేశాలమధ్య వచ్చే ఐదేళ్లలో వాణిజ్యాన్ని రెట్టింపు చేసేటందుకు యిటీవల ఢిల్లీలో మన ఉభయ దేశాలమధ్య కుదిరిన ఒప్పందం మన రెండు దేశాలకు మాత్రమే ఆర్థికంగా ప్రయోజనకారి అనుకోరాదు. ఈ ఒప్పందం ప్రపంచ వ్యాపిత సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనకు అపారమైన పుష్టిని చేకూర్చుతుంది దీని చారిత్రక ప్రాముఖ్యతను ఎట్టి పరిస్థితిలోనూ తక్కువ అంచనా వేయడానికివీలులేదు

ఈ ఒప్పందంలో నిర్దేశించిన స్థూలమైన అంశాలనే ముందు చూద్దాం. వచ్చే ఐదేండ్లలో మన రెండు దేశాల మధ్య వాణిజ్యం 1300 కోట్ల రూపాయలకు పెరుగుతుంది. (రు. 650 కోట్ల ఎగుమతులు. రు 650 కోట్ల దిగుమతులు). ప్రస్తుతం యీ ఎగుమతి దిగుమతుల మొత్తం 1961-64 మధ్యకాలంలో రు 500 కోట్లు (ఎగుమతులు 250 కోట్లు దిగుమతులు 250 కోట్లు) స్థాయిలో మాత్రమే వుంది.

సాలీనా జరిగే వర్తకం 1970 నాటికి రు 150 కోట్లు అవుతుంది, 1964 సంవత్సరంలో యిది 75 కోట్లు మాత్రమే. అంటే నాలుగోప్లానుకాలంలో మన ఉభయ దేశాల మధ్య వర్తకం రెండు వందల శాతం పెరుగుతుంది.

ఈ పెరుగుదలరేటు స్వయంగానే విస్మయకరంగా వుంటుంది. అంతమాత్రమే కాదు. అంతకంటేకూడా ముఖ్యమైన విషయం యేమంటే. ఈ పెరుగుదలరేటు ప్రధాన సామ్రాజ్యవాద దేశాలయిన అమెరికా, బ్రిటన్, పశ్చిమజర్మనీలతో మన వర్తకం పెరుగుదల రేటుకంటేకూడా చాలా మిన్నగా వుండబోతున్నది.

నాలుగో ప్రణాళికాకాలానికి మన ఎగుమతి దిగుమతులు రెండింటిలోనూ సోవియట్ యూనియన్ రెండవ స్థానాన్ని చేపట్టబోవడం అసంభవమేమీకాదు,

సోషలిస్టు ప్రపంచానికి నేతృత్వ స్థానంలో వున్న సోవియట్ యూనియన్‌తో కుదిరిన ఈ ఒప్పందం, మనకు మిత్రదేశాలైన సోషలిస్టు శిబిర దేశాలలో యిటీవల పెంపొందుతున్న వాణిజ్య సంబంధాలలో అత్యున్నతస్థాయిని సూచిస్తున్నది, మిగతాసోషలిస్టుదేశాలతోజరిగే వర్తకం డబ్బు రూపంలో మొత్తంగాచూస్తే ఇంతవరకూ తక్కువే అనిపించినా, ఈ శిబిరంలో అనేక దేశాలతో గూడా వచ్చేఐదేండ్లలో మన వాణిజ్యం యిబ్బడిముబ్బడిగా నూటికి నూరుపాళ్ళు పెరగగల అవకాశా లున్నవి.

మరో ప్రధాన అంశం

ఈఒప్పందంలో మరోవిశేషంకూడావుంది. ఈ ఒప్పందం ఫలంగా మన రెండుదేశాల మధ్య వాణిజ్యం సరికొత్త ఉత్పత్తి రంగాలకు కూడా విస్తరించనున్నది.

సోవియట్ యూనియన్‌లో వినియోగం కోసం మన దేశంలో వస్త్రాలు, కాలిజోళ్ళు, పండ్లరసాలు, దుస్తులు, క్రోమ్, టాన్ చేసిన చర్మాలు, విద్యుచ్ఛక్తి బ్యాటరీల వంటి పరికరాలను సర్కారు [illegible] తీసుకుంటారు.

మనదేశ అవసరాలకోసం సోవియట్ యూనియన్ తన దేశంలో ఎరువుల ఫ్యాక్టరీలు, టిన్‌ప్లేట్లు, మిశ్రమలోహాలు, ప్రత్యేక రకపు ఉక్కు తయారుచేసే ప్రత్యేక యూనిట్లను నిర్మిస్తుంది,

పదేండ్ల క్రితం మనరెండు దేశాల మధ్య వర్తక సంబంధాల విస్తృతంలో ఒక నూతన దశ ఆవిష్కరణ జరిగింది. ఈ స్వల్పకాలంలోనే ప్రస్తుత ఒప్పందం మేరకు యీ వాణిజ్యం రెట్టింపు అవనుండటం మరింత విశిష్టమైన విషయంగా వుండబోతున్నది. భారత సోవియట్ పరిశ్రమల సమన్వయీకరణ మనవాణిజ్యసంబంధాలపై మరింత గొప్ప ప్రభావాన్ని కలిగించ గలదు,

సోవియట్ యూనియన్‌తో కుదిరిన యీ ఒప్పందాన్ని భారత ప్రభుత్వం పూర్తిగా వినియోగించుకోవాలని దేశంలోని ప్రజాస్వామికోద్యమం డిమాండు చేయాలి.

ఉభయ దేశాల్లోనూ నిర్మించే పైపరిశ్రమల ఉత్పత్తి కలిసి, వాణిజ్యం పెరుగుదలకు అనువుగా మరింత పెంచాలని భారతప్రభుత్వం సోవియట్ యూనియన్‌ను కోరాలి.

మనదేశం మరో ముందు అడుగు వేయాలనికూడామనంకోరాలి,మన రెండుదేశాల్లోనూ, ఇతర దేశాలలోకూడా ఉమ్మడిపరిశ్రమలునిర్మించాలి, యూగోస్లావియాతో యిటీవలలో కుదిరిన వాణిజ్య ఒప్పందంలో యిలాంటి ప్రతిపాదన వుంది.

వాణిజ్యం పెరుగుదలతోపాటు, మన రెండు దేశాల పరిశ్రమల మధ్య సమన్వయం జరిగితే, సామ్రాజ్యవాద దేశాల అధ్వర్యాన, యిప్పుడున్న శ్రమ విభజనకు బదులు నూతన విభజన ఆవిష్కరణ జరుగుతుంది, సోషలిస్టు శిబిరంతో మన సంబంధాలు పెంపొందుతవి.

అప్పుడే యిదంతా జరిగిపోయినట్లు భావించరాదు. అయితే పరిస్థితిలో వస్తున్న మార్పు ధోరణిని మాత్రం తప్పక గమనించాలి, దీన్ని తప్పక హర్షించాలి.

ప్రముఖ అంశాలు

భారత సోవియట్ ఒప్పందంలోని మరి కొన్ని ముఖ్య అంశాలనుగూడా మనం గమనించాలి. ఇటుపైన సోవియట్‌యూనియన్ మన దేశపు పెట్రోలియం అవసరాలన్నింటినీ తీర్చగలుగుతుంది, ఇందువల్ల మనదేశాభివృద్ధికి అమూల్యమైన మారకద్రవ్యం యెంతో పొదుపు అవుతుంది. అదిరింపులతో, బెదిరింపులతో గురగురమని మన దేశాన్ని లొంగదీసుకొనజూసే సామ్రాజ్యవాదుల చేతిలోని ప్రధానసాధనం పోతుంది

మనదేశంనుంచి సోవియట్ యూనియన్‌కు జరిగే ఎగుమతుల్లో వచ్చే ఐదేండ్ల కాలంలో 40 శాతం వరకు తయారీ సరకులు వుంటవి. 1970 నాటికి మన తయారీ సరకుల అమ్మకం 500 శాతానికి పెరుగుతుంది,

మన దేశంనుండి తేలిక యంత్రాలు, యంత్ర పరికరాలు, విద్యుచ్ఛక్తి పరికరాలు, మొదలైన తయారీ సరుకుల ఎగుమతి యితోధికంగా పెరుగుతుంది.

వర్ధమాన దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలతో కుదుర్చుకోవాలని చిరకాలంగా కోరుకుంటున్న వాణిజ్య ఒప్పందాలు యిలాంటివే. ఐ. రా. స. ఆధ్వర్యాన అంతర్జాతీయ వాణిజ్య సభలోవర్ధమాన దేశాలువెల్లడించినకోర్కెలుయివే

సామ్రాజ్యవాద దేశాలు యిలాంటి యేర్పాట్లను ఆదినుండి ప్రతిఘటిస్తున్నవి, వర్ధమాన దేశాల పారిశ్రామికాభివృద్ధి పట్ల అవి యేనాడూ సుముఖత చూపలేదు ఈ విషయంలో మా ఒప్పందం ఒక ప్రముఖ పథాన్ని చూపిస్తుంది.

సోవియట్ యూనియన్ నుంచి మనకు వచ్చే దిగుమతుల్లోనూ, ప్రయోజనకరమైన ఒక ప్రత్యేకత వుంటుంది. వాటిలో యంత్రాలూ, పరికరాలూ, విడిభాగాలూ, సోవియట్‌సాయంతో నిర్మాణం అవుతున్న వివిధ ప్రాజెక్టులకు వినియోగపడేవన్నీ వుంటాయి. వర్ధమాన దేశాల అధిక పారిశ్రామికాభివృద్ధికి అడుగడుగునా అడ్డుకొంటూ మారక ద్రవ్యాన్నిహరించే నష్టదాయకమైన దిగుమతుల భారానికి సోషలిస్టు దేశం చూపుతున్న తరుణోపాయమిది.

ఇదిగాక, నాన్ ఫెర్రస్ లోహాలు, న్యూస్ ప్రింటు సల్ఫర్, టిన్‌ప్లేట్లు, అమ్మోనియం సల్ఫేట్ వంటి ప్రధానమైన పారిశ్రామిక ముడి సరుకులను గూడా సోవియట్ యూనియన్ మనకు సరఫరా చేస్తుంది.

యంత్రాల సరఫరా

ఈ మూల ఒప్పందంతోపాటు, అనుబంధంగా కుదిరిన వాటిక్రింద సోవియట్ యూనియన్ మనకు అరువు పద్ధతిమీద యంత్రాలను గూడా యిస్తుంది, ఈ మొత్తం చెల్లింపుకు 8 మొదలు పది సంవత్సరాలు వ్యవధివుంటుంది. పూర్వపు వాణిజ్య ఒప్పందాల్లో యిలాంటి యేర్పాటు లేదు,

మన విశాలమైన మిత్రులూ మన పాలకవర్గంలోని కొందరూ, బ్రిటీషువారు కూడా తెగపొగిడే దేశాలు, మనలను నట్టేట ముంచుతవా అనే స్థితి యేర్పడివున్న తరుణంలో సోషలిస్టు అగ్రరాజ్యమైన సోవియట్ యూనియన్ మనకు చేస్తున్న మేలు యిది, మన ఆర్థిక విధానాలో నానాటికి ప్రబలుతున్న మితవాద దిగజారుడును అరికట్టేందుకు, మన ఆర్థికాభివృద్ధికి యితోధికంగా పుష్టిని చేకూర్చే భౌతిక సహాయాన్ని అందించేటందుకూ ఆ దేశం ముందంజ వేస్తున్నది.

మన ప్రణాళికలను ధ్వస్తి చేయించేటందుకు. మన దేశప్రజలను విదేశాహంలో ముంచి, తమ స్వార్థం గడుపుకోటానికే ప్రతిన వరాల దాడిని త్రిప్పికొట్టేటందుకు సోవియట్ యూనియన్ మనకు అందచేస్తున్న ఈ ఆసరా సహాయాన్ని గురించిన యదార్థ విషయాలను విపులంగా ప్రచారంలో పెట్టాలి

సామ్రాజ్యవాదులపై ఆధారపడే నిష్క్రియ విధానాలకు బదులైన ప్రత్యామ్నాయాన్ని యిది స్పష్టపరుస్తున్నదని మన ప్రజలకు నచ్చజెప్పాలి.

ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని సంపూర్ణంగా మన ప్రభుత్వం నచ్చిని సాగనపడేలా చూడవలసిన గొప్ప బాధ్యత మన ప్రజాస్వామిక శక్తులమీద ఎంతైనా వుంది.

శచీంద్ర చౌదరి నియామకానికి పూర్వరంగం

మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తనపై వచ్చిన ఆరోపణలను న్యాయమూర్తి సలహాకు పెట్టాలని లేకపోతే రాజీనామా ఇస్తానంటూ వ్రాసిన డిసెంబరు 14 కూ న్యాయమూర్తి సలహా తీసుకోవడమే కర్తవ్యంగా భావిస్తున్నానని శ్రీ శాస్త్రి తెలియపరచిన డిసెంబరు 23 కూ మధ్య కాలంలో రోజులు గడిచాయి

శ్రీ టి. టి. కె. న్యాయమూర్తి సలహాకు అంగీకరించవలసి లేదని శ్రీ శాస్త్రి స్పష్టంగా తెలిసిపోయింది. ఇంక ఆర్థిక మంత్రి స్థానానికి మనిషి కోసం ఆయన వెతకడం ప్రారంభించారు. తాష్కెంట్ పర్యటనకు వెడుతూ దారిలో కలకత్తాలో దిగి అక్కడ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రితో కొంత ఆలోచన చేసినట్లూ, శ్రీ శచీంద్ర చౌదరిని కేంద్రమంత్రివర్గంలోకి తీసుకొనాలనే మాట అప్పుడే వచ్చినట్లూ తెలుస్తూంది.

అయితే మంత్రిపదవి ఒకటి శ్రీ శచీంద్ర చౌదరికి ఇవ్వాలనే ఆలోచన ఆరోజునే మొదటి మాటకాదు, శ్రీ నెహ్రూ రోజులనుంచీ ఆయనపేరు వస్తూనేవుంది. శ్రీ నెహ్రూ మరణానంతరం శ్రీ శాస్త్రి మంత్రిమండలి నేర్పరచినప్పుడు గట్టిగానే వినిపించింది. లండన్‌లో హైకమిషనర్‌గా వున్న శ్రీ జీవరాజ్ మెహతా స్థానంలో కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ అశోక్‌సేన్ నియమించబడతారని ఇటీవల వినిపించినప్పుడు శ్రీ సేన్ స్థానంలో శ్రీ చౌదరి నియమించబడవచ్చునను కొన్నారు కూడా,

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నాయకులు, ముఖ్యంగా శ్రీ పి. సి. సేన్ చాలాకాలంగా కేంద్ర మంత్రివర్గంలోకి శ్రీ చౌదరిని తీసుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలుస్తోంది, ఆయనను ఆహ్వానించడమే జరిగితే న్యాయశాఖామంత్రిగానే ఏరుకోరనుకొనేవారు. ఆయన ప్రముఖ న్యాయశాస్త్ర పండితుడు. అనేక ముఖ్య సమస్యలమీద శ్రీ నెహ్రూ ఆయనను సంప్రదిస్తూండేవారు. కైరాన్ కేసులో ట్రిబ్యునలు ఏర్పరచేముందు ప్రత్యేకంగా ఆయనను సంప్రదించారు, శ్రీ శాస్త్రి శ్రీ చౌదరితో మొదట మాట్లాడినప్పుడు కూడా ఆయనను ఆర్థికమంత్రిగా ఆహ్వానించే ఆలోచన లేనేలేదు,

కాని పరిస్థితుల పరిణామం అన్యథావుంది. డిసెంబరు 31 వ తేదీ బుధవారంనాడు శ్రీ శాస్త్రి శ్రీ టి. టి. కె. ను కనీసం బడ్జెట్ సమావేశానంతరం వరకయినా మంత్రివర్గంలో వుండవలసిందని అనేక మార్లు కోరారు బడ్జెట్ సమావేశంవరకూ ప్రధానికి చాలా పని ఒత్తిడి వుంది. అప్పుడు సావకాశంగా ఆలోచించి మంత్రి మండలి పునర్నిర్మాణం విషయం చూడవచ్చు ననుకున్నారు. ఆర్థిక మంత్రి ఒక్కరి మార్పును గురించే ఆయన ఆలోచించటం లేదు. అన్ని శాఖలనూ మనుష్యులను సర్దడంతో బహుశ శ్రీ చౌదరినికూడా మంత్రి మండలిలోకి తెచ్చుకోవాలనే ఆలోచన వుండేది, రెండోది: ఆర్థిక నిమిత్తంలో బడ్జెట్ వ్యవహారాలను చూసేందుకు క్రొత్తగా మనిషి రావటం చాలా కష్టం. అందులోనూ ఈ ఏడాది బడ్జెట్ అంత సుఖ సుఖాల జరిగేదీ కాదు.

శ్రీ కృష్ణమాచారితో మాట్లాడాక శ్రీ శాస్త్రి డిసెంబరు 29 న తాను ఆయనపై వచ్చిన ఆరోపణల విషయంలో ప్రధాన న్యాయమూర్తి ఆలోచన తీసుకొనకతప్పదని వ్రాతపూర్వకంగా తెలియపరచారు. వ్యవహారం ఏమీ దారిలేదని గ్రహించి శ్రీ టి.టి.కె. డిసెంబరు 30 న తనను విముక్తంచేయవలసిందిగాకోరుతూ దానికోసం రాజీనామా ఇచ్చేశారు,

డిసెంబరు 30 వ తేదీ సాయంకాలం శ్రీ శాస్త్రి హోం మంత్రి శ్రీ నందాతో సంప్రదించారు ఆర్థిక శాఖను తీసుకోవలసిందని కోరారు, కాని నందా ఒప్పుకోలేదు. మరునాడు ఉదయం మరల అడిగారు. ప్రస్తుతం చూస్తున్న శాఖతో పాటు ఆర్థిక శాఖను కూడా చూడవలసిందని సూచించారు. కాని శ్రీ నందా ఒప్పుకోలేదు. ఇదివరకే తన మీద కృష్ణమాచారికున్న ద్వేషభావం దీనితో రీ ఎక్కువ అవుతుందని భావించారో ఏమో.

ఆ సమయంలో శ్రీమతి ఇందిరాగాంధీ అనారోగ్యంగా వున్నారు. ఆమెవద్దకు శ్రీ నందా వెళ్ళారు. శ్రీ టి. టి. కె. ను కనీసం తాత్కాలికంగా నైనా రాజీనామా ఇవ్వకుండా మానవలసిందిగా ఆమెను కోరారు, అయితే శ్రీమతి ఇందిర కోరినా టి. టి. కె. అంగీకరించలేదు.

ఆ సమయంలో మంత్రిమండలి పునర్నిర్మాణం గురించీ బహుగా ఆర్థికశాఖకు శ్రీ సి. సుబ్రహ్మణ్యం [illegible] వార్తలు వినిపించాయి.

కాంగ్రెసువారి శ్రీ అశోక్ మెహతా పేరు వినిపించింది అయితే ఆయనలో ఆర్థికమంత్రికి వుండవలసిన కార్యనిర్వహణ చాతుర్యం-కన్నా సిద్ధాంత సమాలోచన ఎక్కువని ఆ పేరు పక్కకుపెట్టారు, అసలు విషయం [illegible] కావాలి. కొంచెంసేపు ఎస్. కె. పాటిల్ పేరు కూడా వినిపించింది.

తాష్కెంట్ ప్రాంతంలో ప్రధాని శాస్త్రి ఒక నిర్ణయానికి వచ్చారు. కలకత్తాకు ట్రంక్ ఫోన్ చేసి, ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్‌తో మాట్లాడారు. ఆర్థికమంత్రిగా శ్రీ శచీంద్రచౌదరిని ఆహ్వానించడం గురించి సంప్రదించారు. శ్రీ సేన్ [illegible] వెంటనే శ్రీ శాస్త్రి శ్రీ చౌదరినే పిలిచారు. ఆయన ఆలోచించుకోనేటందుకు వ్యవధి కోరారు. ఈ లోపున ఆ వార్త పత్రికలకు అందింది. ఆ వార్త టెలిఫోన్‌లో మరల ఢిల్లీకి ప్రయాణించింది. శ్రీ టి. టి. కె. రాజీనామా వార్త రాకపూర్వమే కొత్త ఆర్థిక మంత్రి పేరు ఢిల్లీలో పత్రికావిలేకరులు చాలా మందికి తెలిసింది,

అయితే ఈ విషయం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు ఏమాత్రం తెలియకుండానే జరిగింది డిసెంబరు 28 న శ్రీ కామరాజ్ దక్షిణదేశం వెళ్ళారు. వెళ్ళే ముందు శ్రీ టి. టి. కె. సమస్య గురించి ప్రధాని శాస్త్రితో మాట్లాడేరు. ఈ కేసును ప్రధాన న్యాయమూర్తి ముందుంచాలన్న ప్రధాని వుద్దేశాన్ని, శ్రీ టి.టి.కె. దానికంగీకరించడం లేదనీ శ్రీ కామరాజ్ ఎరుగుదురు. అయితే తాను రాజీనామా వరకువెళ్ళేటంతదాకా వ్యవహారాలు ముదురుతాయని ఆయన అనుకొని వుండరు.

తనను ఆలోచించకుండా అంత ప్రధానమయిన ఆర్థిక శాఖకు ప్రధాని ఒక కొత్త వారిని తీసుకురావడం శ్రీ కామరాజ్‌కు కష్టం కలిగించింది, మంత్రివర్గంలో ప్రధానమైన మార్పుల్ని చేసేటప్పుడు శ్రీ నెహ్రూ కూడా కాంగ్రెసు అధ్యక్షుని సంప్రదించే ఆచారం వుంది అని శ్రీ కామరాజ్‌ను బలపరిచేవారివాదం. ఈ మారు శ్రీ శాస్త్రి చేసిన పనితో ఇటీవల కాంగ్రెసు అధ్యక్షునికీ ప్రధాన మంత్రికీ మధ్య ఏర్పడిన సాన్నిహిత్యం దెబ్బతిన్నదనే చెప్పవచ్చు దీని ఫలితాలు ఏలా వుంటాయో అనిపించింది.

న్యాయశాఖా మంత్రిగా శ్రీ శచీంద్రచౌదరి వస్తారని ఎన్నాళ్ళుగానో ఎదిరిచూస్తున్నవారు కూడా ఆర్థికమంత్రిగా ఆయన వచ్చేరంటే నమ్మలేక పోయారు, ఎకనమిక్ వీక్లీ పత్రిక సంపాదకుడు శ్రీ శచీంద్ర చౌదరి (ఇప్పటివరకు ఒకరే) ఆర్థికమంత్రి అయ్యారని ఒక పేరుపు కాబినెట్ మంత్రిత్వం వర్తించబోతే ఈ విషయం ఎంత ఆశ్చర్యకరమో అర్థమే అవుతుంది. ఈ నిర్ణయం, తాత్కాలికమైనదనీ బడ్జెట్ సమావేశానంతరం మంత్రిమండలి మరల పునర్నిర్మించబడవచ్చునని రాజధానిలో భావించబడుతూంది.

ఆదోని, కోసిగి పట్టణాలనుండి మైసూరుకు తిండిగింజల రవాణా

అధికారుల మౌనంవల్ల అక్రమ ఎగుమతులు పెరిగి సామాన్య ప్రజలు కొనలేనంతటి ధరలు

ఆదోని, జనవరి 18

మైసూరు రాష్ట్రానికి సరిహద్దున, అతి దగ్గరలోవున్న ఆదోని తాలూకానుండి, ముఖ్యంగా ఆదోని - కోసిగి పట్టణాలనుండి ప్రతిదినం రాత్రిళ్ళు దొంగదారులగా ఆహారధాన్యాలు అక్రమంగా రవాణా అవుచున్నవి. ముఖ్యంగా యీ రవాణా బళ్ళారి - శిరుగుప్ప - రాయచూర్ ప్రాంతాలకు వెళ్ళుతున్నాయి.

ఈ విధంగా ప్రతిదినం అక్రమ చేరవేతలు అధికం గావడంవల్ల ఈ ప్రాంతంలో ఆహారధాన్యాలు రెట్టింపు ధరకు అమ్మడం జరుగుచున్నది. క్రొత్తగా బయటికి వస్తున్న వరిధాన్యం దానికి తోడు ఇతర ముంగారి ధాన్యం గత సంవత్సరం కంటె ఎక్కువధర పలుకుతూవుంది.

గతసంవత్సరం పచ్చ జొన్నలు రు. 65, కొర్రలు రు. 60, జి. బి. 24 వడ్లు రు 55, తూము వుండేవి, నేడు తూము పచ్చజొన్నలు రు. 75 నుండి రు, 80 వరకు, కొర్రలు రు. 80, జి. బి. 24 రకం ధాన్యం రు. 65 నుంచి రు, 70 వరకు. అమ్మడం జరుగుతూ వుంది, ఈ ధరలు ఏ మారుమూల పల్లెలలో కాదు. రెవెన్యూ డివిజనల్ ఆఫీసరున్న ఆదోనిలాంటి ప్రముఖ వ్యాపార కేంద్రంలో వున్నది గమనించాలి. ఈవిధంగా ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా దొంగ వ్యాపారం జరగడం అధికార్లకు తెలియనిదేమి కాదు, చెక్ పోస్టులమార్గంగుండాగాక కాలిబాటమార్గంగుండా గాడిదలపై జరిగే దొంగ రవాణా గూడా తెలిసిందే.

ఈ విధంగా రైతాంగంవద్దనుండిన ధాన్యంలో ఎక్కువ భాగం అప్పుడే మైసూరు రాష్ట్ర సరిహద్దులు దాటివెళ్ళుచున్నది గమనించలేదా? ఈ విధంగా మా తాలూకాలో పండిన ధాన్యం ఇతర రాష్ట్రానికి చేరుతూవుంటే ఇక్కడి సామాన్య ప్రజానీకం యొక్కదుస్థితి ఏలావుండాలి? రెట్టింపు ధరకు కొనలేక ప్రజానీకం అల్లాడిపోతున్నారు! దీనికితోడు బొరుగులు (మరమరాలు) గూడా అక్రమ రవాణా జరుగుచున్నవి. ఆదోని పట్టణం బొరుగుల తయారీకి పేరెన్నిక గన్నది, బొరుగుల తయారీకి ఎనలేనన్ని వడ్లు వినియోగమవడంగాక. మైసూరు రాష్ట్రానికి ఎగుమతి అవడంవల్ల బొరుగుల ధర కూడ రెట్టింపు అయినది. ఇక్కడ 12-25 రూపాయలు పలుకుతున్న 98 శేర్ల బస్తా బళ్ళారి - శిరుగుప్ప ప్రాంతాలలో బస్తా రు. 16 నుండి రు. 18 వరకు వుంది. కనుక ప్రభుత్వం వెంటనే కదలి ప్రస్తుతమున్న చెక్ పోస్టులను పెంచాలి. ఎప్పుడైనా రెట్టింపువేసి హెచ్చరికగా మనలేకుండ చూస్తూ. ఆఫీసులకు తోడ్పడకుండా పై అధికార తనిఖీ ఎక్కువ చేయాల్సి వుంటుంది.

మానుకోటలో అనారోగ్య పరిస్థితి

మానుకోట, జనవరి 15

వరంగల్ జిల్లా మానుకోట పట్టణ జనాభా దాదాపు 15 వేలు వుంది. కొన్ని ముఖ్యమైన బజారుల్లో మురికి కాల్వలు నిర్మించినారు. వర్షపు వారు వాటిని బాగుచేసినా విశాలయిన కిగ్గెరా దల్లకపోవటంతో దుర్గంధమైన వాసన గొట్టుచున్నది. కొన్ని బజార్లలో కాల్వలు లేక బజార్లు వీటితో మురికిగా తయారయి ప్రజల రాకపోకలకు యిబ్బందికరంగుచున్నది. వీధి దీపాలు కొన్నిచోట్ల యెలక్ట్రిక్ వీటితో పెట్టారు. కొన్నిచోట్ల పెట్రోమాక్సు లైట్లు పెట్టుచున్నారు.

కొన్ని బజార్లకు యే లైట్లులేవు. పెట్టిన చోటనైనా అన్ని వెలిగించరు. అడుగున ముల గడచినా వెలిగించని కూడావున్న, పెట్రోమాక్సులైట్లు కొద్దిసేపటిలో కొన్నిచోట్ల ఆరిపోతున్నాయి.

ఇదేమి పంచాయతీ పాలన అని జనం అనుకొనుచున్నారు. మానుకోటపట్టణం గతంలో మున్సిపాలిటీగా వున్నప్పుడు నిర్ణయించిన యెక్కువ పన్నులు గ్రామ పంచాయతీగా మారినా వసూలు చేస్తున్నారు. ఇదెక్కడి పని అని జనం అనుకొనుచున్నారు. (వి.వి.)

శ్రీ వెంకటరత్న కవి కవితా సేవలు

విజయవాడ, జనవరి 16

సుప్రసిద్ధ కవి, ప్రజాసాహిత్య కళాపీఠ వ్యవస్థాపకులు శ్రీ మాధవపురి వెంకటరత్నకవి కవితా సేవలను నేటి సాయంత్రం స్థానికంగా జరిగిన స్మారకసభలో వక్తలు ప్రశంసించారు.

శ్రీ వెంకటరత్నకవి యిటీవల కీర్తిశేషులైన విషయం పాఠకులకు విదితమే. ఈ సందర్భంలో సమతా సాహిత్యసమితి ఆధ్వర్యాన జరిగిన యీ సభకు శ్రీ పిల్లా వెంకటరత్నకవి అధ్యక్షత వహించారు.

సాహిత్యవేత్తలకు సాహిత్య సంస్థలకు శ్రీ మాధవపురి వెంకటరత్నకవి సల్పిన విశేష సేవలనుఉగడిస్తూ శ్రీయుతులు రెంటాల గోపాలకృష్ణ, అడుసుమల్లి పూర్ణచంద్రరావు, డాక్టర్ దారపు లక్ష్మణరావు, తంగిరాల సాంబ శంగిశర్మ, పి. యం. ప్రభృతులు, మందరపు సత్యాచార్యులు, ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీయుతులు తూమాటి దొణప్ప, ఆవుల గోపాల కృష్ణమూర్తి, కోగంటి దుర్గామల్లికార్జునరావు, బి. వి ఎస్. ప్రభృతులు, వాయిన అప్పారావు తదితరులు పంపిన శ్రద్ధా జలులను సమితి కార్యదర్శి శ్రీరాయలు వెంకటేశ్వరరావు చదివి వినిపించారు.

తొలుత శ్రీ లాల్‌బహదూర్ నిర్యాణానికి సభలో సంతాపం వెలిబుచ్చారు.

ఆహూతులకు సమితి సభ్యులు శ్రీ దొడ్ల రామారావుగారు స్వాగతం పలికారు,

శ్రీ తంగిరాల సత్యనారాయణ వందన సమర్పణతో సభ సమాప్తమైంది.

విద్యాపాలనలో దేవరకొండ సమితి ఇ. ఇ. ఓ. అక్రమాలు

దేవరకొండ, జనవరి 18

నల్గొండజిల్లా దేవరకొండ సమితి విద్యా విస్తరణాధికారి అక్రమాలను గురించి దేవరకొండ బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. రామశర్మ యిలా ప్రకటిస్తున్నారు.

"శ్రీ పుష్పనారాయణరెడ్డిగారు విద్యావిస్తరణాధికారిగా దేవరకొండ బ్లాక్‌కు వచ్చి దాదాపు 6-7 సంవత్సరాలు కావస్తూంది. ఇతని రోజువారి కార్యక్రమం సమితి అధ్యక్షుల వారితో విందులు గడపడం, ఆయనకు ముఖ్య సహాయకుడుగా వుంటూ సమితి వుద్యోగులను కీలుబొమ్మలుగా చేసుకొని అధికార దుర్వినియోగం చేయడంగా వుంది. ఆఫీసుపనులువదలి కొని సమితి ప్రతినిధిలో వకాలత్ పుచ్చుకని రవీచేయడంతోపురోతరగడం వీరికోజు కార్యక్రమం. ఈ సంవత్సరము దేండ్రిపాతెను కింద బొగ్గులకొన గ్రామంలో 60 ఎకరాల ఖుష్కీ భూమిని ఖరీదుచేసి ప్రతి ఆదివారం తప్పని సరిగా సమితి జీపు తీసుకొని వెళ్ళవస్తారు. ఈ ఖుష్కీ భూమిని మాగాణిగా మార్చుటకు నీటి కాల్వ మరమ్మతు గురించి దేండ్రిపాతెను టి.ఓ. తో ఎస్టిమేట్ చేయించి బాక్. జిల్లా ఎవి పనుల ద్వారా కాల్వమరమ్మతు చేయించాలని, తీవ్రప్రయత్నము చేస్తున్నారు. మరియు తేది 28-12-65 న సమితి జీపు తీసుకొని తన స్వగృహం (రెడ్డపింతల గ్రామం - గుంటూరు జిల్లా)కు వెళ్ళారు,

ఇక విద్యా విస్తరణాధికారిగా ఉపాధ్యాయులను పలువిధాలుగా బాధలు పెట్టుచున్నారు. అందుకు కొన్ని ఉదాహరణలు.

శ్రీ నాజర్ గారి తమ్ముడు నాగార్జునసాగర్‌లో వుపాధ్యాయుడుగా పని చేస్తున్నారు. శ్రీమతి అన్నమ్మ యను యువతికూడ వుపాధ్యాయినిగా పని చేస్తుండెను. వీరు వురయుల మధ్య కొన్ని కారణాలవల్ల యీమెను పదవి నుండి తొలగించారు. ఈమెను దేవరకొండ సమితిలో తనఅధికారముతో తేది 5-10-65న వుపాధ్యాయినిగా నియమించినారు. ఈమె జిల్లా సెలక్షన్ అభ్యర్థిని కాదు, ఈమెతోపాటు అప్పుడు నియమించబడిన మిగతావుపాధ్యాయులు డి. యన్. సి. అభ్యర్థులు కానందువల్ల పదవులనుండి తొలగించారు. కాని ఈమె మాత్రం నేటివరకు వుద్యోగములోనే వుంది.

శ్రీ యం. కోటయ్య అను కామేపల్లి వుపాధ్యాయుడు 1965 అక్టోబరు వరకు (పదకొండు మాసములు) శెలవుపై యుండెను. అతడు శెలవుపై యుండి కాలములోనే మధ్యాహ్న భోజన పదార్థములు దేవరకొండ పంచాయతీ సమితినుండి తీసుకొనిపోయి అమ్ముకొన్నాడనే ఆరోపణతో జాయినింగ్ పర్మిషన్ ఇచ్చుటకు దాదాపు రెండు మాసములవరకు ఆపియుంచి అపితారు, తర్వాత నాజర్ మామూలు అన్న జెప్పినవెంటనే జాయినింగ్ పర్మిషన్ ఇచ్చారు.

సాధారణముగా వుపాధ్యాయుల బదిలీలు విద్యాసంవత్సర ప్రారంభములోనే జరుపవలయును సని స్పష్టముగా ప్రభుత్వ వుత్తర్వులున్నప్పటికి మధ్యకాలములోనే వుపాధ్యాయులు బదిలీ జరుపుట ఆధారముగా చేస్తున్నారు.

ట్రైనింగులో వున్న వుపాధ్యాయులలో ఒకరిని మార్పుచేసి వారిస్థానమందు కుమారి ఆనందమ్మ అను వుపాధ్యాయినిని మార్పు చేశారు. ఈమె చింతపల్లి సమితినుండి దేవరకొండసమితికి బదిలీఅయి మూడుమాసాలాగడు స్తున్నప్పటికి ఆమె తన డ్యూటీలో జాయిన్ కాలేదు. ట్రైనింగులోవున్న వుపాధ్యాయుని సైతం మార్పుచేసి ఆ స్థానంలో ఈమెను నియమించుటలోని అంతర్యమేమి?

మరియు వుపాధ్యాయుల మార్పు అనుకూలముగా జరుగుటకు వీరి ఇంటివద్దకు ప్రదక్షిణలు చేయవలయును. కొందరి వుపాధ్యాయులయొక్క మార్పులు దరఖాస్తు పెట్టుకొనకున్నను మార్పులు చేయబడినవి.

శ్రీ సత్యవేదమ్మ అను వుపాధ్యాయిని పులిచర్ల జిల్లాపరిషత్తు స్కూల్‌లో వుండెను. ఈమె ఇక్కడ చేసిన రభసవల్ల దేవరకొండ సమితి ఇద్దంపల్లికి బదిలీ చేశారు, తిరిగి రెండు మాసములు గాక మును పే 1965 ఆగస్టులోనే ఆమెకు అనుకూలమైనచోట దేశము కొత్త ముంతల్ పహాడుకు మార్పుచేసినారు.

సమితిలోని పాల్వాయి సెంటర్లో ఇద్దరు ఉపాధ్యాయులు 1964 - 65 నల్గొండలో బేసిక్ ట్రైనింగుకు వెళ్ళారు. వారు ఇద్దరు తమ టి. ఏ. బిల్లులు దాఖల్ చేసినారు. వీరి ప్రయాణము చేసిన దూరము సమానమే. కాని వీరిలో ఒకరికి రు 6/ మరి ఒకరికి రు. 45/ లు మంజూరు చేసినారు. ఇది మొదట విద్యా విస్తరణాధికారి సెక్షన్‌లో జరిగిందా లేక అకౌంట్ సెక్షన్‌లో జరిగినదా?

పాఠశాలల వార్షిక పటికల సరఫరా చేయుటకు విద్యాశాఖ డైరెక్టరు పంచాయితీ సమితి నుంచి మంజూరు చేసిన, ఇ. ఓ. కు రు. 9% ఇచ్చారు, కాని, పాఠశాలలకు వార్షిక పట్టికలు సరఫరా చేయలేదు. ఉపాధ్యాయులు స్వంత డబ్బుతో తక్షణం దాఖల్‌చేశారు,

ప్రతి సంవత్సరం పాఠశాలలకు సామగ్రి మంజూరు చేయబడును. 1964 - 65 లో కొన్ని పాఠశాలలకు [illegible] వగైరా 20 పాఠశాలలకు బడ్జెట్ లేదు అనే నెపముతో మంజూరు చేయలేదు. ప్రతి సంవత్సరం ప్రతి పాఠశాలలకు వుండి, యీ సంవత్సరం ఇకపై పాఠశాలలకు లేకపోవటంలో అర్థమేమిటో?

కావున ప్రభుత్వంవెంటనే పై విషయాలను పరిశీలించి అక్రమాలను అరికట్టుతూ వుద్యోగం నుండి తొలగిస్తు ముమ్ముందు యిలాంటి అక్రమాలను జరగకుండా చేస్తారని ఆశిస్తున్నాము.

యార్లగడ్డ చేనేత సొసైటీ ఎన్నికల్లో జమీందార్ గ్రూప్ ఓటమి

యార్లగడ్డ, జనవరి 18

కృష్ణాజిల్లా దివి తాలూకా యార్లగడ్డ చేనేత సొసైటీకి మొన్న జరిగిన ఎన్నికల్లో దళపల్లి జమీందార్ గ్రూపు పరాజయం పొందింది,

యార్లగడ్డ చేనేత సొసైటీ ఎన్నికలు 1965 అక్టోబరు 29వ తారీకున జరగవలసియుండెను. కాని జమీందారు గ్రూపు తమ మంత్రి పదవిని వినియోగించి, ధనమును వెచ్చించి ఎన్నికలు జరుగకుండా "స్టే" తెచ్చింది. దీనికి ప్రతిగా గ్రామ, గ్రామేతర అభ్యుదయవాదుల కృషిఫలితముగా "స్టే" రద్దు కాబడి యీనెల 16 వ తారీఖున మరల ఎన్నికలు జరుపబడినవి.ఎన్నికలు వారి ప్రశాంతంగా జరిగినవి, 78, 33 ఓటతో అభ్యుదయ వర్గంవారు, జమీందారీ గ్రూపును పరాజయంపాలు చేశారు.

ఇంతకు పూర్వం యీ సొసైటీ ఎట్టి రాజకీయ ప్రమేయములు లేక సక్రమముగా అభివృద్ధి పథంలో పురోగమించినది. అట్టి యీ సొసైటీ కార్యకలాపాలలో దళపల్లి జమీందారు, ఆయన గ్రూపు జోక్యం చేసుకొనారంభించింది, గత మొన్న పంచాయతీ సమితి ఎన్నికలలో పరాజయము పొందుటతో తన ప్రత్యర్థులమీద కక్ష సాధించుటకు తన గ్రూపును ఏ పద్ధతిద్వారానైనాసరే పెంచుకొనుటకు వారు మొదలుపెట్టారు. అందులోవిభాగమే యీవద్దు సొసైటీ ఎన్నికలలో వారి జోక్యం.

గత సంవత్సర కాలంనుండి సొసైటీలోని డైరెక్టర్లలో 5 గురిలో నలుగురిని చేతపట్టుకొని, సొసైటీ కార్యకలాపములు జరుగకుండా చేస్తున్నారు. దీనివల్ల చేనేత కార్మికులకు యితర సొసైటీలమీద సాగు 1 కి రు. 8.00 దగ్గరనుండి 4 రూపాయల వరకు మజూరీ నష్టపోయారు. మరియు సొసైటీ వ్యాపారం ప్రతినెల 30, 25 వేల రూపాయల నుండి 10, 12 వేల రూపాయలకు పడిపోయింది.

ఇట్టి పరిస్థితులలో జమిందారీ గ్రూపు అధికారవ్యామోహంతో ఈఎన్నికలలోతమకున్న డబ్బును వినియోగించి ఓట్లను పట్టుకోవాలని వూహించింది. ఆ వూహను ఓటర్లు అందుకాటులో లేనందున క్రుఖ్యమోతు తనంతో సొసైటీ గుమాస్తా వీరరాఘవయ్యని తంతామని బెదిరించడం, సొసైటీలో మెజారిటీ గ్రూపును సపోర్టు చేస్తున్నారనే నెపంతో గ్రామంలోగల కమ్యూనిస్టు కార్యకర్తలను, అభ్యుదయ వాదులను కలిపి మొత్తం 15 మందిమీద పోలీసురిపోర్టు పెట్టడం జరిగింది. కాని వారి ప్రతిదర్ప చర్యలు చివరకు అభ్యుదయ వాదుల యొక్క పెద్దల కృషివల్లను, స్థానిక కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటుతోను చేనేత కార్మికుల పట్టుదలతోను దీక్షతోనూ. విఫలమయినటువంటి యీనెల 16 వ తారీఖున ఎన్ని కలు జరిగినవి. ఇందు ముఖ్యముగా దళపల్లి జమీందారు మంత్రిగా వుండి ప్రదర్శించిన విషయములోను జోక్యము కల్పించుకొనుటద్వారా గ్రామాలలో తమ గ్రూపును పెంచుకోవచ్చు ననుకోవడం, డబ్బున్నదిగదా అని డబ్బు పెసి ఓట్లుకొందామని అనుకోవడం వీరి విజాయతిగల పేద చేనేత కార్మికుల దీక్షవలన వమ్ము అయినాయి.

భీమదేవరపల్లె, హుస్నాబాద్ బ్లాకులో వడగండ్ల వాన

2000 గొర్రెల మృతి; పంటలకు నష్టం

కరీంనగర్, జనవరి 17

కరీంనగర్‌జిల్లా హుస్నాబాద్ బ్లాక్ భీమదేవరపల్లె బ్లాకులోని (1) బొమ్మనపల్లి (2) చిగురుమామిడి (3) రైకొండ (4) వెలుగుల పాలెం (5) చింతకుంట (6) పర్లపల్లి (7) దుద్దెనపల్లి (8) ఎల్లాలాస్‌పూర్ (9) ఎరుకపల్లి (10) సైదాపురం (11) శివరాంపల్లి అక్కన్నపేట ప్రాంతము చుట్టున్న గ్రామాలలో వడగండ్ల వాన జనవరి 10 న కురిసింది. మొదట వడగాడ్పు లేచి, గడ్డివాములు చొప్ప గడ్డలు. గుడిసెలు చెట్లు చేలులున్న కొట్టుకపోయాయి. పశుగ్రాసంకు కొరత వచ్చింది. మొత్తంపై గ్రామాలన్నింటిలో దాదాపు 2000 గొర్రెలు చచ్చిపోయాయి, రైతుల నష్టము చెప్పరానిదిగా వున్నది. చెర్వుకుంట సకాలలో వేసుకొనిన పొలాలు మునిగిపోయి వ్యవసాయ కూలీలు పాలేరులు అన్నమో రామచంద్రా యంటున్నారు. దాదాపు లక్షల రూపాయల నష్టము సంభవించినదంటున్నారు.

పూర్వం విజయవాడ వాస్తవ్యులు శిల్ప జ్ఞాన్ శ్రీ బొబ్బిలి కనకాచార్యులు (84 సం॥) జనవరి 12 న మద్రాసులో వారి నివాసమందు అకస్మాత్తుగా మరణించారు. శ్రీ ఆచార్యుల స్వస్థలం కాకినాడ. వీరు 1929 లో తిరాలి విశ్వబ్రాహ్మణ సంఘానికి ప్రథమ అధ్యక్షులు, తర్వాత విజయవాడ శ్రీ కామాక్షి ఋషప్య, రజక వస్త్రనిర్మాణ సేవా సంఘానికి చాలా కాలం అధ్యక్షులుగా వున్నారు.

తోట్లపాలెంలో శ్రీ అజయఘోష్ నాల్గవ వర్ధంతి సభ

ముమ్మిడివరం, జనవరి 18

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం తాలూకా కొత్తలంక శివారు తోట్లపాలెంలో జనవరి 13 న శ్రీఅజయకుమార్ ఘోష్ చతుర్థ వర్ధంతి సభ జరిగినది. సభకు స్థానిక కమ్యూనిస్టు నాయకుడు, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడు శ్రీ రెడ్డి కొండలరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఘోష్ గుణగణాలను వారి జీవిత కాలంలోని కొన్ని ముఖ్య ఘట్టాలను వివరిస్తూ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీ ముక్కాపాటి సూర్యనారాయణగారు ప్రసంగించారు. శ్రీ అజయ్ కలలు కన్న శ్రామికవర్గ శ్రేయోరాజ్యం ఇంకాస్థాపించబడలేదని, ప్రతిమనిషికి తినటానికి తిండి, కట్టటానికిబట్ట, వుండటానికి యిల్లు, పని గ్యారంటీ వుండాలని అన్నారు. అప్పుడు మాత్రమే మనం సంపాదించిన స్వాతంత్ర్యానికి నిజమైన అర్థం వుంటుందనీ, ఇందు కొరకే కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తుందనీ అన్నారు, కమ్యూనిస్టుపార్టీ ఒక శాస్త్రీయమైన ప్రపంచ వ్యాపిత వ్యవస్థ అని. ప్రపంచంలో 14 దేశాలలో నూరుకోట్ల జనాభా పైగా కమ్యూనిస్టు వ్యవస్థలో జీవిస్తున్నారనీ వివరించారు. ఈనాడు భారత పాకిస్థాన్ దేశాలను ఒకచోటుకు చేర్చి తాష్కెంటులో శాంతియుత రాజీ సంప్రదింపులు చేయుట సోవియట్‌రష్యాలోని కమ్యూనిస్టు వ్యవస్థే కారణమని స్పష్టపర్చారు. భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్‌కు పోల్చినప్పుడు అంత పెద్దది కాకపోయినా, యీనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలోని చెడును వ్యతిరేకంగా అన్ని పార్టీలలోని అభ్యుదయ కాముక శక్తులఐక్యం కావాలని వుందని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏళ్లుగా వ్యవహరిస్తూ పర్మిట్లు కోటాలు గ్రాంట్లు సంపాదించి బ్లాక్‌మార్కెట్టు చేస్తున్న కులతత్వాలను రెచ్చగొట్టుచున్న కులపెద్దలకు వ్యతిరేకంగా అన్ని కులాలలోని పేదలు ఏకమవాలని హెచ్చరించారు.

తరువాత తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి, కృష్ణమూర్తిగారు మాట్లాడినారు, సభానంతరం కుమారి పద్మ వట్ల కమలకుమారి, ఓ.ఆ. సోదరుల బుర్ర కథ (దక్షయజ్ఞం). తోట్లపాలెం యువజన నాట్యమండలి వారిచే నాటకం (చేసుకున్న చెదేవు) ప్రదర్శింపబడినవి.

సభలు- సమావేశాలు

1966 ఫిబ్రవరి 1, 2, 3, 4 తేదీల్లో భువనగిరి తాలూకాలోని కొల్లూరు గ్రామంలో నల్గొండ జిల్లా కమ్యూనిస్టు సమితి, కార్యవర్గ కమిటీ సమావేశం జరుగుతుంది, సమావేశము 1 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి ఆరంభమగును, సమావేశానికి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులైన శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణగారు వస్తారు. జాతీయ సమితి నిర్ణయాలపై రిపోర్టు ఇస్తారు, ఎజెండా రాజకీయ, నిర్మాణ నివేదిక (2) పార్టీసభ్యత్వ పునరుద్ధరణ (3)పార్టీనిర్మాణము (4) కరువు. ఆహార సమస్య (5) ప్రజాసమస్యలు.

కొల్లూరు గ్రామము జనగామ - భువనగిరి రైల్వేలైనుపై గల ఆలేరుకు 8మైళ్ళలోగలదు, ఆలేరుకు 1 వ తేదీ 11 గంటలవరకు చేరుకుని జీపికల్ బస్సులో కొల్లూరు చేరవచ్చును, హుజూర్‌నగర్, సూర్యాపేట ప్రాంతాల నుండి వచ్చేవారు, జనగామ మార్గాన ఆలేరు చేరుకోవాలి. తదితర తాలూకాల కామ్రేడ్స్ భువనగిరిమార్గాన ఆలేరు చేరుకోవాల్సివుంది,

వేగూరు కండ్రిగ హత్య: కమ్యూనిస్టులపై అసత్యారోపణలు

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ఖండన

లేగుంటపాడు జనవరి 18

నెల్లూరుజిల్లా - కోవూరుతాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారు యిలా ప్రకటిస్తున్నారు:

"నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా వేగూరు కండ్రిగ హరిజనవాడలో హత్యజరిగిన సందర్భంలో జనవరి 17 వ తేదీ ఆంధ్రప్రభ దినపత్రికలో తప్పు వార్త ప్రకటించబడింది. హత్య జరిగిన గ్రామం లేగుంటపాడుకాదు. లేగుంటపాడు ప్రక్క గ్రామమైన వేగూరు కండ్రిగ హరిజనవాడ, సంక్రాంతి మరుసటి రోజున,అనగా కనుమ పండుగ రోజున. ఆ గ్రామ అరుంధతీయులు త్రాగి కొట్లాడుకున్నందున కాటమూరి పురుషోత్తం అను సతడు చనిపోయినాడు.

లేగుంటపాడు గ్రామంలోని కమ్యూనిస్టు వ్యతిరేక పక్షమునకు చెందిన శివారెడ్డి శేషురెడ్డి, జెన్నిబలరామిరెడ్డి వగైరాలు దీనికి రాజకీయ రంగుపూసి లేగుంటపాడు గ్రామ కమ్యూనిస్టులను యీ కేసులో యిరికించాలనే దుర్బుద్ధితో "జాతీయ రక్షణ నిధికి వసూలు సందర్భంలో కమ్యూనిస్టు కూలివర్గానికి, కాంగ్రెస్ కూలివర్గానికి మధ్య జరిగిన ఘర్షణలో జరిగిన హత్య" అంటూ తప్పుడు వ్యాఖ్యానం ప్రచురింపచేసినారు.

ఈ వార్త అందినవెంటనే 16 వ తేదీ రాత్రి ఎ. ఎస్. పి రిజర్వు పోలీసుతో వచ్చి గ్రామములో శాంతిభద్రతలను ఏర్పాటుచేసి కేసు విచారణ జరిపారు నేరాలు. 16 వ తేదీ [illegible] యీ ఘటనకు లేగుంటపాడు గ్రామ రాజకీయాలకు ఏలాంటి సంబంధంలేదని తెల్పుకొం హరిజనవాడలోని 8 మందిపై కేసు రిజిస్టరు [illegible]

సంక్రాంతి ఆటల పోటీలు; సంస్కృతీ ప్రదర్శనలు

దామరమడుగు, జనవరి 18

నెల్లూరుజిల్లా దామరమడుగు గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యాన వివిధ రకాల ఆటల కార్యక్రమాలు కనుమ పండుగ నాడు జరిగాయి,

చెడుగుడు జూనియర్స్, వట్ జూనియర్స్ మోకు లాగుట, లాంగ్ జంప్, సైకిల్ స్లో పోటీలు జరిగాయి.

నెల్లూరునుండి పాల్గొన్న యువకులు వివిధ రకాలైన వ్యాయామ ప్రదర్శన లిచ్చారు.

నెల్లూరు కపాలిపాలెం రామకృష్ణయ్య, శౌరి, మల్లయ్య గార్ల వ్యాయామ బృందాలచే వివిధ రకాల వ్యాయామ ప్రదర్శనలు వి. సి. యస్. గుప్తాగారి చక్ర, కత్తిసాములు, సి. సామినాయుడు, అమ్మయ్య పహిల్వాన్‌చే కుస్తీ పోటీలు. జిల్లాలో వెయిట్‌లిఫ్టింగ్‌లో ఛాంపియన్‌షిప్ పొందిన బి. వి. రామిరెడ్డి, దశరథ రామయ్యగార్లు వెయిట్ లిఫ్టింగు ప్రదర్శన లిచ్చి ప్రజలను ఎంతో వుత్సాహపరచారు.

నెల్లూరు యంగ్ బ్రదర్స్ టీముకు, దామరమడుగు స్నేహా మెమోరియల్ 'ఏ' టీముకు చెడుగుడు (షోగేము) జరిగినది.

పై అన్ని కార్యక్రమాలను వందలాది ప్రజలు చూచి మెచ్చుకొన్నారు.

ఆటల పోటీలలో గెలిచిన వారికి జిల్లా యువజన నాయకులు శ్రీ శివాలం కృష్ణయ్యగారిచే బహుమతీ ప్రదానం జరిగింది.

కార్యదర్శి శ్రీ కె. చంద్రమోహన్ ధన్య వాదాలు తెలియజేశారు

అమ్మనబ్రోలులో

గుంటూరుజిల్లా ఒంగోలుతాలూకా అమ్మనబ్రోలు గ్రామ యువజన సంఘం ఆధ్వర్యాన జనవరి 13, 14 తేదీలలో ఆటల పోటీలు జరిగినవి. ఈ సందర్భంగా 15 వ తేదీ సాయంత్రము ప్రదేశ్ యువజన సమితి సభ్యులు శ్రీ ధనిశెట్టి సుబ్బారావుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సభకు 2000 మంది ప్రజలు హాజరైనారు. గుంటూరు జిల్లా యువజన సంఘం అధ్యక్షులు శ్రీ యస్. వెంకటేశ్వరరావుగారు మాట్లాడారు.

మొటమొదట ప్రధాని శ్రీ శాస్త్రి మరణానికి సంతాపము ప్రకటిస్తూ తీర్మానించారు.

తరువాత ఆటలపోటీలలో గెలుపొందిన వారికి పంచాయతీసర్పంచ్ శ్రీ వలేటి వెంకటసుబ్బయ్యగారిచే బహుమతీప్రదానం జరిగింది.

సభానంతరం గ్రామ యువజన నాట్యమండలి వారిచే "తప్పెవరిది" అను సాంఘిక నాటకం ప్రదర్శించబడింది,

పోలుకొండలో

కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా పోలుకొండలో జనవరి 13, 14, 15 తేదీలలో గ్రామ యువజనసంఘ ఆధ్వర్యాన పర్వతనేని బసవ సూర్యనారాయణరావు మెమోరియల్ ఆటలపోటీలు - చెడుగుడు (జూ), బాడ్మింటన్ (జూ, సీ) సైకిల్ స్లో, షాట్‌పుట్, హైజంప్, లాంగ్ జంప్, రి.గ్ జంప్స్ (బాలికలు), రన్నింగ్ రేస్ (బా). మ్యూజికల్ ఛేర్స్ (బా) నుండి రేస్ (బా), పాటల పోటీలు జరిగాయి, ఇంకాగాక విచిత్ర వేషములు, వక్తృత్వపు పోటీలు (హైస్కూల్ విద్యార్థులకు) - నిర్వహించబడ్డాయి. పాటలు, విచిత్రవేషములు, వక్తృత్వపు పోటీలకు శ్రీ కె. అచ్చయ్యగారు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. 15 వ తేదీ రాత్రి దళిత చిత్ర నటులు శ్రీ కోడూరి అచ్చయ్యగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ పిన్నమనేని బసవయ్యగారిచే విజేతలకు బహుమతీ ప్రదానం జరిగింది. అనంతరము "శ్రీ ఆత్రేయ" గారి "తెగిన గాలిపటం" అనే నాటిక ప్రదర్శించబడింది.

కార్యదర్శి శ్రీ పి. ఎస్. భూషణరావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఓటర్ల జాబితాలకు సవరణలు

ఓటర్లను చేర్పుకం మొదలు తుది ప్రకటనల వరకు గల కార్యక్రమం వివరాలు

ఖమ్మం, జనవరి 18

ఓటర్లజాబితాల 1966 సంవత్సరపు వార్షిక సవరణలు ప్రారంభించబడినవి. పాఠశాల ఉపాధ్యాయులను యితర ఉద్యోగులను ఎన్యూమరేటరుగా, మూర్తిమంతలుగా నియమించినారు. ఎన్యూమరేటరు ఓటర్ల జాబితాలోని ఇండ్ల ప్రకారం ప్రతి ఇంటికి వెళ్ళి 1-1-66 తేదీనాటికి 21 సంవత్సరాలకు తక్కువలేని స్త్రీ పురుషులను వోటరుగా నమోదు చేయుదురు. తాత్కాలికముగా ఆ యిల్లు వదలి వెళ్ళినా వోటరుగా నమోదు అగుదురు అర్హులే. జాబితాలో వున్న పేర్లలో ఏమయినా తప్పులున్నా సవరించెదరు. ఉచితముగా నమోదు చేయుదురు. ఈ పనిముఖంలో ఎన్యూమరేటర్లకు అధికారుల నుండి ఆదేశాలు ఇవ్వబడినవి.

1965 సంవత్సరంలో సుమారు 40 శాతము అసెంబ్లీ నియోజక వర్గాలలో ఓటర్ల జాబితాల సమగ్ర సవరణ (ఇన్టెన్సివ్ రివిజన్) చేయబడినవి, మిగతా 60 శాతం నియోజక వర్గములలో ఈ సంవత్సరం సవరణకు ప్రభుత్వం ఆరంభించింది. రాబోయే (1967) ఎన్నికలు ఈ జాబితాల ప్రాతిపదికపైనే జరుగును, అందువల్ల ఓటర్ల జాబితాలను సరిక్రొత్తగా తయారు చేయుచున్నారు.

300 అసెంబ్లీ నియోజకవర్గములను నూతన డీలిమిటేషను కమిటీవారి సిఫార్సుల ప్రకారం 287 కు తగ్గించారు.

సమగ్ర సవరణ చేయు ప్రాంతాలలో క్రింది విధముగా కార్యక్రమం వుండును:-

ఇంటింటికి తిరిగి ఓటర్లను నమోదు చేయుట 1-1-66 నుండి 28-2-66 వరకు

ప్రాథమిక జాబితాల ప్రచురణ: 1-3-66 నుండి 31-5-66 వరకు.

అన్ని నియోజకవర్గాల చిత్తుజాబితాల ప్రచురణ: 4-6-66.

అభ్యంతరాలు, హక్కులు, తెలుపుటకు చివరి తేది 4-7-66.

అభ్యంతరాలు, హక్కులు పరిష్కారం 11-7-66 నుండి 16-8-66.

లిస్టుల తయారీ ప్రచురణలు 17-8-66 నుండి 15-9-66.

అన్ని నియోజకవర్గాల తుది జాబితాల ప్రచురణ 19-9-66.

సమగ్ర పరిశీలన (సవరణ) చేయని ప్రాంతాలలో కార్యక్రమం చేయుట:-

చిత్తు జాబితాల ప్రచురణ 4-6-66.

అభ్యంతరములు, హక్కులు తెలుపుటకు చివరితేది: 4-7-66.

అభ్యంతరములు, హక్కుల పరిష్కారం 11-7-66 నుండి 16-8-66.

లిస్టుల తయ్యారి ప్రచురణలు 17-8-66 నుండి 15-9-66.

తుది జాబితా ప్రచురణ: 19-9-66.

చిత్తు జాబితాల ప్రచురించిన పదుపరి ఎవరి పేరైనా జాబితాలో ప్రచురించక పోతే ఆ ప్రాంతపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషను ఆఫీసరు ముందు 4-7-66 తేదీకి ముందు 'క్లెయిమ్ అప్లికేషను' ఫారం నెం 6 పూర్తిచేసి దాఖల్ చేసుకొవచ్చు, ఆ ప్రాంతపు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు ఆ ప్రాంతపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషను ఆఫీసరుగా వుందురు.

కావున ఈ అవకాశమును వుపయోగించుకొని ఓటర్ల లిస్టులో పేరులేనివారు పేరు చేర్పించుకొని, తప్పులున్నచో సవరింపచేయించుకోవలయును.

కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఈ విషయంలో బాధ్యతతో శ్రద్ధ తీసుకొని వోటర్లను చేర్పించుట. పేరు తప్పులున్నచో సవరింపచేయించుటకు ప్రజలకు తోడ్పడవలసివుంది. (వి.వి).

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేట తాలూకా మోడేకుర్రు గ్రామంలోని శ్రీ చల్లపల్లి రాజేశ్వరి సంస్కృత కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు దేశ రక్షణ నిధికిగాను రు 100 లు సమర్పించారు.

ఇండ్లపన్ను విషయంలో గ్రామాల్ని పట్టణాల్ని ఒకేగాటకట్టివేయడం

స్వల్పాదాయం గల గ్రామీణులకు ప్రాణాంతకంగా వుందని వివరణ

శ్రీ ఆకుల బులిస్వామి

ప్రభుత్వం గ్రామాల్లో ఇళ్ళ పన్నులపై పునరాలోచన చేసి పన్నులను హెచ్చించుట అందరకు తెలిసిన విషయమే. ఈ హెచ్చింపు ప్రకారము పన్నులు పూర్వపు రేట్లపై 6-8 రెట్లు పెరిగినవి, అనగా ఒక సామాన్యపు ఇంటికి ఇంతకు ముందు రు. 10/-లు చెల్లిస్తుంటే ఇప్పుడు రు. 60/-లు వరకూ చెల్లించాలి, ఏకకాలంలో ఇన్ని రెట్లు పెంపకము పన్నులు చరిత్రలోనే అపూర్వం. తీవ కూలీల పూరి గుడిసెలు దూళ్ళపాకలు కూడా ఈ హెచ్చింపును తప్పించుకోలేదు,

పన్నులు విధించుటలో అవలంబించు సామాన్య నియమము అనగా పన్ను చెల్లించువారు తమ ఇబ్బందులను చెప్పుకొనుటకు అవకాశ మిచ్చుట కూడా పాటించకపోవుట ఈ హెచ్చింపులో ఒక ప్రత్యేకత.

పాత పన్నులే వసూలుగాక పరాయి చోట్లనుంచి ఉద్యోగులను గ్రామములకు పంపిస్తున్న సమయంలో ఈ హెచ్చింపు మరొక విశేషం.

మొట్టమొదటి ప్రశ్న ఏమిటంటే ఇళ్ళను కొలిచి ఖరీదు కట్టి అందుపై పన్ను విధించు ఈ మునిసిపాలిటీ పద్ధతి గ్రామాల్లోని ఇళ్ళకు వర్తింపచేయడం ఎంతవరకు న్యాయం? ఇళ్ళను కొలిచి ఖరీదు కట్టడంలోని ప్రధాన ఉద్దేశ్యం ఇంటియొక్క అద్దె సంపాదించే శక్తిని తెలుసుకొనుట. అయితే అట్టి శక్తి గ్రామాల్లో ఇళ్ళకు గలదా?

ఇళ్ళ యొక్క ప్రస్తుత స్థితి వాటి పుట్టుక తెలుసుకుంటే ఈ సమస్య బాగా అర్థమవుతుంది సామాన్యంగా గ్రామాల్లో నాస్తి బాగున్న రోజుల్లో రైతులు ఎక్కువగా పెద్దరికానికి అవసరాన్ని మించి కూడా పెద్ద ఇళ్ళు కడతారు. ఒక 10 ఏళ్ళపోయిన తరువాత కుటుంబ సంపదని స్థితి తగ్గిపోతే ఆ పెద్ద ఇంటిని నిలబెట్టి వుంచడానికే అవస్థపడుతూ ఉంటారు. శక్తికి మించిన కొంపలుగట్టి అందువల్ల అనా రిణ రాక సంపాదలే కూల గొట్టుకున్నవారు ఎంతో మంది ఉన్నారు, గ్రామాల్లో తరుచుగా కనిపించే పెద్ద ఇళ్ళన్నీ ఈ తరగతికి చెందినవే.

ఇక మునిసిపాలిటీలలో ఎక్కువగా, ఆదాయం దృష్టితో పెట్టుకునే ఇళ్ళ కడతారు, కొన్ని అంగాలను బట్టి ఇవి భూమిమీద పెట్టుబడికంటె మంచిని. కాపురానికి కట్టుకున్న స్వంత ఇళ్ళ విషయంలో కూడా యజమానులకు ఎప్పుడు స్థితి మారితే అప్పుడే సగమో పూర్తిగానో ఇల్లు అద్దెకిచ్చే అవకాశం ఉంటుంది. ఆ విధంగా గ్రామాల ఇళ్ళ విషయంలో చెప్పగలమా? అసలు వర్తకులు, ఉద్యోగస్తులు, లాయర్లు, డాక్టర్లు మొదలైన వ్యక్తి సంపాదనపరులతో గూడిన మునిసిపాలిటీ ప్రజల యొక్క తరగతియే వేరు.

చాలమంది బస్తీపత్తలు మునిసిపాలిటీలలో గవర్నమెంటు అప్పుపై ఇళ్ళు కట్టి అవినంపాదించిన అద్దెతోనే అప్పు తీర్చి 20-25 ఏళ్ళలో స్వంత ఇళ్ళు ఏమీలేకుండా ఇంటికి అధిపతులవుతారు ఇంతకంటె అద్దె విలువను తెలుసుకొనుటకు నిదర్శనం ఏమి కావలెను?

కాబట్టి పై రెండురకాల ఇళ్ళమధ్య ఏమీ సామ్యం లేదని స్పష్టమవుతుంది. ఒక రకం మనకు పెడితే మరొక రకానికిమనం పెట్టాలి,

గ్రామాల్లో ఇళ్ళకు అద్దె విలువ లేకపోవడమే కాదు. వాటి అసలు విలువ కూడ అనుమానమే దినములు దాగులేక ఏ ఆసామి అయినా కొంప బేరం పెడితే అసలు ఖరీదుకో సగంకూడా రాదు. కొనే వాడంటూ ఉంటే,

ఈ పన్నును సమర్థిస్తూ తమకు గల హక్కు విషయమై ప్రభుత్వం ఏమయినా చెప్పవచ్చుకాని పన్నులు విధించడంలో న్యాయమైన ప్రభుత్వాలు లోకమంతటా అవలంబించే సామాన్య ధర్మను - అనగా ఏ సొమ్మునైనను దానివల్ల ఏదో ఒక రూపంలో ఆదాయంవచ్చే అవకాశం కూడా ఉంటే తప్ప కేవలం దాని విలువపైననే పన్ను విధించరాదు —పాటించేవరకుప్రభుత్వ వాదంలో నైతికబలంలేదు, ఇంతకూ పన్ను విధించడం ఏదో రూపంలో ఆదాయంమీదనే.

ఈ పన్ను గ్రామస్థుల క్షేమానికే అనే రెండవ వాదంలో కూడా అంత సత్యం లేదు. ఏమయినా పట్టణాలను పెట్టుకునేతం పన్నును గ్రామాలలో ప్రవేశ పెట్టడంలో ఏమీ సబబు లేదు.

[illegible] లిద్దాం. విద్య, రోడ్లు మొదలయిన సదుపాయాలకు గ్రామస్థులు ఇదివరకే సెస్సులరూపంలో పన్ను చెల్లిస్తూనే ఉన్నారు. ఇప్పుడవి రెండింతలకు పైగా పెరిగినవి కూడా ఇక ఎలక్ట్రిసిటీ వంటివిఉంటే నీటిపన్నువలెనే ఉపయోగించుకునేవారే ఇచ్చుకుంటారు.

అయితే అసలు భూమిశిస్తు అంతా ఏ ఖాతాకు జాయబడుతుంది? ఇప్పుడవి రెట్టింపుకు కూడా పైగా పెరిగిందిగదా.

అయితే ప్రభుత్వం నిజంగా ధనలోపం తోనే బాధపడుతుంటే లేక ధనాన్ని వ్యవహరించడంలో దక్షత లేదా?

ప్రభుత్వం ఇచ్చుపెట్టే ప్రతి రు. 100 లలోను రు. 50 లు కూడా పనిలోకి పోవుట లేదని ప్రభుత్వ ప్రముఖులతోసహా అందరూ అంగీకరించిన విషయమే. అసలు ఇబ్బందులన్నిటికీ మూలకారణమైన ఈ విషయంలో ప్రభుత్వం ఎందుకు శ్రద్ధ వహించదు?

ఇక పంచాయతీ డిపార్టుమెంటు చాలా మందికి నిశ్చితమైనట్టి, ఉపయోగకరమైనట్టి పనిలేక పరివారభారంతో కృంగిపోతుందన్న విషయం కూడా సామాన్యంగా అందరూ అంగీకరించేదే. మన పంచాయతీ సమితులు మొగలాయి చక్రవర్తుల దర్బారులను బోలి యున్నవని అక్కడక్కడ వినబడుతూ వచ్చే ఫిర్యాదులు అంత సత్యదూరములు కావు.

ఇక ప్రభుత్వం ఈ అనవసర పన్నును వెంటనే రద్దుచేసి ప్రజా పరిషత్తు గత 5 ఏండ్లలో సంపాదించిన అనుభవాన్ని పురస్కరించుకుని మొత్తం విషయంపై కూలంకషంగా పర్యాలోచన చేయడం మంచిది.

అనవసరమైన సిబ్బందిని వెంటనే ఇతర లాభప్రదమైన ఉద్యోగములకు బదిలీ చేస్తూ దానితోపాటు ఇతర వ్యర్థవ్యయము కూడా పూర్తిగా అరికట్టాలి, ఇలా పొదుపు చేయబడిన మొత్తాలూ పనులలో అవినీతి అరికట్టడవల్ల మిగిలిన మొత్తాలూ కలిసి న్యాయమైన పనులకు కావలసినంత ధనం ప్రభుత్వానికి ఇప్పటికీ మిగిల్చి పెట్టగలవనడంలో సందేహం లేదు,

పై విషయములను ప్రతి గ్రామములోను విరివిగా ప్రచారముచేసి సభలు జరిపి ఈ అన్యాయమైన పన్నుకు అసంతృప్తి తెలియ పరుస్తూ తీర్మానములను ప్రభుత్వమునకు పంప కోరెదను.

భారత ప్రధాని శాస్త్రి మరణ వార్తవిని ఆకోనిలో హర్తాళ్ జరిగింది, ప్రధానమైన షాపులు మూసివేశారు. కాటన్ మార్కెట్టు కూడా మూసివేశారు. ముఖ్యంగా కొట్టాలమిల్లు కార్మికులు ఉదయం మిల్లు క్యాంటీనులో సంతాపసభ జరిపారు శ్రీ ఆర్. వి. మల్లేశప్పగారు మాట్లాడారు.

వరిసాగు

(4వ పేజీ తరువాయి)

ముందు చేలను నీటితో నింపి వుంచుతారు. విధుదు అలా కాకుండా మొక్క మొలవడానికి పరిపక్వంతానే భూమి తడిపేటట్లు కొద్ది నీరు ఉపయోగించారు, మొలచిన మొక్కలు రెండు మూడు ఆకులు వేసిన తరువాత, పైన చెప్పిన కలుపుమొక్కలను నిర్మూలించే మందుతో అవి ట్రీట్ చేయబడతాయి. 48 గంటల తరువాత చేలనిండా 10 సెంట్‌మీటర్ల లోతున నీరు నింపుతారు, ఆ నీరు పూర్తిగా ఇంకిపోయే దాకా వుంచుతారు. దానితో కలుపుమొక్కలు పూర్తిగా నిర్మూలించబడి మంచి పంట పండుతుంది.

పంట రాబడి ఎక్కువ చేయడానికి, కోతలకోసే యంత్రాలను మెరుగుపర్చవలసి వుంటుందికూడ. వచ్చే కొలది సంవత్సరాలలో నూ హెక్టారుకు 50.60 సెంట్నర్ల ధాన్యం పండించాలని ప్రయత్నిస్తున్నారు. అందుచేత కోతలు కోసేటప్పుడు మార్పిడి చేసేటప్పుడుకూడ గింజ నష్టం కాకుండా వుండేలాగ యంత్రాలను రూపొందించాలి. అంతేగాక వరిసాగుచేసే భూమిని ఎక్కువ చేయాలని పథకం వేయబడింది గనుక, ఆ ప్రాంతంలోవున్న కోతయంత్రాలు చాలవు.

ఈ సమస్యలన్నీ పరిష్కరింపబడితే ఆ ప్రాంతంలో సాలీనా 40.41 లక్షల టన్నుల ధాన్యం పండటానికి అవకాశాలున్నాయి.

వ్యవసాయవస్తు ధరలు

విజయవాడ, జనవరి 19

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసరు 18-1-66 నాడు అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు)

ధాన్యం

	75 కి	100 కి
సాంబా: విజయవాడ రు.	35 25	47 00
,, కాకినాడ	—	—
,, చిత్తూరు	—	—
అక్కుళ్లు: విజయవాడ	29 25	39 00
,, తాడేపల్లిగూడెం	29 25	39 00
,, కాకినాడ	—	—
,, అముదాలవలస	29 25	39 00
సన్నకృష్ణకాటుకలు తాడేపల్లిగూడెం	32 25	43 00
సన్నాలు: అముదాలవలస	32 25	43 00
మొలకొలుకులు: నెల్లూరు	35 25	47 00

మిల్లు బియ్యం 100 కి

సాంబాః విజయవాడ	రు. 74 08
,, కాకినాడ	—
అక్కుళ్లు: విజయవాడ	63 45
,, తాడేపల్లిగూడెం	63 45
,, కాకినాడ	—
,, అముదాలవలస	63 45
సన్నకృష్ణ కాటుకలు: ,, తాడేపల్లిగూడెం:	67 76
సాంబాః చిత్తూరు	—
సన్నాలు: అముదాలవలస	67 76
మొలకొలుకులు: నెల్లూరు	74 08

వేరుశనగ

కాయలు	విజయవాడ	113 04
,,	నంద్యాల	122 50
,,	ఆదోని	118 25
,,	విజయనగరం	111 11
పప్పు	విజయవాడ	161 25
,,	నంద్యాల	164 58
,,	ఆదోని	162 00
,,	విజయనగరం	165 38
నూనె	విజయవాడ	334 80
,,	నంద్యాల	327 50
,,	ఆదోని	327 00
,,	విజయనగరం	335 55

అపరాలు

		కొత్త	పాత
కందులు	విజయవాడ	67 00	67 00
,,	గుంటూరు		63 00
,,	అముదాలవలస		—
మినుములు :	విజయవాడ		81 00
	గుంటూరు		77 00
	అముదాలవలస		70 00
పెసలు	విజయవాడ	88 00	88 00
,,	గుంటూరు		90 00
,,	అముదాలవలస		91 39
శనగలు	విజయవాడ		141 11

జొన్నలు

అనంతపురం:	తెల్లవి	61 21
నంద్యాల	పచ్చవి	45 00

బెల్లం

హిందూపురం	మొదటిరకం	82 50
,,	మూడవరకం	48 00
చిత్తూరు	మొదటిరకం	63 50
,,	మూడవరకం	45 00

జీడి పప్పు

వేటపాలెం	అమెరికన్ రకం	663 63
,,	దేశవాళీ	600 00
,,	బద్దలు	500 00
,,	ముక్కలు	438 34

మిర్చి

జి. 2. ఒకటవ రకం	పాత	కొత్త
గుంటూరు	—	320 00
జి. రెండు 2వ రకం	—	310 00
జి. 2. తర్ల రకం	—	—

నెయ్యి

	పల్నాడు	దేశవాళీ
గుంటూరులో	730 00	740 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి
విజయవాడ	350 00	480 00
రాజమండ్రి:	300 00	400 00
పాలకొల్లు	[illegible]	[illegible]

రేడియో

శుక్రవారం, జనవరి 21
శక 1887 ★ మాఘ 1

విజయవాడ

(357.1 మీ 840 కిలోసై.)

ఉదయం: 6.30 వందేమాతరం, భక్తోదయం; 6.40 ఆం. వా; 6.45 భక్తిరంజని; 6.55 సూక్తి ముక్తావళి; 7.00 తె.వా; 7.15 వివిధ సంగీతం; 7.20 గాంధీ మార్గము; 7.45 వి. లక్ష్మి; 8.00 ఆం. వా; 8.15 హిం.వా; 8.30 హై. వలె; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 మా వారకాలంకు; 12.05 రాత్రిగానం; 12.15 దేశభక్తి గేయు; 12.30 కార్మికులకు; 1.00 వనితా వాణి; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం. 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 హై. వలె; 6.0 ఆం.వా; 6.05 వాద్య బృందం; 6.15 ప్రాం. వా; 6.25 ప్రస్తుతాంశము; 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.25 ముఖ్య ప్రకటనలు; 7.30 హై. రిలే; 7.45 వీణ; 8.55 ప్రస్తుతాంశం; 9.00 ఆం. వా; 9.30 హై. రిలే; 10.00 వి. లక్ష్మి; 10.30 ఆం. వా; 10.35 వాతావరణ సూచన. జన గణ మన- ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఏ

(405.4 మి (740 కిలోసై.)

ఉదయం: 6.30 వందేమాతరం; కార్యక్రమ వివరణ; 6.40 ఆం. వా; 6.45 భక్తిరంజని; 6.55 సూక్తిముక్తావళి; 7.00 తె. వా; 7.15 బృందగీతి; 7.20 వి. రిలే; 7.45 ఖయాల్; 8.00 ఆం. వా; 8.15 సంకీర్తనం; 8.30 మందా పాప్మిత్రిదేవి; 9.00 సమాప్తి.

11.45 వి. రిలే; 1.05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 వి. రిలే; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 చిత్రసీమ; 2.10 ఉ. వా; 2.20 శివకుమార్ శర్మ - సంతూర్; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; 5.50 విద్యా పరనం; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా. - ఉర్దూ; 6.15 ప్రాం. వా; 6.25 ప్రస్తుతాంశం; 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.25 ముఖ్య ప్రకటనలు; 7.30 జయభేరి - రూపకం; 7.45 వి. రిలే; 8.55 ప్రస్తుతాంశం; 9.00 ఆం. వా; 9.15 ఉ.వా; 9.30 స్వాతంత్ర్యోద్యమం - తెలుగు కవిత- ప్రసంగం; 10.00 ఖయాల్; 10.30 ఆం.వా; 10.35 నేటిభావన. జన గణ మన-సమాప్తి.

హైదరాబాద్ - బి

కడప

(65.6 మీ (1130 కిలోసై.)

విశాఖపట్నం

(322.6 మీ (930 కిలోసై.)
సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9.30 వరకు

(89.44 మీ (3355 కిలోసై.)
(హైదరాబాద్ మాత్రమే)
ఉదయం: 6.30 హై.ఏ.వలె; 7.45 సమాప్తి
(60.12 మీ 4990 కిలోసై.)
8.00 హై. ఏ. వలె; 9.00 సమాప్తి.
42.02 మీ (7140 కిలోసై.)
(హైదరాబాద్ మాత్రమే)
11.45 హై. ఏ. వలె; 12.05 సమాప్తి.
మధ్యాహ్నం 12.30 హై.ఏ.వలె; 2.10 వద్యోరిన్; 2.30 ప్రసార సమాప్తి.
(60.12 మీ 4990 కిలోసై.)
సాయంత్రం: 5.30 హై. ఏ. వలె; 7.00 తె. వా; 7.15 హై. ఏ. వలె; 9.15 అంగం; 9.30 హై. ఏ. వలె; 10.00 ఏమోరిన్; 10.30 హై. ఏ. వలె; 10.35 నేటి భావన. జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)

ఉదయం: 6.30 వందేమాతరం-మంగళ; 7.00 తె. వా: (193.5 మీటర్ల - గూడా); 7.15 సంగీత మంజరి; 7.30 వీణా వాణి - సంగీత రూపకం; 8.00 ఆం. వా; 8.15 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలోసై.)

మధ్యాహ్నం. 12.00 కార్మికులకు- (త): 1.00 పాశ్చాత్య సంగీతం; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 హిందూస్థానీ సంగీతం; 2.30 చిత్రగానం: (గం॥ 2.40 నుండి గం॥ 3.00 వరకు) [41 30 మీటర్లపై గూడా] 2.40 పాఠశాలలకు - తెలుగు: 3.00 ప్రసార సమాప్తి.

211 3 మీ. (1420 కిలోసై.)
(5.30నుండి6.40 వరకు 60.93మీ. పైగూడా)

సాయంత్రం 5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 ఆం.వా; 6.05 ప్రాంతీయ శెయిసిగె: (193.5 మీటర్లపై గూడా) 6.20 స్థానిక ప్రకటనలు - వాణిజ్యవార్తలు - కార్యక్రమ వివరణ; 6.30 టి.ఎస్.వీరరాఘవన్, జి. ఎస్. వేంకటేశ్వరం; 7.00 తె. వా; (193.5 మీటర్లపై గూడా) 7.15 గీతమాలిక; 7.30 జయభేరిరూపకం తెలుగు; 7.45 గీతమాలిక; 8.00 ఆంగ్లం; 8.15 మధుర గీతం; 8.30 మెలికె; 8.55 ప్రస్తుతాంశం; 9.0 ఆం వా; 9.30 పాశ్చాత్య సంగీతము; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

అంకాపాటు, జనవరి 18

పార్లమెంటు సభ్యుడు డా॥ టి. యస్. ప్రసాద్ తన స్వగృహంలో నేటి సాయంత్రం గుండె ఆగి చనిపోయారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు.

1963 లో ఆయనకు 'పద్మభూషణ' బిరుదు యివ్వబడినది.

గ్రామ పంచాయతీ పరిపాలన సుగమనానికి కొన్ని సూచనలు

ప్రభుత్వ పరిపాలనా నిర్వహణలో బాగును తొంగి చూటకై ఆయా డిపార్టుమెంటులలో పని చేయుచున్న ఉద్యోగులనుండి సలహాలు కోరి, అందు ఆదరణయోగ్యమైనవాటిని పాటించుటకు శ్రీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివారు తీసుకొన్న నిర్ణయమును హర్షిస్తున్నాను.

పశ్చిమ గోదావరి జిల్లాలోగల పోలమూరు గ్రామపంచాయతీలో గుమాస్తాగా నాకు గల 7 సంవత్సరముల అనుభవమును పురస్కరించుకొని, అందు నాకు గలిగిన అనుభవముల దృష్ట్యా గ్రామపంచాయతీల పరిపాలనలో ప్రవేశ పెట్టదగు యీ దిగువ నా సూచనలను తెలుపుకొనుచున్నాను. వాటిని పరిశీలించి, ఆమోదయోగ్యమైన మార్పులను పంచాయతీల పరిపాలనలో ప్రవేశ పెట్ట కోరుచున్నాను.

1. కార్యనిర్వాహ కోద్యోగిలేకుండా ఏ పంచాయతీయున్నూ యుండరాదు. సదరు పంచాయతీ ఆదాయము తక్కువగానుండే ఎడల అట్టి వాటిని 2 లేక 3 పంచాయతీలను కలిపి గ్రూపుగా ఏర్పాటుచేసి ఒక కార్యనిర్వాహ కోద్యోగిని నియమించవలెను. ఆ ఉద్యోగి జీతమును ఆయా పంచాయతీలు, ప్రభుత్వము వారు నిర్ణయించు ప్రకారం భరించవలెను. ప్రస్తుత గ్రామ పంచాయతీలలో ఏ వివాదాలు వాటిలో, అభిప్రాయ భేదముల దృష్ట్యాను, చాలామంది ప్రస్తుత సర్పంచ్ లకు గవర్నమెంటు విధుల తెలియనందునను; కొంతమంది సర్పంచ్ లు తమ తమ స్వంత పనులు చూసుకుంటూ గౌరవప్రదమైన తమ పదవులకు గల బాధ్యతలు నెరవేర్చలేక పోతున్నందున యీ మార్పు చాలా అవసరం. ఇందుకు ప్రస్తుతము పంచాయతీలలో చాలాకాలమునుండి గుమాస్తాలుగా పనిచేయుచూ, అనుభవము గడించిన వారిని ఎన్నుకొనవలెను.

2. కార్యనిర్వాహకోద్యోగి సెలవుపై గాని బదిలీపైనగాని వెళినపుడు అదనపుబాధ్యతలను వప్పచెప్పియుండరాదు. అట్టిసందర్భములలో తిరిగికార్యనిర్వాహకోద్యోగివచ్చువరకు ఆయా పంచాయతీలలోని సీనియర్ గుమాస్తాలకు చెక్కు డ్రాచేయు అధికారం ఒక్కటి తప్ప, మిగిలిన అధికారములు యీయవలెను. అట్టి సందర్భములలో చెక్కు డ్రాచేయు అధికారం పంచాయతీలపైనున్న అధికారికివ్వవలెను. (పంచాయతీ సమితులలో తహశీల్దారులకు అధికారమిచ్చునట్లు) కార్యనిర్వాహకోద్యోగి యున్ననూ; ఆఫీసు దైనందిన (రొటీన్) కార్యక్రమములు గుమాస్తాలే చేయుచున్నందున, ఇందువలన నష్టమేమియు యుండదు.

3. ప్రస్తుతం సుమారు 50 గ్రామములు కలిపి ఒక పంచాయతీ సమితి ఏర్పడినది. లోగడ యీ 50 గ్రామములకు కలిపి రెండు పంచాయతీ సమితులు యుండెడివి. అందు ఒక్కొక్కదానిలో ఒక్కొక్క పంచాయతీల విస్తరణాధికారి యుండెడివారు. అప్పట్లో 25 గ్రామములను నెల కొక పర్యాయము చొప్పున ప్రతి గ్రామ పంచాయతీని తనిఖీచేసి, లోటుపాటులు తెలుపుటకు వారికి వీలౌను. ఆయా లోటుపాటులు తిరిగి పునరావృతంకాకుండా చూసుకొనుటకు పంచాయతీ వారికి వీలుగా యుండెడిది. అట్టిది 50 గ్రామ పంచాయతీలకు ఒక్క విస్తరణాధికారి నియమించినందున అట్లు చేయుటకు వీలు కలుగుటలేదు. అందుచే లోగడ వలె ప్రతి పంచాయతీ సమితికి యిరువురు విస్తరణాధికారులను, నియమించి, సమితిలో కొంతభాగము ఒకరు, మరి కొంతభాగం వేరొకరి ఆధ్వర్యములోను ఉంచవలెను. ఇదునుకొవలసిన అదనపు ఆఫీసర్లను పంచాయతీ కార్యనిర్వాహకోద్యోగిగా ఎక్కువ సర్వీసు కలిగి, అనుభవం సంపాదించిన వారిని నియమించవలెను. వారిపై పంచాయతీ సమితి ప్రెసిడెంటు, బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసరుల పరిపాలన అజమాయిషీ తీసివేయవలెను, లేనిచో వీరు ఆ అధికారుల వత్తిడులకు లోను అయి; తమ విధులను స్వతంత్రముగా నిర్వహించలేకపోయే ప్రమాదముండును.

4. గ్రామ పంచాయతీల గుమాస్తాలకు 3 నెలకొక పర్యాయము సమితి పరిధిలో విస్తరణాధికారులున్నూ; 6 నెలలకొక పర్యాయము డివిజనల్ పంచాయతీ ఆఫీసరు వారి పరిధిలోను సమావేశము నేర్పాటుచేసి పరిపాలనా నిర్వహణలో వారి కష్టసుఖములు తెలుసుకొని; తగు పరిష్కారములను సలహాలను సూచించవలెను.

5. గ్రామసభ: అనుకొనట్లు నిర్వహించుట అనుభవములో చాలా కష్టము గనుక గ్రామ సభ. జరుగవలసిన సమయములో ముఖ్య విషయములను ఆయా పంచాయతీ ఆఫీసులలో బహిరంగముగా ప్రదర్శించి, గ్రామములో టముకుద్వారా ఆ విషయము ప్రకటించి, నిర్ణీతకాలములో సూచనలను ఆహ్వానించవలెను. అట్లు నిర్దిష్ట సమయములో వచ్చిన సూచనలను పంచాయతీ ఒక ప్రత్యేక సమావేశమందుంచి చర్చించి పరిష్కరించి పై అధికారులకు పంపు ఏర్పాటును మార్పు చేస్తే అనవసర ఆలస్యము నెరవేరి, నిర్వహణ సులభముగానుండును.

6. కార్యాలయమైన ఏ పోస్టుల కైనను మంజూరు చేయుట, ఆడిట్ అభ్యంతరములపై సుబద్దర్యు. డివిజన్లోని పంచాయతీల సిబ్బందిపై కంట్రోలు. పద్ధతిప్రకారంగా జరిగిన తీర్మానములను రద్దుపరచుట, పంచాయతీ సిబ్బందియొక్క ప్రయాణములు మంజూరు మొదలగు అధికారములను ఆయా డివిజనల్ పంచాయతీ ఆఫీసర్లకు దఖలుపర్చవలెను. పనిభార దృష్ట్యా వారికి యింకొక యల్. డి. సి. ని కూడా యీయవలెను.

(7) పంచాయతీ కార్య నిర్వాహకోద్యోగి ఉదయము పూట గ్రామములో పర్యవేక్షణ చేయవలసి యున్నది. అట్టి సమయములో ఎవరైనా ఆసామి చెల్లించు పైకమేదైనా తెచ్చి ఆఫీసులో చెల్లించదలచినచో రశీదునిచ్చు కార్యనిర్వాహ కోద్యోగి సంతకంకొరకు ఆ ఆసామీ వేచి యుండవలసి వచ్చుచున్నది. లేనిచో ఆ ఆసామి తిరిగి మరల మరల ఆఫీసుకు రావలసి వచ్చుచున్నది. అట్టి సందర్భములలో కార్య నిర్వాహకోద్యోగిగారి సంతకం ముద్ర వేసిగాని, లేక గుమాస్తా తానే సంతకం చేసి గాని ఆ రసీదును, ఆ ఆసామికి యిచ్చు అధికారము ఆ పంచాయతీ సీనియర్ గుమాస్తాకు యీయవలెను. ఇట్టి సందర్భంలో యస్. ఇ. ఫారము 145 ను ఉపయోగించి అట్టి సౌకర్యమును తొలగించవచ్చును. కాని ఇందువలన కొంత అనవసర ఖర్చు అగును.

8. పంచాయతీసిబ్బందికి సెలవు మంజూరు చేయుట, సిబ్బందిని నియమించుట యింక్రిమెంట్లు మంజూరు చేయుట బదిలీలు చేయు అధికారములను సర్పంచ్ ల నుంచి తొలగించి, ఆ యా పంచాయతీల కార్య నిర్వాహకోద్యోగులకు బదలాయించవలెను. సర్వీసు విషయములు చాలా మంది సర్పంచ్ లకు తెలియని దృష్ట్యా యీ మార్పు అత్యవసరము

9. గ్రామ పంచాయతీకి పన్ను బకాయి యున్న వ్యక్తి సభ్యుడిగా ఎన్నుకొనుటకుగాని లేక యుండుటకు గాని ఎటు అనర్హునిగా నిర్ణయించిరో అట్లే పంచాయతీకి ఏ ఇతర మైన పన్ను చెల్లించవలసి యున్న వ్యక్తి కూడా అనర్హుడిగ ప్రకటించాలి. అట్టివారికి పంచాయతీ రికార్డులు పరిశీలించు అధికారము సీపులాటు, అట్లువేసే యెడల, పన్ను చెల్లించే వ్యక్తులు. తాము చెల్లించిన పన్నులు పక్రమముగా ఎలా వినియోగింపబడాలో ఆలోచిస్తారు. లేనిచో, సభ్యులలో "మన కేమిలే" అనే నిర్లక్ష్యభావము ప్రబలుతుంది.

10. గ్రామ పంచాయతీ సభ్యుల నుండి సర్పంచ్ లనుండి పూచీకత్తులు తీసుకోవాలి. వారి పరిపాలనలో ఏమైనా పంచాయతీకి నష్టం చేకూరితే వసూలుచేసే ఎడల అట్టి నష్టమును ఆ పూచీకత్తునుండి రాబట్టుకొను వీలుకలుగ చేయవలెను. ప్రస్తుతము పంచాయతీ ఉద్యోగుల మంచి పూచీకత్తులు తీసుకొను విధముగా ఇట్లు చేసేయెడల పంచాయతీవారు, పంచాయతీకి నష్టము చేకూర్చే తీర్మానములు గాని, పనులుగాని చేయక, పంచాయతీ అభివృద్ధికి తగు ప్రోత్సాహకారి మంటారు.

పై సలహాలను పరిశీలించి, ఆదరణ యోగ్యమైన వాటిని, తగుమార్పులు చేసి గాని, చేయకగాని ఆచరణలోనికి తేగలందులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిని కోరుచున్నాను. పంచాయతీ రాజ్ వ్యవస్థకు పునాదులవంటి గ్రామ పంచాయతీల పరిపాలనలో లోటు పాటులుండే, ప్రభుత్వమువారు ఆశించిన ఆశయము నెరవేరదనుట నిర్వివాదాంశం.

శ్రీ ఆర్. వి. ఎల్. నరసింహారావు

గ్రామ పునర్నిర్మాణంలో పాటించవలసిన సూచనలు

గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమము యిన్నటికి సుమారు పదిహేను ఏండ్లనుండి కొనసాగుచున్నది. కీ॥ శే॥ ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు గారు ఫిర్కా డెవలప్ మెంటు పథకం క్రింద ఆరంభించబడి, అప్పటినుండి ఇప్పటివరకు దశలు వారీగా పేర్లు మారుతూ, విధానాలు కూడా మారుతూ గ్రామాలను పునర్నిర్మాణ పథంలో తరలి, అన్ని రంగాలలోను అభ్యుదయాన్ని సాధిస్తూ వస్తున్నారు నేటి మన ప్రజా ప్రభుత్వం వారు. అందులో ముఖ్యంగా వ్యవసాయాభివృద్ధికి నూటికి తొంభై పాళ్ళ తోడ్పడుచున్నారు. ఇట్టి కార్యక్రమాలను అమలు పరచి చేయుచుండే గ్రామీణ కార్యకర్త (విలేజీ లెవెల్ వర్కర్లు)ల జీవన పురోభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరించి, ఆకాశాన్ని అంటుకొని పోతున్న నేటి ధరలను అదుపులో పెట్టి, యితర రాష్ట్రాలవారివలెనే జీతభత్యాలు పెంచి, యుద్ధ నెపంతో ఉద్యోగాలనుండి నూటికి పదిమందిని తగ్గింపకుండా చెయ్యాలి. అసలే విద్యాధికులు, విద్యావంతులు నిరుద్యోగంతో కుమిలిపోతూ వుండే. ఉద్యోగాలలో వున్న వారిని నిరుద్యోగులుగా చేయుట అవివేకమైన పనిగా పరిగణించవలయును.

నేటి గ్రామపునర్నిర్మాణ కార్యక్రమము పంచాయతీరాజ్ పాలనక్రింద గ్రామపంచాయతీల ఆధ్వర్యమున అమలు జరిపించిన మరింత పెంపొందగలదు. అందుచేతను నేను గ్రామ సేవకులుగా పిలువబడుచున్న గ్రామీణ కార్యకర్తలను రెండు, మూడు గ్రామములకు ఒక్కొక్కరిని యిక నుండి విలేజీ డెవలప్ మెంటు ఆఫీసరులు అనే పేరుతో నియమించి, పదవ గ్రామ పంచాయతీల ఆధ్వర్యమున గ్రామపునర్నిర్మాణ కార్యక్రమాలు చేయించడం చాలా ముఖ్య పధానం. ఆనాడు ఆంధ్రకేసరి ఈ సంకల్పంతోనే నేటి గ్రామ సేవకులను, విలేజి డెవలప్ మెంటు ఆఫీసరు అను పేరు పెట్టి నియమించినారు. అటు నియమించబడిన విలేజీ డెవలప్ మెంటు ఆఫీసర్లు సరిగా పనిచేయుచున్నదీ లేనిదీ చూస్తూ వారలను ప్రోత్సహించి, వారి చేత పదవ కార్యక్రమమును మరింత త్వరితగతిని కొనసాగింప చేయుటకు గాను ఫిర్కాకు ఒక ఫిర్కా డెవలప్ మెంటు ఆఫీసరును నియమించుట కూడ సమంజసము. అట్లు వారు ఫిర్కాల వారీగా, తాలూకా మొత్తమున్న నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తు వారలను ప్రోత్సహించి యితర కన్సల్టేషన్ ఆఫీసర్ల సహకారంతో పనులు త్వరితగతిని జరుగునట్లు చూచుటకు గాను, తాలూకాకు ఒక డెవలప్ మెంటు ఆఫీసరు పదవిని నియమించిన చాలును. యిప్పుడు తాలూకాకు వున్న రెండు దాసులను తగ్గించి, తాలూకాకు ఒక బ్లాకుగా ఏర్పాటు చేసుట మంచిది. పదవ బ్లాకు తాలూకా ఆఫీసు లోనే ఒక భాగంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వం వారికి కొంత సొమ్ము పొదుపు కాగలదు. అదియునుగాక గ్రామాలనుండి తాలూకా ఆఫీసుకు వచ్చి పని చూచుకొనువారు, డెవలప్ మెంటు ఆఫీసునుకూడా చూచుకొని వెళ్ళ గల్గుటకు చాలా అనుకూలముగా నుండును.

యిప్పుడు గ్రామాలలో వుండి పనిచేయు చున్న గ్రామీణ కార్యకర్త (గ్రామసేవకుల)ను ముందే ఫిర్కా డెవలప్ మెంటు ఆఫీసర్లు గాను, గ్రామపంచాయతీ (మేజర్, మైనరు) లకు, ఎక్సిక్యూటివ్ ఆఫీసర్లుగాను, సీనియారిటీ దనువు, అర్హత, నిపుణతను బట్టి తాలూకా డెవలప్ మెంటు ఆఫీసర్లుగాను, ప్రమోషనులు, యితర డిపార్టుమెంటులందు యిప్పు విధముగానే యివ్వవలెను. అట్లు చేసినయెడల వీరలకు తగినంత ఆదరం పుంటుంది. పరికదా వీరు యిదివరకు కంటె ఎక్కువ ఉత్సాహంతో ఉద్రేకంతో పనిచేసి, త్వరితగతిని గ్రామాభివృద్ధి చేయ గలుగుతారు. ప్రభుత్వమువారు ఈ ముఖ్య విషయాలను దూరదృష్టితో విశాల దృక్పథముతో ఆలోచించి ఆ విధంగా నేటి గ్రామీణ కార్యక్రమ పురోభివృద్ధికి తప్పక తోడ్పడగలదని నమ్ముచున్నాను.

మరియు నేటి గ్రామీణ కార్యకర్త గ్రామ సేవకులు వ్యవసాయరంగములోను, తదితర అన్ని రంగములలోను, ట్రైనింగు అయి వున్నారు. అట్టివారలను టెక్నికల్ వర్కర్లుగా పరిగణించక వారలను, యితర విస్తరణాధికారులతో సమానముగా నుండక వారల పురోభివృద్ధికి తోడ్పడక, వారలను విధముగా సేవకులుగానే చూచుట శోచనీయము. అట్లుగాక వారలను కూడా టెక్నికల్ వర్కర్లుగా పరిగణించి, వారలనుకూడా విస్తరణాధికారులుగా నియమించవలెను, విలేజ్ డెవలప్ మెంటు ఆఫీసర్లనుండి సోషల్ ఎడ్యుకేషను (ఎస్ ఇ ఒ) ఆఫీసరుగా ఎన్నుకొనవలెను. ఫిర్కా డెవలప్ మెంటు ఆఫీసర్లకు, నేటిరివెన్యూ ఇన్ స్పెక్టర్లహోదా, అధికారము యివ్వవలెను. మరియు విలేజీ డెవలప్ ఆఫీసర్లకు నాటా టైపనూ వర్గరిగాం హోదా అధికారమును యిచ్చి, గ్రామాధికారులు వారు చెప్పినట్లు పనిచేయునట్లు చూడవలెను. అటు చేసినచో గ్రామములలో వీరియందు గౌరవ మర్యాదలు పెంపొంది వీరు చెప్పినటులే చేసి, మరింతగా గ్రామాభ్యుదయానికి తోడ్పడి అన్ని రంగాలలోను, ఎక్కువ ఉత్పత్తి సాధించి దేశం దారిద్ర్యాన్నుండి ముక్తి పొంది నిరుద్యోగ సమస్యను నిర్మూలించివేయగలుగుదురు.

పై ను ఎన్.జి.ఓ.ల సంఘము యిదివరకే నేటి గ్రామీణ కార్యకర్తల సంఘాన్ని కూడా రికగ్నైజ్ చేసి, ప్రభుత్వం వారిని గుర్తించి వారలకు అన్నివిధముల సహకారము ఇవ్వగలందులకు తప్పక తోడ్పడగలదనికూడా విశ్వసించు చున్నాను. గ్రామాభ్యుదయమునకు మూలవిరాటులుగా పరిగణించ బడుచున్న గ్రామీణ కార్యకర్తలను యితర అధికార్లు చిన్నచూపు చూడకుండా వారలను గౌరవమర్యాదలతో చూచి ఆదరించి వారిచేత మరింతగా గ్రామాభ్యుదయ కార్యక్రమములను కొనసాగించగలందులకు తోడ్పడగలరని ఆశించు చున్నాను

శ్రీ కొండేపూడి వెంకట చలపతిరావు

మానుకోట మార్కెటింగ్ సొసైటీ ఉద్యోగి తొలగింపు

మానుకోట, జనవరి 18

మానుకోట మార్కెటింగ్ సొసైటీ స్వార్థపరుల కుతంత్రాలకు, ముఠా రాజకీయాలకు కేంద్రమైంది. రైతులకు కావలసిన వస్తువులు సరసమైన ధరలకు లాభాపేక్ష లేకుండా అందజేయుట సంఘలక్ష్యం. అయినా, దీనికి తిలోదకాలివ్వటమేకాక, సంఘాభివృద్ధికి ఆటంకాలు కలిగించే అభివృద్ధినిరోధక శక్తులు సంఘాన్ని తమ స్వప్రయోజనాలకు గురిచేస్తున్నారు. కన్ట్రోలు వస్తువుల అభిరుచులచేత, నియమాలకు విరుద్ధంగా వ్యాపారస్తులు డైరెక్టర్లు అయ్యారు. గత 17 సంవత్సరాల నుంచి ఆ సంఘాన్ని పక్షమంగా నిర్వహిస్తూ రాత్రింబవళ్ళు సంఘ క్షేమమునకు పాటుపడి ఆరోగ్యమును పోగొట్టుకున్న శ్రీ టాటా నర్సింహారావును అన్యాయముగా, అక్రమంగా ఈ డైరెక్టర్లు తొలగించారు. (వి. వి.)

మంగళగిరిలో మార్చిలో యువజనోత్సవాలు

మంగళగిరి, జనవరి 18

మంగళగిరి పట్టణ యువజన సంఘ సమావేశం జరిగింది.

కార్యదర్శి శ్రీ గోలి హనుమంతరావు సంఘకార్యకలాపాలు వివరించారు.

యువజన సంఘ కార్యకర్త కీ॥ శే॥ గొట్టిపాటి హనుమంతరావు ప్రధమ స్మారకార్థం యువజనోత్సవాలు మంగళగిరిలో మార్చి నెల రెండు మూడు వారాలలో జరపాలని సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు నిర్వహించాలని నిర్ణయించారు. (వి.వి.)

ప్రధాని శాస్త్రి మృతికి సంతాప సభలు

ఏలూరు, జనవరి 18

ఏలూరు యంగ్ మెన్స్ సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వారు వైశ్య యువజనసంఘ భవనములో 16 వ తేదీన శ్రీ పెండా వెంకటరత్నం అధ్యక్షతను సమావేశమై శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సమావేశములో శాసనసభ్యులు శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు మాట్లాడుతూ గత 19 మాసాలలోనూ శ్రీ శాస్త్రి దేశానికి చేసిన సేవను కొనియాడారు. తదుపరి శ్రీయుతులు శ్రీ కొండయిపి శ్రీరామచంద్రమూర్తి, వెల్లేరు నారాయణరావు, మాలే వెంకట నారాయణ అయ్యర్. అప్పారావు గుప్త అసోసియేషన్ కార్యదర్శి మద్దుల మాణిక్యాలరావు ప్రభృతులు మాట్లాడారు.

• • •

కృష్ణాజిల్లా విస్సన్నపేటలో జనవరి 14 న శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారికి జోహారులర్పించుటానికి బహిరంగసభ జరిగింది. సభకు 500 మంది వచ్చారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బాల భాస్కరరావు మాట్లాడారు.

• • •

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం తాలూకాలో 11 వ తేదీన ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి మరణవార్త తెలియగానే అమలాపురం, ముమ్మిడివరంలలో దుకాణములన్నీ మూసివేశారు. మధ్యాహ్నం అమలాపురం గాంధీ విగ్రహమువద్ద శాసనసభ్యులు శ్రీ నడింపల్లి రామభద్రరాజుగారి అధ్యక్షతను అఖిలపక్ష సంతాపసభ జరిగినది. సభలో మాజీ శాసనసభ్యులు శ్రీ వాడ్రేవు జగ్గరాజు, తాలూకా యువజనసంఘ అధ్యక్షులు, కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎ. వి. యస్. సుబ్రహ్మణ్యం (అడ్వకేట్) జనసంఘ నాయకులు శ్రీ వారణాసి సూర్యనారాయణ (అడ్వకేట్) ఆర్. డి. ఓ. శ్రీ ఐ. వెంకటేశ్వరరావు, సబ్ జడ్జి జె ఫే పతాజీ తమ్మేశ్వరరావు ప్రభృతులు మాట్లాడారు.

• • •

11.1.66 తేదీ రాత్రి అమలాపురం తాలూకా బాణీరంక గ్రామములో శ్రీ నిటల రామకృష్ణమూర్తిగారి అధ్యక్షతను సంతాప బహిరంగసభ జరిగినది. శ్రీ నిట్టల కృష్ణమ్మ రావుగారు వ్రాసిన గేయాలను కుమారి మణి, కామేశ్వరి, కృష్ణమ్మరావుగార్లు పాడినారు. తరువాత స్థానిక శాసనసభ్యులు శ్రీ పళ్ళ వెంకటరావు, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి శ్రీ కొండలరావు, పునుబూరి వెంకటేశ్వర్లు (గ్రామోద్యోగ సంఘ నాయకులు) బాణీరంక గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ సాన బోయిన సుబ్బారావు గార్లు మాట్లాడారు.

• • •

ఇ.శా ఈ క్రింది సంస్థలచే, వ్యక్తులచే సంతాపప్రకటన జరిగింది.

చిల్డ్రన్స్ మాంటిసోరీ స్కూలు, విజయవాడ. వేలూరు పంచాయతీ, బ్రాహ్మణపూడి విజయ భారతి యువజన సంఘం.

లలితకళాసమితి (చిలకలూరిపేట), ఆరోసి గోశిపేట కమ్యూనిస్టులు మిర్యాలగూడ సంతాపసభ, వేటపాలెం సంతాపసభ, చిలకలూరిపేట సంతాపసభ, విజయవాడ ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు; విజయపురి నాగార్జున సాంస్కృతిక, సాహిత్యసమితి. పిడుగురాళ్ళ మాధవీనిలయం. విజయవాడ రాఘవనాయుడుశేషు కళాశాల, విజయవాడ మోటారుమర్చంట్సు, విజయవాడ బార్ అసోసియేషన్, ప్రదేశ్ టీచర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ వి. శ్రీరామమూర్తి. హైదరాబాద్ జిల్లా ఖాదీగ్రామపరిశ్రమలబోర్డు ఉద్యోగులసంఘ

బాల్ బాడ్ మెంటన్

భట్టిప్రోలు, జనవరి 15

భట్టిప్రోలులో శ్రీ మానేపల్లివారి చెరువు కట్టమీద జరిగిన గుంటూరు జిల్లా బాల్ బాడ్ మెంటన్ పోటీలు 11 వ తేదీ సాయంత్రముతో ముగిసెను. పోటీ ఫలితాలు: ఫెర్ఫ్ విన్నర్సుగా బహుమతిపొందినవారు భట్టిప్రోలు (ఫ్రెండ్సు యూనియన్) పి. సత్యనారాయణ, (ప్రట్టు) కొత్తా శ్రీరామచంద్రమూర్తి, కొనలా సుబ్బారావు, బేక్స్ జి. సి. సుబ్బారావు, పి. రామమోహనరావు.

రన్నర్స్: అక్కోల సుబ్బారావు టీము (తెనాలి) డబుల్స్ విన్నర్స్ - అక్కోల సుబ్బారావు (తెనాలి) రన్నర్స్ ఫ్రెండ్స్ యూనియన (భట్టిప్రోలు).

డా॥ జి. టి. రంగధామ్యలుగారు బహుమతి ప్రదానం చేశారు.

సంక్షిప్త వార్తలు

రాజమండ్రి మెయిన్ రోడ్డులోని పీనన్స్ అనే బట్టలకొట్టులో మొన్నరాత్రి వెంటిలేటర్ కిటికీ పూడలను తొలగించి కొట్టులో ప్రవేశించి సుమారు 23,200/- విలువగల బట్టలు (ఇందులో రు 300 రొక్కం, ఒక రిస్టువాచి కూడా చేరియున్నాయి) ఎవరో దొంగతనం చేశారు. నేర పరిశోధనకు స్థానిక పోలీసు శాఖ కుక్కలను తెప్పించారు.

స్థానిక డి. ఎస్. పి. శ్రీ సి. వీరన్న, సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీ జె. మోహనరావు, సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. ఐ. శ్రీ ఎస్. హనుమేన్ గార్లు దర్యాప్తు చేస్తున్నారు.

• • •

కృష్ణాజిల్లా దివితాలూకాలోని పల్లపల్లి సబ్ దస్తావేజు లేఖకుల సంఘానికి శ్రీ చిరువోలు వెంకటపనాతిరావుగారు అధ్యక్షులుగా కార్యవర్గం ఎన్నికయింది.

• • •

"పంచాయతీరాజ్" పత్రికా సంపాదకులు, శ్రీ చిర్రావూరి నాగభూషణావధాని గారికి గన్నవరం తాలూకా కృష్ణాపురంలో ఉమ్మడి పంచాయతీ సమితి పరిధిలోని గ్రామపంచాయతీల ఉద్యోగులవారి 53 వ జన్మదినోత్సవ సందర్భంగా జనవరి 2 న ఘనంగా సన్మానించారు. సన్మానసభకు కృష్ణాపురం పంచాయతీ సర్పంచ్ శ్రీ కోనకుల బాపు అధ్యక్షత వహించారు. వారికి పంచాయతీల [illegible] సన్మానపత్రం సమర్పించారు.



లేఖలు

తెలంగాణా ఇనాం రద్దు చట్టం, న్యాయం కల్గజేయాలి

మహాశయా,

1954-55 లో హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వం ఇనాముల రద్దు బిల్లును ప్యాసు చేసింది, అది రాష్ట్రపతి ఆమోద ముద్ర పొంది వెంటనే అమలులోకి వచ్చింది, దాని వల ఇనాము భూములపై కిస్తుఇనాముదారు వసూలు చేసుకొని, వసూలు అయిన దానిలో 15% ప్రభుత్వానికి చెల్లిస్తూ అనాదిగా అనుభవించే ఇనాము రకం (శి.ప) ప్రభుత్వమే వసూలు చేయుచూ 'దస్తగిర్దా' గా లేక 'అనామతు'గా తహశీలు ఆఫీసులలో దాఖలు చేస్తూ వున్నారు.

1956 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడుటతో ఇటీ ఇనాంరద్దు చట్టానికి ఎట్టి మార్పు తయారు చేయనందున చట్టం అమలు జరుపుకానే, పట్టాహక్కులకు సంబంధించిన, నష్టపరిహారాలకు సంబంధించిన వ్యవహారాలు దాన్ని క్రింద జరపేయుట జరిగింది. రైతాంగానికి ఇనాందార్లకు ఎటువంటి పరిహారం అందలేదు. ఖజానాలో డబ్బు ఖజానాలోనే వుంది. రైతులకు పట్టాలు చేయబడలేదు. దీనివల్ల వ్యక్తులపేర వున్న ఇనాము భూములవల్ల ఎట్టి ప్రయోజనం గలగడం లేదు. భూములు రైతుల స్వాధీనంలో వున్నాయి.

ఇనాందార్ల చేతిలో మిగిలింది ఏమియు లేదు.

శిస్తు ప్రభుత్వం ఆధీనంలోను భూములు రైతుల స్వాధీనంలో వుండటవలె రెంటికీ చెడ్డ రేవడిగా బైరాయితీ ఇనాందార్లు ఇక్కట్ల పాలవుతున్నారు.

1964 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరిగి సవరణచట్టం అనే దానిని ప్యాసుచేసింది. ఈ చట్టంవల్ల లోగడ ఏ కొద్ది హక్కులున్నా ఆ హక్కులుకూడా లేకుండాపోయి అనవసరంగా కోర్టులపాలు కావలసి వస్తుంది. ఇట్టి బిల్లు ప్రస్తుతం తెలంగాణా ప్రాంతీయ కమిటీ పరిశీలనలో వుంది.

దాదాపు దశాబ్దం పైగా నానుతున్న ఇనాం రద్దు బిలులవల్ల తెలంగాణాలోవున్న ఇనాందారు (బైరాయితీ) అనేక అవస్థలపాలు ఇప్పటికే అయ్యారు.

కాబట్టి తెలంగాణా ప్రాంతీయ కమిటీ నేటివరకు తెలంగాణాలోనున్న పేద ఇనాముల స్వభావం. అనుభవం మొదలగు విషయాలపై కూలంకషంగా పరిశీలన జరిపి తెలంగాణాలోనున్న బైరాయితీ యినాందార్ల పేర నున్న ఇనాం భూములపై పట్టాలిచ్చి, అనుభవములో వున్న భూములకు రైతులకు హైదరాబాద్ చట్టం యాక్టు ప్రకారం నష్టపరిహారం ఇనాందారులకు యిప్పించాలి. అదే సందర్భములో ఇంతవరకు అనామతుగా దాఖలు చేసుకొన్న ఇనాము భూముల రకం ఇనాందార్లకు ఇప్పించుట న్యాయం ధర్మం.

తెలంగాణాలో శేతుసింధీ (మోఖాముల) ఇనాంలకు పట్టాలిచ్చి, తక్కిన సర్వీసు ఇనాందార్లకు పట్టా యివ్వనిరాకరించుట న్యాయం కాదు. కాబట్టి తెలంగాణాలోనున్న అన్ని రకాల యినాముదారులకు పట్టాదార్లుగా ప్రకటించాలని కోరుతున్నాను.

సూరావఝుల జానకిరామయ్య, మధిర.

సమితులు — రోడ్లు

మహాశయా!

సమితులు ఏర్పడిన తరువాత గ్రామాలలో రోడ్ల సౌకర్యము పెరిగి ప్రజలకు సుఖవంతమైన రవాణా సౌకర్యములు ఏర్పడునని ప్రభుత్వాధినేతలు తలచారు. ప్రతి సమితికి రోడ్ల అభివృద్ధికై అనేకవేల రూపాయలు కేటాయించారు. అయితే ప్రభుత్వ ఊహలు కాగితములమీద బాగుగానే యున్నవి. కాని పూర్వంకన్నా రోడ్లే బాగున్నవని యీవాళ ప్రజానీకము ఏక కంఠంతో చెప్పుతున్నారు. ఎందుకంటే ప్రస్తుతం మన సమితులలో కొత్తగా వేస్తున్న రోడ్ల పరిస్థితిని చూడండి. గ్రూపుహోదా కట్టుకోవడానికి ఆయా ప్రాంతములోగల కొందరు నాయకులు మన సమితి ప్రెసిడెంటులు తమ అధికారములు వాడుకుని ఆ రోడ్ల కంట్రాక్టు వారికిచ్చినారు. ఆ నాయకులు 100 రూపాయల పనికి 40 రూపాయల పనియైనా చేయక తక్కినదంతయును గుటకాయస్వాహా చేశారు. అధికారులవల్ల మాటవచ్చునేమో భయముతో ఒకటిరెండు ప్రజలకు ద్రోహము చేస్తున్నామని మరొకటిరెండు బొంకడమేకాక రోడ్లు బాగున్నవని కంట్రాక్టర్లకు బిల్లులు డ్రా చేశారు. బిల్లు డ్రాకాకుండానే ఈరోడ్డు తిరిగి పూర్వస్థితికి వస్తుంది. ఏమని అడిగే నాథుడే ఉండడు. ప్రజాధనము ఈ విధంగా దుర్వినియోగంఅవుతున్నదనేవిషయాన్ని ఆలకించే వారిని ఆ దగాకోరులను దానికి అనేకపంది ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వము వారు ఇప్పటిలో పని అయిన తరువాత వెంటనే డబ్బును కంట్రాక్టుదారునికి ఇచ్చివేయకుండా ఆ రోడ్డు ఒక వర్షాకాలము దాటిన తరువాత అప్పుడు ఆ రోడ్డు పరిస్థితిచూసి అప్పుడు కంట్రాక్టుదారునికి తక్కిన సొమ్ము ఇచ్చిన చాలాబాగుండును. కంట్రాక్టర్లచేసే మోసములను అదియే తగిన మార్గము, 100 యూనిట్లు వేయవలసినచోటును 70 యూనిట్లు పెట్టి, యూనిట్లపై ఇసుకపోసి ఏదో విధంగా కప్పించి, రోడ్డుపై అధికారి వద్ద తమకొర్పును డ్రాచేసుకొన్నట్లపటను గణించిన రెండుమూడు సంవత్సరములలో జరిగినవి, 1965 - 66 సంవత్సరములలో సెప్టెంబరు నెలలో ఎన్నో వేల ఖర్చు పెట్టి ఇసుకవేసిన రోడ్లు మన దిసెంబరునెల నాటికి యిప్పుడు చూస్తామంటే ఇసుక కనపడడము లేదంటే మన సమితులలో రోడ్ల పరిస్థితిని బాగా తెలుసుకోగలరు. గవర్నమెంటువారు, 65 జనవరి నుంచి 1966 జనవరి నెలలవరకు వేయించిన రోడ్లను తగినవారిచేత పరిశీలింపచేసి ఆ రోడ్ల పరిస్థితిమూలి వెంటనే ఆ యా కంట్రాక్టర్లను ముమ్మందు ప్రభుత్వ కంట్రాక్టులు ఈయకుండా చేసిన చాలాబాగుండును, లేకపోతే ఈ ఆంధ్రదేశములోని సమితుల రూపాయల ఖర్చు అయిన రోడ్ల పరిస్థితి అధ్వాన్నమే. కొంది సంవత్సరములలో ఉండును. ఎప్పుడో 6 సంవత్సరముల క్రిందటవేసి తిరిగి ఇప్పటి వరకూ ఆ రోడ్ల పరిస్థితి గమనించకుండా కొన్ని రోడ్లు ఉన్నాయి. ఉదాహరణకు అమలాపురం, తాలూకా ముమ్మిడివరం సమితి పరిధిలో ఐలెండు పోలవరం టు.-వెదుర్లంక వయా కొత్తపల్లి. పాత ఇంజరం రహదారి పరిస్థితి చూస్తే దాని ఆ ఆ రోడ్ల వర్షాకాలములో మనుష్యులుకూడ నడవలేదు. వ్యవసాయరంగంలో ముందడుగు వేస్తున్న ఈ ప్రాంతంలో రోడ్ల పరిస్థితి బాగుండకపోవుటచేత ధాన్యమును మిల్లులకు తరలిస్తున్న రైతాంగము అనేక బాధలు పడుచున్నారు. కేశనకుర్రు-టు-పోలవరం రోడ్ల మీద రెండుమూడు నెలల క్రిందట ఇసుక పరిచారు. కాని సదరు ఆ రోడ్డుపైన ఇసుక పోసినదానికంటే ఎవరూ నమ్మరు. ఇలా ఇటువంటి విషయాలు ఎన్నో ఉన్నాయి. రోడ్ల పరిస్థితి అధ్వాన్నముగా యుండి వర్షాకాలంలో పండిన ధాన్యము ఇక్కడుగాని, మిల్లులకు గాని తోలలేక సతమతమవుతున్న రైతులు ప్రజా పీకం తరపునకోరుతునేదేమిటంటే, ఈరోడ్లను విరామముగా వేయవలసినదిగా. డబ్బును దిగమింగి తాత్కాలికముగా రోడ్లను చూపు కల్పిస్తున్న ఈ కంట్రాక్టర్ల ప్రజాద్రోహము ను వెంటనే ప్రభుత్వము గుర్తించాలి, ప్రజోపకారమైన ఈ రోడ్లను ఈ దుస్థితి కలిగించు చున్న ఈ కంట్రాక్టర్లను వెంటనే ముందు తమ కంట్రాక్టులను వారికీయకుండా జాగ్రత్త పడాలి. అధ్వాన్నస్థితిలోయున్న రోడ్లను వెంటనేబాగుచేయాలి వ్యవసాయ రంగంలో ముందడుగువేస్తున్న ఈ ఆంధ్రదేశంలో ముఖ్యంగా తూర్పుగోదావరిజిల్లా అమలాపురం తాలూకా ముమ్మిడివరం సమితిలో రోడ్ల సౌకర్యములు అధికముగా ఏర్పరచాలి.

ఇట్లు,
భూపతిరాజు అమృతరామరాజు
ముమ్మిడివరం పంచాయతీ సమితి సభ్యులు,
ఐలెండు పోలవరం.

పశ్చిమగోదావరిజిల్లా ప్రెస్ ఎక్రిడిషన్ కమిటీలు

మహాశయా,

జిల్లాలో ప్రభుత్వం ఏర్పరిచిన ప్రెస్ ఎక్రిడిషను సంఘాల కార్యకలాపాలు, కనీసం ఆయా జిల్లాలోని కమిటీ సభ్యులకేగాక మిగిలిన పత్రికా రచయితలకు కూడా తెలియుటలేదు. ఉదాహరణకు పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రెస్ ఎక్రిడిషను కమిటీ ద్వారా పత్రికా రచయితలకు లభించే వివిధసౌకర్యాల పర్యటన కార్యక్రమములువంటి సౌకర్యాలు ఏలూరు జిల్లా హెడ్ క్వార్టర్సులోని వారికే లభిస్తున్నాయి. కాని జిల్లాలోని మిగిలిన ప్రాంతాలలోని పత్రికా రచయితలతో సమాచార సంబంధాలు గాని, జిల్లా పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరుగాని ఎట్టి సంబంధాలను పెంపొందించుకొనడం లేదు. ఇటీవల పశ్చిమగోదావరిజిల్లా ప్రెస్ఎక్రిడిషను కమిటీ సమావేశంలో జిల్లా హెడ్ క్వార్టర్సు ఏలూరులోని పత్రికా సంపాదకులకు ప్రెస్ ఎక్రిడిషను కోడుల వివ్వడానికి తీర్మానించింది. ఇకనుండైనా ప్రెస్ ఎక్రిడిషను కమిటీ కార్యకలాపాలు సౌకర్యాలు ఇలా హెడ్ క్వార్టర్సు వారికే పరిమితం చేయకుండా జిల్లాలోని పత్రికా రచయితలందరకు ఆ సౌకర్యాలు కలిగించడం అవసరమని మనవి చేస్తున్నాను.

ఇట్లు,
టి. వి. రత్నమ్,
నిడదవోలు.

ఎరువుల సరఫరాలో ఆలస్యం జరుగరాదు

మహాశయా,

అధికంగా పంటలు పండించమని ప్రభుత్వం రైతులకు చెప్తున్నది. సలహాలు ఇవ్వడం మినహా ఆచరణలో పంటలు అధికంగా పండించుటకు తగిన క్రియా శీలత కనరావటలేదు.

దాళవా పాట్ల సీజను సమీపించింది. నారు మళ్ళు యాతకు వచ్చాయి. నారుమళ్ళకుగాని దాళవా నాటుకుగాని ఎరువులు, క్రిమిసంహారక మందులు ఇంతవరకు రైతులకు అందలేదు. దాళవాపంట కొద్దిమాసాల పంట. కాబట్టి రైతులు ముందుగానే దమ్ములోనే ఎరువులువేసే పైరును పెంచుతారు. అందు వల్ల ప్రభుత్వం ముందే ఎరువులను ఇవ్వందేమో నని ఎరువులను ఇంకా ఆలస్యం అనిస్తే గరాసుల వాళ్ళు పునస్కరించుకొని సకాలంలో ఎరువులు అందవేమోనని భయంతో ఇప్పుడే కప్పుడే నాను మార్కెట్టులో ఎరువులు కొనుగోలు చేయుటకు ప్రయత్నించుచున్నారు.

తైచుంగ్ నేటివ్ సాగుచేయుటకు సంసిద్ధులగు ఇంతవరకు ఎరువులు అందలేదు. క్రిమిసంహారక మందులు అందలేదు. నారుమళ్ళలో వేయవలసిన ఎరువులను బ్లాక్ మార్కెట్టులో కొనవలసి వేశాయి. తైచుంగ్ నేటివ్ సాగు పైరు పెంపకం ఎరువులపైన. క్రిమిసంహారక మందులపైననే ఎక్కువ ఆధారం. మామూలు దాళవా పైరుకూడా తక్కువ వ్యవసాయ సాధన సంపత్తిపై కంటే ఎరువుల ఆధారంతోనూ క్రిమి నివారణ మందుల వాడకంతోనే ఎక్కువగా పెంచుటకు వీలని ప్రత్యేకంగా తెలుపుచున్నాను. తైచుంగ్ నేటివ్ పైరునకు మాత్రమే కాక దాళవా సాగుకుండ ఎక్కువ ఎరువులు వేయాలి. తదుపరి పసుపి.చి మించిపోతే రైతులు ఎరువులతో ఏళ్ల బడుగువుండే అధికవ దిగుబడి ఇప్పటివరకు చేసినకృషి ఫలితం వృధాకాదా? ఇట్లు,

యలమంచిలి భాస్కరరావు,
ఆర్గనైజర్, ఆంధ్రప్రదేశ్ [illegible]
విజయవాడ.

సోవియట్ క్రాస్నడార్ ప్రాంతంలో వరిసాగు

సోవియట్ క్రాస్నడార్ ప్రాంతంలో వరిపంటకు ఎంతో ఎదగడానికి చాలా మంచి అవకాశాలున్నాయి. అక్కడి వాతావరణం వెచ్చగా వుంటుంది. కావలసినంత నీరుంది. భూమి సారవంతమైనది. బోలెడు శ్రమపడే శ్రామికులున్నారు. వీటన్నిటిమూలంగా అక్కడ వరి సాగు చేయడానికి హెక్టారు ఒక్కింటికయ్యే ఖర్చు ఎక్కువ వుండదు. అంతేగాక పెట్టిన పెట్టుబడికూడా త్వరగా చేతికి వచ్చేస్తుంది.

గత కొంది సంవత్సరాలలోనూ క్రాస్నడార్ ప్రాంతంలో 33 వేల హెక్టారుల భూమిలో రెండు వరిసాగుకై కాలువలు నెలకొల్ప

ఎస్. ఒగుర్ త్సోవ్

(క్రాస్నడార్ ప్రాంత వ్యవసాయ, నీటిపారుదలశాఖ అధిపతి)

బడాయి వారికి కావలసిన వాడు స్థానిక సమిష్టి వ్యవసాయక్షేత్రాలలోనే పెంచబడింది. ఈ ప్రాంతంలో జరుగుతున్న వరి సాగులో ఒక ముఖ్య విషయం ఏమిటంటే, ఇతర పంటలకు ఎక్కువపనికిరాని భూమినే అందుకు వినియోగించడం.

ఈ ప్రాంతంలో 1951-62 సంవత్సరాల మధ్య 36,200 హెక్టారుల భూమిలో వరి పండించబడింది. 155,500 టన్నులు పండింది.

ప్రస్తుతం మరొక 46 వేల హెక్టారుల భూమిలో వరిసాగు జరుగుతోంది. యకరానికి 33.1 సెంట్నర్ల ధాన్యం పండిందానికి పథకం వేయబడింది. ఇక్కడ జరిగే వరి వ్యవసాయంలో 95 నుండి 97 శాతం పని యంత్రాల చేతనే జరుపబడుతోంది.

ఈ ప్రాంతంలో 270,000 హెక్టారుల భూమిలో వరిపంట పండించడానికి అవకాశాలున్నాయి. దానిలో 160,000 హెక్టారుల భూమిని 1971 నాటికి సాగులోకి తీసుకురావచ్చు.

వరి చేలలో పెరిగే కలుపు మొక్కలను నిర్మూలించడానికి "స్టామ్-ఎఫ్.34" అనే మందు ఇటీవలనే కనిపెట్టబడింది. ఈ మందును ఉపయోగించడం మూలంగా పని వాడకాన్ని బాగావరకు తగ్గించవచ్చునని క్రిందటి సంవత్సరపు అనుభవం తెల్పింది. మామూలుగా ఎత్తుల జల్లడానికి.

(మిగతా 3 వ పేజీ)

పశ్చిమ గోదావరి జిల్లా స్వర్ణకార సంఘ ఆరోపణలు

మహాశయా!

డిసెంబరు 30 వ తేదీన విశాలాంధ్రలో ప్రకటించిన పశ్చిమ గోదావరి జిల్లా స్వర్ణకార సంఘ తీర్మానమును అసత్య ఆరోపణగా తెలియజేస్తున్నాను. డిసెంబరు 7 వ తారీఖున విశాలాంధ్రలో అఖిలభారత స్వర్ణకార సమ్మేళన్, ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. వీరాచారి పునరావాస భృతిగురించి, సహకార పరిశ్రమలగూర్చి ఉన్నవిసందారని దానిపై అడిషనల్ డైరెక్టర్ శ్రీ కె. చక్రవర్తి స్వర్ణకారులు స్థాపించుకొను పరిశ్రమలకు తమ సహాయము అందించుటకు కృషి చేయగలనని ప్రసంగించినట్లు ప్రకటించబడిన ప్రకటనను చూసి నేను డిసెంబరు 18 విశాలాంధ్రలో లేఖను ప్రకటించాను.

నిజముగా పెనుగొండ సభలో శ్రీ ఎస్. వీరాచారి సహకార సంఘములను వ్యతిరేకించినదో, వ్యతిరేకిస్తున్నట్టు ఎందుకు ప్రకటించలేదు? నిజముగా వారు సహకార సంఘములను వ్యతిరేకించేవారైతే ఆనాటి సభలో అడిషనల్ డైరెక్టరు శ్రీ కె. చక్రవర్తి స్వర్ణకారులు స్థాపించుకొను సహకార పరిశ్రమలకై కృషి చేయగలనని ఎందుకు ప్రసంగించినటు? ఒక ప్రక్క సహకార పరిశ్రమలను వ్యతిరేకిస్తూ అడిషనల్ డైరెక్టర్ శ్రీ కె. చక్రవర్తిగారిని ఎందుకు ఆహ్వానించినట్లు?

డిసెంబరు 18 వ తేదీ విశాలాంధ్రలో ప్రకటించిన లేఖలో వృత్తియో? పునరావాసమో? ఏదో యొక నిర్ణయము చేసుకోవాలని అంటున్న ప్రభుత్వ ప్రకటనను ఉదహరించాను. ఈ విషయమై పెనుగొండలో జరిగిన సమావేశములోగాని, తెనాలి సభలోగాని ఎట్టి నిర్దిష్ట నిర్ణయం చేసి ఉండలేదు. ఇంతవరకు ఆ విషయముపై రాష్ట్ర స్వర్ణకార సంఘము, కనీసం కార్యవర్గ సమావేశమునైనను జరిపి ఏటి నిర్దిష్ట నిర్ణయము చేసియుండలేదు స్వర్ణకారుల ప్రభుత్వయిచ్చు 300 రూపాయలు తక్కువగా తీసుకోవద్దని శ్రీ ఎస్. వీరాచారి వ్యక్తిగతంగా సూచించారేగాని రాష్ట్ర స్వర్ణకార సంఘము తీర్మానించి యుండలేదు. విధిముగా అట్లు తీర్మానించినను పత్రికా ప్రకటన చేయుటలేదు, జిల్లా సంఘమునకు ఆ తీర్మానమును అమలుపరచవలసినదిగా ఆదేశించనూ లేదు. ఈ రీతిగాయున్న శ్రీ ఎస్. వీరాచారి గారి అవకతవక కార్యక్రమములను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

పై యదార్థ విషయాలను పరిశీలించి పశ్చిమ గోదావరి జిల్లా స్వర్ణకార సంఘము 30-12-65 న విశాలాంధ్రలో ప్రకటించిన ఆరోపణలను నేను నిరాకరిస్తున్నాను.

ఇప్పటికైనా ప్రదేశ్ ముఖ్యనాయకులు స్వర్ణకారుల స్వర్ణకార ప్రతినిధులను కలసి, స్వర్ణకారుల అభిప్రాయములు తెలుసుకొనుటకై 31.3.66 తేదీవరకు ప్రభుత్వము పొడిగించిన గడువులోపున రాష్ట్ర స్వర్ణకార సంఘ సర్వసభ్య సమావేశము జరిపి, స్వర్ణకారుల సమస్యలను గూర్చి సవివరముగా చర్చించి నిర్దిష్టమైన ఒక నిర్ణయము చేయాలని కోరుచున్నాను.

ఇట్లు,
బుర్లోజు విజయప్రసాద్
కాకినాడ, స్వర్ణకారుడు.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఓటింగ్‌లో పాల్గొన్న సభ్యుల వివరాలు

రాష్ట్రం	లోక్‌సభ (రాకెట్‌లో వంట్లు మొత్తం)	రాజ్యసభ (రాకెట్‌లో వంట, మొత్తం)
ఉత్తర ప్రదేశ్	60 (60)	24 (24)
పశ్చిమ బెంగాల్	22 (22)	10 (12)
కాశ్మీరు	6 (6)	4 (4)
ఢిల్లీ	5 (5)	3 (3)
హిమాచల్ ప్రదేశ్	4 (4)	2 (2)
మణిపూర్	1 (2)	0 (1)
నాగాలాండ్	1 (1)	1 (1)
లక్కదీవులు	0 (1)	— —
గోవా	1 (1)	— —
నేఫా	1 (1)	— —
పుదుచ్చేరి	1 (1)	1 (1)
ఒరిస్సా	12 (13)	5 (7)
పంజాబ్	13 (13)	7 (8)
రాజస్థాన్	14 (14)	8 (8)
మద్రాసు	29 (31)	10 (13)
మహారాష్ట్ర	40 (43)	15 (15)
మైసూరు	24 (24)	15 (15)
ఆంధ్ర	31 (33)	14 (14)
అస్సాం	9 (9)	6 (7)
బీహారు	41 (42)	16 (16)
గుజరాత్	16 (16)	10 (10)
కేరళ	6 (6)	3 (4)
మధ్య ప్రదేశ్	26 (26)	11 (11)
త్రిపుర	— —	1 (1)
నామినేటెడ్	— —	2 (4)
మొత్తం	363 (375)	163 (176)

ఇందిరాగాంధి జీవిత విశేషాలు

న్యూఢిల్లీ, జనవరి 19

భారత రిపబ్లిక్ ప్రధాని పదవి స్వీకరిస్తున్న తొలి మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ. ఆసియా ఖండంలో మహిళకు ప్రధాని పదవి లభించిన గౌరవం, ఇంతవరకు సింహళం, ఇజ్రాయిల్ దేశాలకు మాత్రమే దక్కింది. సోవియట్ యూనియన్‌కు చెందిన ఉక్రెయిన్ రిపబ్లిక్ అధ్యక్షస్థానంలో కూడా ఒక మహిళ వున్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నాయకురాలుగాను, మొట్టమొదటి భారత ప్రధాన మంత్రిణిగాను ఎన్నికైన శ్రీమతి ఇందిరాగాంధీని భారతదేశంలో ఎరగనివారులేరు. ఆమెకు అమూల్యమైన రాజకీయ పారనత్వం ఉంది.

జవహర్‌లాల్ నెహ్రూ ఏకైక పుత్రిక శ్రీమతి ఇందిరాగాంధీ భారత స్వాతంత్ర్య పోరాటంలో పాలు పంచుకొన్నారు. అలాగే నూతన భారత నిర్మాణంలో కూడా కృషి చేశారు.

రాజకీయ జీవితం

ఇందిర పసితనంనుండే రాజకీయాల్లో శ్రద్ధ కనబరచారు. జవహర్‌లాల్ నెహ్రూ కారాగారంనుండి ఇందిరాగాంధీకి అనేక లేఖలు వ్రాశారు. తరువాత ఆ లేఖలే ప్రపంచచరిత్రగన్న 'ప్రపంచదర్శనం' గ్రంథ రూపం దాల్చింది.

తన 21వ యేటనే భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఇందిర క్రియాశీలమైన పాత్ర తీసుకున్నారు. ఆమె సుమారు 13 నెలలు కారాగారవాసశిక్ష అనుభవించారు. ఆమె తన తండ్రి చాటున, ఆయన సుగుణాలను, ధైర్య సాహసాలను అలవరచుకున్నారు. కాంగ్రెసు కింద క్రింద యువజన, మహిళా సంస్థల నిర్మాణంలో ప్రత్యేక పాత్ర నిర్వహించారు.

అంకితభావం వరకు మృదు భాషిణిగా వుంటూ వచ్చిన ఇందిర, గత దశాబ్దం నుండి ప్రత్యేక వ్యక్తిత్వాన్ని సంతరించుకున్నారు. కాంగ్రెసు కార్యక్రమాల్లో ఉన్నతపదవులు అధిష్ఠించారు. అనేక ముఖ్య రాజకీయ నిర్ణయాలో ఆమె తోడ్పడ్డారు. రాష్ట్ర గవర్నర్లను, పార్లమెంటుకు అభ్యర్థులను నియమించడంలోను, కాంగ్రెసు సంస్థను పటిష్ఠపరచడంలోను సహాయపడ్డారు. 1955 లో కాంగ్రెసు కార్యవర్గానికి సభ్యురాలుగా ఎన్ని

(మిగతా 6 వ కాలం)

నియంతృత్వ ప్రమాదమట

మితవాదుల పొలికేకలు

న్యూఢిల్లీ, జనవరి 19

దేశంలో నియంతృత్వానికి దారితీసే రోజులు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నాయకత్వ ఎన్నిక విషయంలో వ్యక్తమవుతున్నదని పేర్కొంటూ ప్రతిపక్షాలలోని పచ్చి మితవాద నాయకులైన శ్రీ ఎ. బి. వాజపాయ్, శ్రీ దయాభాయ్ పటేల్ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి, ఆచార్య కృపలానీ హెచ్. వి. కామత్ ఎన్. సి. ఛటర్జీ, అబ్దుల్

(మిగతా 8 వ కాలంలో)

నగరంలో నేటి సినిమాలు

దుర్గాకళామందిరం:	శ్రీకృష్ణ పాండవీయం
అలంకార్ :	మొనగాళ్ళకు మొనగాడు
రాజకుమారి:	జమీందార్
శ్రీ సరస్వతి:	గుమనామ్
శేష్‌మహల్ :	దస్తుం ఎ హిండ్
శ్రీనివాస:	బందిపోటు
విజయా:	రక్త
ఈశ్వర్:	రక్త సంబంధం
వినోదా:	కథానాయకుడు కథ
మారుతి:	ఆర్జూ
శ్రీ రామా:	[illegible]
జైహింద్ :	అగ్ని పిడుగు
లీలా:	TROBLE IN STORE
వసంత్ :	Taratahi
దుర్గామహల్ (పటమట):	పాండురంగ మహాత్మ్యం

సర్వత్రా హర్షం

(1 వ పేజీ తరువాయి)

తెలిపారు.

ఇందిరాగాంధీ రాజకీయవేత్తగా ప్రజల గౌరవాన్ని చూరగొన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించిన పథంలో దేశాన్ని నడిపించగల వ్యక్తి శ్రీమతి ఇందిరాగాంధీ అని వ్రాసింది.

యుగోస్లావియాలో

ఇందిరాగాంధీ విజయానికి సర్వత్రా హర్షం ప్రకటించబడింది.

మురార్జీ దేశాయిని కన్సర్వేటివ్ అని, ఆయనకు భారత వాణిజ్యవర్గాలలో గణనీయమైన పలుకుబడి కలదని యుగోస్లావియా పత్రికలు వ్యాఖ్యానించాయి.

భారత్‌లో యుగోస్లావియా రాయబారి

పార్లమెంటునాయకురాలుగా శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికైనందుకు అభినందనలు తెలియజేశారు.

భారత దేశానికి యుగోస్లావియా సహకారం సదా వుంటుందని హామీ ఇచ్చారు.

ఐరాస హర్షం

భారతదేశం నెహ్రూ, శాస్త్రి విధానాలను కొనసాగించడానికి దృఢ సంకల్పంతోవుందని ఇందిరాగాంధీ విజయంవల్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలియజేశారు.

ఊథాంట్

ఇందిరాగాంధీ విజయం పొందడానికి ముందుగానే ఊథాంట్ ఆమెకు అభినందనలు తెలియజేశారు.

శ్రీమతి సిరిమావో హర్షం

ప్రపంచంలో మొట్టమొదటి మహిళా ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే, రెండవ మహిళా ప్రధాన మంత్రి ఇందిరాగాంధీని 'విజయం కలుగుగాక' అని అభినందించారు.

శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వం క్రింద భారత దేశం అభివృద్ధి చెందుతుందనీ, భారత-సింహళ దేశాల మధ్య మైత్రి పటిష్ఠమవుతుందనీ ఆశాభావం వ్యక్తంచేశారు.

రాజగోపాలాచారి

ప్రముఖ జాతీయ సమస్యల్లో, మురార్జీ దేశాయిలా కాకుండా, శ్రీమతి ఇందిరాగాంధీ తన తండ్రి పద్ధతులను అంటిపెట్టుకొని, విశాల దృక్పథంతో వ్యవహరించాలనిచెప్పారు.

వావిలాల గోపాలకృష్ణయ్య

ఇందిరాగాంధీనాయకత్వం దేశాన్ని విజయమైన సోషలిజంవైపు, అంతర్జాతీయ శాంతియుత సహజీవనంవైపు తీసుకుపోగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

కాశ్మీర్ హోమ్‌మంత్రి

శ్రీమతి ఇందిరాగాంధి విజయం దేశంలోని ప్రజాస్వామిక శక్తులకు విజయమని కాశ్మీర్ వర్గాలవారు హర్షం వెలిబుచ్చారు. వేలాది టెలిగ్రాములను శ్రీమతి ఇందిరకు పంపుతున్నారు.

కాశ్మీర్ హోమ్‌మంత్రి శ్రీ ధార్ తమ సందేశంలో మహోన్నతమైన భారతదేశ ప్రజాస్వామిక విధానానికి నెహ్రూ వేసిన పునాదులు శ్రీ శాస్త్రి చేసిన కృషి శ్రీమతి గాంధి అభివృద్ధికర నాయకత్వాన మరిన్ని విజయాలు సాధించగలవని అన్నారు. శ్రీమతి గాంధి ఎన్నిక ప్రజాస్వామ్యానికి, అభివృద్ధికర శాంతికి, సోషలిజానికి విజయమని అన్నారు.

శ్రీమతి గాంధి ఎన్నిక జాతీయ సమైక్యతను, లౌకిక విధానాలను బలపరచగలదని హోమ్ మంత్రి శ్రీ గులామ్ రసూల్‌కార్ అన్నారు.

పంజాబు ముఖ్యమంత్రి

ప్రపంచంలోని పెద్ద ప్రజాస్వామిక దేశం ప్రధాన మంత్రిగా ఒక మహిళను ఎన్నుకుంది. ఆమె వెనుక ఎంతో చరిత్ర. [illegible] నెహ్రూ కుటుంబం చేసిన త్యాగాలు. దేశభక్తి వున్నాయని చెప్పారు.

దేశం ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించగల సాహసం శ్రీమతి ఇందిరాగాంధీకి కలదని ఆయన చెప్పారు.

జమ్మూ, కాశ్మీరు ముఖ్యమంత్రి

యావద్భారత ప్రజల కాంక్షలను శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నిక ప్రతిబింబించుతోందని చెప్పారు.

మహావీర్ త్యాగి

కాంగ్రెసు నాయకత్వ పోటీని ప్రజలు తప్పుగా అర్థంచేసుకోరాదనీ కాంగ్రెస్‌లో అభిప్రాయభేదాలు లేవనీ, యావత్తు కాంగ్రెసు ఇందిరాగాంధి వెనుక ఒక్క మనిషిగా నిలబడుతుందని చెప్పారు.

కపూర్‌సింగ్ (స్వ) ఎం. పి.

దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఇందిరాగాంధి గట్టిగా నిలబడి, తెలివిగా కృషి చెయ్యాలని చెప్పారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి

శ్రీమతి ఇందిరాగాంధీ [illegible] నాయకురాలనీ, మరే ఇతరులు అటువంటి [illegible] లేరని ఎన్నిక రుజువు చేసిందనీ చెప్పారు.

శ్రీమతి సుచేతాకృపలానీ

శ్రీమతి ఇందిర విజయం పొందిన యీ రోజు భారత మహిళలు గర్వించదగిన రోజని అన్నారు. దేశం ఎదుర్కొనే అన్ని సమస్యల పరిష్కారంలోను ఇందిరకు పూర్తి సహకారం అర్పించగలమని ఆకాంక్షిస్తున్నానని ఆమె చెప్పారు.

ఎం.ఎస్.ఓ. బ్రాయ్ [ఎం.పి.]

యావత్ప్రపంచంలోను, ప్రత్యేకించి సోవియట్‌యూనియన్‌లోను శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికైనందుకు హర్షం ప్రకటిస్తారని చెప్పారు.

జియానీజైల్‌సింగ్

భారత స్త్రీ జాతికి శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నిక అత్యంత గౌరవప్రదమని చెప్పారు.

సేఠ్ రామ్‌నాథ్

అభ్యుదయ వర్గాలకు శ్రీమతి ఇందిర ఎన్నిక విజయం.

శశిభూషణ్

ఇందిరాగాంధీ ఎన్నికతో యువతరం [illegible], యువకులు దేశసేవ చెయ్యడానికి మంచి అవకాశం ఏర్పడిందని చెప్పారు.

అబ్దుల్ ఖయ్యూం అన్సారీ

ఇందిరాగాంధి ఎన్నిక, జవహర్‌లాల్ నెహ్రూ విధానాలను అనుసరించాలనే భారత దేశ స్థిరనిర్ణయాన్ని తెలియజేస్తుందని చెప్పారు.

యమునాప్రసాద్ మండల్

శ్రీమతి ఇందిరాగాంధీ నేతృత్వాన దేశం ఎంతో శీఘ్రంగా [illegible]

చందూభాయ్ దేశాయి

శ్రీమతి ఇందిరాగాంధీ వివిధ సమస్యలను పరిష్కరించడంలో మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి గార్ల అడుగుజాడల్లో నడుస్తారని చెప్పారు.

అటల్ బిహారీ వాజ్‌పేయ్

శ్రీమతి ఇందిరాగాంధీ పార్లమెంటు పార్టీ నాయకురాలుగాను, ప్రధాన మంత్రిగాను విజయం సాధిస్తారని చెప్పారు.

శ్రీ మర్రి పద్మనాభం గారి మృతి

మదనాపురం, జనవరి 18

శ్రీకాకుళం జిల్లా మదనాపురంలో శ్రీ మర్రి పద్మనాభంగారు జనవరి 14 న మృతి చెందారు. వారి వయస్సు 70 సంవత్సరాలు.

ఆయన 1930 లో జాతీయోద్యమంలో పాల్గొని స్వాతంత్ర్యం ముందు జైల్లో శ్రమ లాటీదెబ్బలు తిన్నారు. తరువాత కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చి కడలూరు క్యాంపు జైల్లో [illegible] చిన్న పిల్లల్ని వదలి జైళ్ళకు వెళ్ళారు. 1952 జనరల్ ఎన్నికల్లో, తర్వాత మధ్యంతరపు ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ తరపున పోటీ చేశారు.

నూటికి 90 మంది అమెరికన్ల శాంతి వాంఛ

న్యూయార్క్ పత్రిక జనవాక్య సేకరణ

న్యూయార్క్, జనవరి 18

అమెరికా జనాభాలో నూటికి 90 మంది వియత్నాంలో శాంతి యేర్పడినట్లు వినాలని [illegible] చెందుతున్నారు. న్యూయార్క్ నుండి వెలువడే గెజిట్ అండ్ డెయిలీ అనే దినపత్రిక ఇటీవల జరిపిన ఒక గేలప్ పోల్‌లో ఈవిషయం నిర్ధారణ అయింది.

ఈ పోటీ ఫలితాన్ని సమీక్షిస్తూ ఆ పత్రిక ఒక సంపాదకీయం రాసింది. అందులో "చరిత్రలో ప్రతి దాడిదారునికి ఎదురయిన లాంటి సమస్యలే, యీనాడు వియత్నాంలో అమెరికాకుకూడా ఎదురవుతున్నవి. ఇది చాలా దారుణమైన, విస్తారమైన యుద్ధం. అమెరికా తనదళాలకు [illegible] తరుణం వచ్చింది.

"వియత్నాం [illegible] మిత్ర దేశాలను ఒకళ్ళనొకళ్ళు చంపుకో [illegible] మనం అంతా కలిసి యీ భూమ్మీద బ్రతకడానికి చోటు కల్పించలేమా? అని ప్రశ్నించారు. ఇది నిజంగా చాలా మౌలికమైన ప్రశ్న, ఇందుకు అమెరికన్ ప్రజలంతా నుముఖమైన సమాధానాన్నేయిస్తున్నారు.

"వియత్నాంలో శాంతిసాధనకోసం మార్గం వెతకాలి అని ఆశావ్యం యేపీకాకుగూడా పత్రి [illegible] యీ సాహసోపేత గాన్ని ముందుకు పెట్టాలి," అని ఆ పత్రిక రాసింది.

ఇందిరా గాంధి ఎన్నిక విశేషాలు

(1 వ పేజీ తరువాయి)

తరో పెద్ద ప్రజాసమూహం పార్లమెంటు భవనం వెలుపల వేచివున్నారు.

రాజ్యసభ సభ్యుల ఓటింగ్ 12.15 గంటలకు పూర్తి అయింది. తరువాత లోక్‌సభ సభ్యులు బ్యాలట్ పత్రాలు ఇవ్వడం ప్రారంభించారు.

ఓటింగ్ మధ్యాహ్నం 1.25 గంటలకు పూర్తి అయింది. వెంటనే ఓట్లు లెక్కింపు ప్రారంభమైంది.

ఎన్నిక ఫలితాలు ప్రకటించగానే శ్రీమతి ఇందిరాగాంధీపార్టీ నాయకత్వస్థానాన్ని అధిష్ఠించారు. [illegible] దీర్ఘ హర్షధ్వానాలు చెలరేగాయి.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ శ్రీమతి గాంధీ పార్టీ నాయకురాలుగా, ప్రధానిగా ఎన్నుకోబడినట్లు ప్రకటించారు.

ఫలితం ప్రకటించగానే శ్రీమతి ఇందిరాగాంధీ తన పార్టీకి, దేశానికి తన శాయశక్తులా సేవ చేస్తానని ప్రకటన చేశారు. పార్టీ సభ్యులందరి తోడ్పాటు సానుభూతి అవగాహనలను అర్థించారు. సభ్యుల అభినందనలను స్వీకరిస్తూ ఆమె హిందీలో ఇలా అన్నారు:

'శ్రీ కామరాజ్, నందాజీ, మొరార్జీ భాయి మిత్రులారా!

నా హృదయం పరిపూర్ణంగా నిండివుంది. ఎలా కృతజ్ఞత తెలపాలో తెలియకుండా ఉంది. కనుక ఈ విధంగా నిలబడి ఇంతగా ఎవరి పాదాల దగ్గర పెరిగానో ఆ మహా నాయకులైన మహాత్మాగాంధీ నా తండ్రి పండిట్‌జీ, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి గార్ల పైపు నా ఆలోచనలు వెడుతున్నాయి.

దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత శ్రీ శాస్త్రి, శ్రీ పండిట్ పంత్‌గారు నేను రాజకీయాలనుండి విరమించ దలచుకున్నప్పటికీ, నేను రాజకీయాలలోకి వచ్చేటట్లు ప్రోత్సహించారు.

ఈ నాయకులు [illegible] నిర్దేశించారు. నేను వారు [illegible] పయనించ దలచుకున్నాను.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి శాంతికోసం తన జీవితాన్ని బలిదానం చేశారు. శాంతి ప్రయోజనాలను సంరక్షించుకోడానికి - అదే సమయంలో దేశాన్ని పటిష్ఠం చేసుకొని రక్షించుకోడానికి మనం కృషిచేయవలసి ఉంది.

నా తండ్రి తనను దేశానికి ప్రధాన సేవకుడుగా ఎంచుకున్నట్లే నేను ఎల్లప్పుడు దేశసేవికగానే పరిగణించుకుంటాను.

అంతేకాక ఈ మహాదేశ ప్రజలకు, పార్టీకి కూడా సేవకురాలిగా ఎంచుకుంటాను.

మహోజ్జ్వల సంప్రదాయాలు చరిత్రకలిగిన ప్రాచీన దేశం మనది. దేశప్రజలలో నిరక్షరాస్యత, వెనుకబడినతనం ఉన్నప్పటికీ ఎప్పుడుఅవసరమైతే అప్పుడు దేశపరిస్థితులకు అనుగుణ్యంగా ప్రవర్తించడం, పరిస్థితుల సవాలును స్వీకరించడం ఏదో గొప్పతనం ఈ దేశంలో ఉంది. తద్వారా మనకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోగలమని నాకు అన్నివిధాల విశ్వాసం ఉంది.

శ్రీ మురార్జీ దేశాయి ఐక్యతకోసం ప్రయత్నంచేశారు. నేను వారిని ప్రత్యేకంగా అభినందించుకున్నాను. రాజకీయాల్లో ఎన్నికలు సాధారణ విషయాలు. ఒకసారి ఎన్నికలు ముగిసిన తరువాత విభేదాలను మరచిపోవాలి. అందులో ముఖ్యంగా దేశం అనేక చిక్కుల్లో ఉన్నప్పుడు ఇది మరీ అవసరం. మీరందరూ నాయందుంచిన విశ్వాసానికి అనుగుణ్యంగా నా బాధ్యతలను నెరవేర్చగలనని భావిస్తున్నాను. మీ అందరికీ మరోసారి నా కృతజ్ఞత"

ఇంగ్లీషులో కొన్ని మాటలు చెప్పటానికి అనుమతించవలసిందిగా కోరుతూ శ్రీమతి ఇందిరాగాంధీ ఇలా అన్నారు:

"నాకు చేసిన ఈ మహోన్నత గౌరవానికి కృతజ్ఞతతో తలవంచుకుంటున్నాను పార్టీకి దేశానికి సేవచేస్తానని ప్రకటిస్తున్నాను.

మనముందు ఎన్నో సమస్యలు, చిక్కులు ఉన్నమాట నిజం. కాని ఆదేసమయంలో ఈ మహా ప్రాచీన దేశం ఎన్నో వనరులు, భౌతికమైన వనరులను అంతర్గత శక్తిని కల్గి ఉంది.

ఈ శక్తి వలనలే శతాబ్దాలుగా మనదేశం అనేక చిక్కులను ఎదుర్కొనడానికి తోడ్పడ్డాయి. భారత ప్రజలలో నేను అచంచల విశ్వాసాన్నికల్గి ఉన్నాను.

సంక్షోభం ఏర్పడిన ప్రతి దశలోను భారతప్రజలు ఐక్యంగా నిలబడి వారిపై కర్తవ్యం నిర్వహించారో దానిని నిర్వర్తించుకుంటూ వచ్చారు. ప్రస్తుత సమస్యలనుకూడా అదే విధంగా మనం పరిష్కరించుకోగలం.

నాకు ఓటు చేసినవారికి, నాకు వ్యతిరేకంగా ఓటు చేసినవారికికూడా నేను అభివందిస్తున్నాను. అందరికీ తోడ్పడతానని హామీ యిస్తున్నాను. మీరందరూ నాకు తోడ్పడి దేశం ముందుకు పోవడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

సమావేశం అనంతరం శ్రీ కామరాజ్ మాట్లాడుతూ నూతన నాయకుని ఎన్నిక విషయం రాష్ట్రపతికి తెలియజేస్తారని ప్రకటించారు.

శ్రీ నందా అభినందనలు

తాత్కాలిక ప్రధాని నందా ప్రధానిగా నాయకత్వపదవికి ఎన్నుకోబడిన శ్రీమతి ఇందిరకు తమ అందరి తరఫున హృదయపూర్వకాభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు (హర్షధ్వానాలు)" ఈ ఎన్నికలో అన్ని విభేదాలు సమసిపోయాయి. నిజంగా ఆమె మనందరికి నాయకురాలు. మనం యావత్తు భవిష్యత్తు గురించి ఆలోచించాలి. కాని ఈ సమయంలో ఒక మహోన్నతవ్యక్తి పేరు భారతభూమిగన్న [illegible] ఆయన [illegible] జవహర్‌లాల్‌నెహ్రూ పేరును మరువలేము (హర్షధ్వానాలు)

ఇవ్వడానికి ముందు [illegible] దీర్ఘకాలం చేసిన [illegible] శక్తి పొందిన వ్యక్తి శ్రీమతి ఇందిరాగాంధీ. [illegible]

జవహర్‌లాల్ ఏ మహోజ్జ్వలమైన ఆదర్శాలకోసం కృషిచేశారో ఆ ఆదర్శాలను అందిపుచ్చుకొని దీక్షతో వాటికోసం ఆమె కృషి చేయగలదు. శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన దేశం భాగ్యం పొందగలదనీ సాంఘిక న్యాయం శాంతి, సుస్థిరత, దేశాల మధ్య శాంతి విస్తరించగలదని అన్నారు.

శ్రీ కామరాజ్

అంతకు ముందు కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ శ్రీమతి ఇందిరా గాంధీకి పార్టీ అందరూ తమ పూర్తి సహకారాన్ని అందించాలని అన్నారు. దేశం నేడు ఆహార ఆర్థిక, సరిహద్దు రక్షణ సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో శ్రీమతి గాంధి నేను గురుతర బాధ్యతలను నిర్వర్తించవలసి ఉందని అన్నారు.

శ్రీ మురార్జీ వాగ్దానం

ఎన్నికలో ఓడిపోయిన శ్రీ మురార్జీ దేశాయి హర్షధ్వానాలమధ్య మాట్లాడుతూ తన అభ్యర్థిత్వానికి, దేశ ప్రయోజనాలకు [illegible] నూతన ప్రధానికి ఏ విధంగా తన సహకారం యిచ్చేదీ అ విధంగా తన పూర్తి సహకారాన్ని యిస్తానని అన్నారు. ఈ పోటీవల్ల సంస్థలో [illegible] వాతావరణం ఏర్పడిందన్నారు.

ఇందిరా గాంధి జీవిత విశేషాలు

(1 వ కాలం తరువాయి)

కయారు. 1959 లో కాంగ్రెసు అధ్యక్షురాలుగా పనిచేశారు

ప్రధాని నెహ్రూ రూపొందించిన లౌకిక ప్రజాస్వామ్యం, సోషలిజం, అలీన విధానాలకు కట్టుబడి, వాటిని తీవ్రంగా బలపరిచారు. సాంఘిక సేవకు అంకితమయ్యారు. మత కలహాలను చల్లార్చడానికి ప్రాణాలకు తెగించి కృషిచేశారు. కష్టకాలంలో ప్రజల నైతిక శక్తిని పెంపొందించడానికి కృషిచేశారు, భారత, పాకిస్తాన్ సరిహద్దులో యుద్ధంగాన సాగుతుండగా, జమ్మూ, కాశ్మీరులో మూడువైపుల పాకిస్తాన్ చొరబాటుదారులు ప్రవేశించిన ప్రమాదకర పరిస్థితిలో, జమ్మూ కాశ్మీరులోను ఇతర సరిహద్దు రాష్ట్రాలలోను పర్యటించిన తొలి కేంద్ర మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీనే.

విదేశపర్యటన

తన తండ్రితోను, వ్యక్తిగతంగాను ఇందిరాగాంధీ ఆసియా, యూరప్, అమెరికా ఆఫ్రికా ఖండాలలో పర్యటించారు. వివిధ దేశాల్లోని అగ్రనాయకులు ఆమెను ఎరుగుదురు. ఆమె పలుసార్లు సోవియట్ యూనియన్ సందర్శించారు. ప్రపంచాన్ని కదిలించివేసిన అక్టోబర్ విప్లవ కాలంలోనే జన్మించుటవల్ల సోవియట్ యూనియన్ అభివృద్ధిపట్ల తనకు ప్రత్యేక శ్రద్ధకలదని పలుమార్లు ఆమె వ్యక్తం చేశారు. అమెరికాలో అనేకసార్లు పర్యటన జరిపి [illegible] మూలంగాను, ప్రెసిడెంట్ [illegible] అమెరికా ప్రజలకు ఇందిర పరిచయం. యునెస్కో మహాసభలో పాల్గొన్న భారత ప్రతినిధి వర్గానికి ఆమె నాయకత్వం వహించారు. మహిళా [illegible] సంవత్సరాలు యునెస్కో కార్యవర్గ బోర్డు సభ్యురాలుగా పనిచేశారు.

పరిపాలనా నిర్వహణ

జవహర్‌లాల్ నెహ్రూ చనిపోయిన కొద్ది కాలానికి 1964 లో మాత్రమే ఇందిర మంత్రివర్గంలో చేరుటవల్ల పరిపాలనా నిర్వహణలో అనుభవం కొద్దిమాత్రమే. సమాచార, ప్రసారశాఖ మంత్రిగా కొద్దికాలంలో నే అప్పటికే ఎంతో కృషిచేశారు. ఆకాశవాణిని ఆమె పటిష్ఠవంతంగా రూపొందించారు.

ప్రణాళికా విధానంలోను, వ్యయం పోషకత్వ పద్ధతిలోను, అన్ని మతాల పవిత్రతకు హామీగా వుండే ఆ లౌకిక వ్యవస్థలోను శ్రీమతి ఇందిరకు అపూర్వ విశ్వాసం వుంది. పై విధానాలతో బాటు భారతదేశ అంతర్జాతీయ విధానమైన అలీన విధానాన్ని కూడా నమ్మికతో [illegible] భారత ప్రజాస్వామ్యానికి సుస్థిర ప్రాతిపదిక చేకూరుతుందని ఆమె విశ్వాసం. పైవిధానాల్నే కనుక భారతదేశం [illegible] పోయి నట్లయితే, యిటీవల ఎదుర్కొన్న సంక్షోభం నుండి భారతదేశం బయట పడగలిగేది కాదని ఆమె దృఢాభిప్రాయం.

సోషలిజంపట్ల విశ్వాసం

ఆర్థిక సంపదవికసనకు, ఉత్పత్తి పెంపుదలకు సంపద సమాన ప్రాతిపదికపై పంపిణీ జరగడానికి సోషలిజం ఒక మార్గమని ఆమె నమ్మకం.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వలెనే శ్రీమతి ఇందిర పాకిస్తాన్ ప్రజలతో స్నేహాన్ని అభిలషిస్తారు. పాకిస్తాన్‌తో స్నేహం పెంపొందించుకోవడానికి, భారతదేశం అనుసరించే లౌకిక విధానం అత్యంత కీలకమైన అంశం.

అలీన విధానం అత్యంత హేతుబద్ధమైన విధానమనీ, ఆ విధానం [illegible] బలపడాలనీ ఆమె అభిప్రాయం. భారత సంప్రదాయాలకు, ప్రయోజనాలకు అనుగుణంగానే తన తండ్రి రూపొందించిన విధానాలు వున్నాయనీ, తప్పనిసరిగా పోవటం దేశ ప్రయోజనాలకు, సంప్రదాయాలకు విరుద్ధంగా పోవటమే కాగలదని ఆమె [illegible] వ్యక్తంచేస్తూ వచ్చారు.

దేశం [illegible] నిలబడ్డానికి ఏ దేశం [illegible] సహాయాన్నైనా స్వీకరించడానికి ఆమె అంగీకరిస్తారు. కాని కష్టాన్ని [illegible] ప్రణాళికాబద్ధకార్యక్రమంలోను [illegible] ఆమె అభిప్రాయం.



తనమీద కత్తి గట్టారట

మురార్జీ ఆర్తనాదం: పార్లమెంటు సభ్యులకు లేఖ

న్యూఢిల్లీ జనవరి 18

[illegible] కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి ఎన్నిక [illegible] కృషి చేసినట్లు [illegible] మురార్జీ దేశాయి పార్లమెంటు కాంగ్రెసు సభ్యులకు రాసిన 3 పేజీల లేఖ యీ రోజు సాయంత్రం పత్రికలకు విడుదలచేయబడింది.

"రాజకీయ రంగంలో స్థానంకోసం పోటీపడిన [illegible] వ్యక్తిగత ద్వేషాలు. దురభిప్రాయాలు [illegible]. అలాంటి వారే [illegible] వారిని ఏవో వారే విపరీతాలు చేస్తారు." అని ఆయన యీ లేఖలో చెప్పారు.

"శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఆకాలంగా మృత్యువు వాతపడిన స్థితిలో పార్టీ చాలా [illegible] సమయంలో, దేశీయ రంగంలోను అంతర్జాతీయ రంగంలోను [illegible] మనం [illegible]" అని ఆయన చెప్పారు.

"జాతి సమైక్యత సాధనకోసం కృషి [illegible] సమయంలో [illegible] మనం మన [illegible] కృషి చేయవలసిన తరుణమిది.

పాకిస్తాన్‌తో గౌరవప్రదమైన శాంతి కోసం [illegible] తాష్కెంట్ సమావేశంలో [illegible] మాత్రమే జరిగింది. జాగరూకతతో మన రక్షణను పెంపొందించుకుంటూ, అన్ని దేశాలతో కూడా [illegible] సత్సంబంధం పెంపొందించుకోవాల్సి వుంది.

[illegible] ఆమె అభిప్రాయం.

నెహ్రూ వారసులు

నెహ్రూ అంతిమ కాలంలో ఇందిరాగాంధీ ఆయనకాలంలో [illegible] వెన్నంటివున్నారు. నెహ్రూ మంత్రివర్గంలో ఆమెను చేర్పించాలని అనేకసార్లు నాయకులు కృషి చేశారు. కాని ఆ అభిప్రాయానికి శ్రీమతి ఇందిరాగాంధి, నెహ్రూజీ [illegible] వ్యతిరేకించారు.

ఏమైనప్పటికీ ఆమె అఖిలభారత కాంగ్రెసు మహాసభ [illegible] కృషిచేశారు. 1959లో కాంగెసు అధ్యక్ష స్థానానికి ఎన్నుకోబడినప్పుడు [illegible] కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యురాలుగా వున్నారు.

కొద్ది నెలలపాటుమాత్రమే కాంగ్రెసు అధ్యక్షురాలిగా ఆమె కాంగ్రెసు కార్యవర్గాన్ని [illegible] నడిపారు. తన అధ్యక్ష కాలంలో [illegible] సంబంధాలను పటిష్ఠపరిచారు. ఆ కాలంలో భాషా ప్రాతిపదికపై మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఆ రాష్ట్రాలు ఏర్పడటంలో ఆమె నిర్ణయాత్మకమైన పాత్ర నిర్వహించారు.

జాతీయ నాయకుల ప్రశంసలు

సుప్రసిద్ధ జాతీయ నాయకులు మౌలానా ఆజాద్, [illegible], లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రభృతులు జాతీయ సమస్యలపై ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధోరణిని ప్రముఖంగా ప్రశంసించారు.

1964లో శాస్త్రి ప్రధాన మంత్రి అయిన తర్వాత, [illegible] ఇందిరకు మంత్రివర్గంలో స్థానం యిచ్చారు. ప్రారంభంలోనే ఆమెను మంత్రివర్గంలో ఉన్నత స్థానం యిచ్చారు.

విద్యాభ్యాసం

శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని 1917వ సంవత్సరం నవంబరు 19న అలహాబాదులో జన్మించారు. మొదట భారతదేశంలో చదువుకున్నారు. తర్వాత స్విట్జర్లాండులోను, ఆక్స్‌ఫర్డులోను, విశ్వభారతిలోనుకూడా విద్యాభ్యాసం చేశారు.

అలహాబాదులో ఆమె స్వగృహం ఆనంద భవనం. భారతదేశ స్వాతంత్ర్య పోరాట [illegible] కేంద్రంగా వుండేది. [illegible] ఇందిరాగాంధీ స్వాతంత్ర్య పోరాటంలో ప్రవేశించారు. తన 12వ ఏట 'వానర సేన' అనే పేరుతో 6000 మంది సభ్యులతో [illegible] నిర్మించారు.

తర్వాత [illegible] 60 [illegible]. కాంగ్రెసు [illegible] ఆ సంవత్సరం [illegible].

నా సోవియట్ పర్యటన

(2 వ పేజీ తరువాయి)

[illegible] లెనిన్‌గ్రాడ్ నగరం [illegible] సోవియట్ [illegible]

లెనిన్‌గ్రాడ్‌లో [illegible]

రష్యన్ [illegible] 1948 [illegible] 1903 [illegible] 1917 నవంబరు 7 న [illegible]

అలాగే 1917 [illegible]

మృతవీరుల స్తూపం

[illegible] 1941-42 [illegible] 900 రోజులపాటు [illegible] లెనిన్‌గ్రాడ్ [illegible]

[illegible] 6 రోజుల [illegible]

రెండవ ప్రపంచ యుద్ధంలో సోవియట్ [illegible] 32000 [illegible] 1710 [illegible] 70,000 [illegible] 93,000 [illegible] 1,316 [illegible] 2,563 [illegible]

మృత వీరుల [illegible] 70 [illegible]

[illegible] నాకు 10 [illegible]

నవంబరు 10

[illegible] 20 [illegible]

నవంబరు 11

[illegible] 20 [illegible] 583 [illegible] 850 [illegible]

[illegible] 90 [illegible] (450 [illegible]) [illegible] 400 [illegible] 350 [illegible] 850 [illegible] 850 [illegible] 3 [illegible] 4 [illegible]

[illegible] 40 [illegible]

[illegible] 34 [illegible] 341 [illegible]

(సశేషం)

మితవాదుల పొలికేకలు

(1 వ కాలం తరువాయి)

[illegible]

[illegible]

"కాంగ్రెస్ [illegible] శ్రీ దాంగే [illegible]

స్థానిక ఆర్.టి.సి. గ్యారేజిలో కార్మికుల జీతాల నిరాకరణ

విజయవాడ, జనవరి 18

డిసెంబరు నెలలో గ్యారేజిలోని కార్మికుల చేత డిపోఅధికారులు చేయించుకొన్న ఓవర్ టైం పనికిగాను చట్టసమ్మతంగా ఇవ్వవలసిన ఓవర్ టైం వేతనం ఇవ్వనందున గ్యారేజిలోని 200 కు పైగా కార్మికులు వేరు జీతాలు తీసుకో నిరాకరించారు.

కార్మికులు చేసిన అదనపు పనిని ఎ.యం. యఫ్: యం. యఫ్ లు పరిశీలించి పంపినప్పటికిన్నీ, డిపోమేనేజరు చట్టవిరుద్ధంగా అదనపు జీతాన్ని ఇవ్వనందుకు నిరసనగా కార్మికులు ఈ చర్యకు దిగవలసి వచ్చిందని కార్మిక నాయకులు తెలుపుతున్నారు. (వి.వి.)

నిరసన సమ్మెకు బీహార్ చెరకు రైతుల సమాయత్తం

పాట్నా, జనవరి 19

చెరకు ధర మణుగు 1 కి ఈ సీజన్‌నుండి 2 లేక 3 రూపాయలు పెంచాలని డిమాండు చేస్తూ జనవరి 28 వ తేదీనుంచి, 8 రోజులు నిరసన సమ్మె చేయాలని బీహార్ చెరకు ఉత్పత్తిదార్ల సంఘం నిర్ణయించింది.

ఉత్పత్తిదార్ల సంఘం చేసిన నిర్ణయాన్ని యూనియన్ అధ్యక్షుడు, శ్రీ సూరజ్‌నారాయణ్ (యమ్. ఎల్. ఎ.) నేడు పత్రికలవారికి తెలిపారు.

సమ్మె కాలంలో చెరకు రైతులు రాష్ట్రంలోని 29 చెరకు ఫ్యాక్టరీలకు చెరకును సప్లయి చేయరని ఆయన తెలిపారు. ఒక్కొక్క ఫ్యాక్టరీ సరాసరిన రోజుకు 25 వేలమణుగుల చెరకును ఆడుతుంది.

రాష్ట్రంలో చెరకు పరిశ్రమతో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాగాని కోటి మంది ప్రజలకు సంబంధంవుంది. బీహార్ రాష్ట్రంలో 18 లక్షల మంది చెరకు రైతులు వున్నారు.

ఫ్యాక్టరీలు ఉత్పత్తి చేసిన పంచదారలో ఒక భాగం ఉత్పత్తిదారులైన రైతులకు అమ్మాలని, చెరకు ఫ్యాక్టరీకి తోలిన వారంలో డబ్బుచెల్లించాలనికూడా రైతులుకోరుతున్నారు.

జనవరి 31 న ఐ.యన్.టి.యు.సి. కోర్కెల దినం

హైదరాబాద్, జనవరి 18

వైద్యం, ప్రజారోగ్యం, పబ్లిక్ వర్క్సు లాంటి ప్రభుత్వశాఖలక్రింద ప్రభుత్వ సంస్థలలోనూ పనిచేసే ఉద్యోగులకు శాశ్వతిక కరువు భత్యం ఇవ్వాలని కోరుతూ జనవరి 31 వ తేదీ నకోర్కెలదినం ఆ తర్వాత ఒకరోజుసమ్మె జరపడానికి ఐ.యన్.టి.యు.సి. ఆంధ్రప్రదేశ్ శాఖ నిర్ణయించింది.

రాష్ట్ర కార్మికవర్గంలో ఐ. యన్. టి. యు. సి.కే మెజారిటీ వున్నది. ప్రభుత్వ పరిశ్రమలలో తమదే పైచేయని ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి పత్రికల వారితో అన్నారు.

సమ్మెలోనూ, కోర్కెల దినంలోనూ ఐ. యన్. టి. యు. సి. కి అనుబంధించిన ఇతర సంస్థలుకూడా పాల్గొంటే, అటువంటి వారిని ఆహ్వానిస్తామని అన్నారు.

కావలెను

కేరళ వరకుం మీద అనేక రకముల దుస్తులకు ఏజంట్లు కావలెను. కాంపిట్యూషేతము. వ్రాయండి:

Kanwalphool Textile Co
(Regd.) LUDHIANA.

నిషేధాజ్ఞలు ధిక్కరించినందుకు కరాచీలో అరెస్టులు

కరాచీ, జనవరి 18

బహిరంగ సభలపై గల నిషేధాజ్ఞను ధిక్కరించినందుకు పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీసభ్యులొకరితోసహా ఏడుగురు అరెస్టు చేయబడినారని తెలుస్తుంది.

తాష్కెంట్ ప్రకటనకు వ్యతిరేకంగా విద్యార్థులు గతవారం అల్లరులు జరిపిన తర్వాత పశ్చిమ పాకిస్తాన్ అంతటా సభలు నిషేధింపబడినాయి.

అరెస్టుచేయబడిన జాతీయ అసెంబ్లీ సభ్యుడు చౌదరీ మహమ్మద్ హుస్సేన్‌ఛాతా ముస్లింలీగ్ సమితి సభ్యుడు కూడాను. మిగిలిన అరెస్టయినవారు విద్యార్థులని భావించబడుతూంది.

తాష్కెంట్ ప్రకటనకు వ్యతిరేకంగా సభ జరుపుటకు అనుమతి నిరాకరించబడినాక ప్రతిపక్షాలు ఆ నిషేధాజ్ఞను ధిక్కరించ నిర్ణయించాయి.

తాష్కెంట్ ప్రకటన ఆనందదాయకం
మాంగిస్లిమ్ సంతృప్తి

కరాచీ జనవరి 18

భారత ఉపఖండంలో శాంతికేగాక ప్రపంచ శాంతికే భారత పాకిస్తానుల నడుమ తగాదాల పరిష్కారం కావడం చాల ముఖ్యమని ట్యునీషియా అధ్యక్షుడు బోర్గీబా ప్రత్యేక దూత మాంగిస్లిమ్ నేడు లాహోర్‌లో అన్నారు.

పెషావరునుండి విమానంలో కరాచీ వెడుతూ కొద్దిసేపు లాహోర్‌లో ఆగినప్పుడు స్లిమ్‌ను విలేకరులు కలుసుకొన్నప్పుడు "తాష్కెంట్ ప్రకటనపై సంతకాలు జరగడం మాకు చాల ఆనందంగా వున్నద"ని ఆయన అన్నారు.

భారత-పాకిస్తాన్‌ల నడుమ తగవుల పరిష్కారం తెలుసుకోడానికిది ప్రారంభం కాగలదనుకొంటున్నామన్నారు.

స్లిమ్ రేపు ఇక్కడినుంచి న్యూఢిల్లీ వెడతారు.

భారత - పాకిస్తాన్ అధ్యక్షులకు రాజు మహేంద్ర సందేశం

ఖాట్మండూ జనవరి 18

తాష్కెంట్ చర్చలు ఫలవంతంగా ముగిసినందుకు భారత రాష్ట్రపతి రాధాకృష్ణను పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్‌ను అభినందిస్తూ నేపాల్‌రాజు మహేంద్ర సందేశాలు పంపారని నేపాల్ రేడియో ప్రచారం చేసింది. ఆ చర్చలు సఫలం కావడంలో తోడ్పడిన సోవియట్ ప్రధాని కోసిగిన్‌కు అభివాదనలు కూడా తెలియజేశారు.

వైద్య విద్యార్థుల కార్యాచరణ
అలప్పిలో

అలెప్పీ, జనవరి 18

తిరుమల దేవస్వంవారి ప్రయివేటు వైద్య కళాశాల విద్యార్థి కార్యాచరణ సంఘం 20 వ తేదీ నుండి ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమయింది.

ఈ కళాశాలను ప్రభుత్వం తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

సమకాల ప్రాధాన్యంగల

సరికొత్త

సోవియట్ గ్రంథాలు

★

ఆసియా జాగృతి

వి. ఐ. లెనిన్ 118 పేజీలు రు 0.75

★

మార్క్సిస్టు - లెనినిస్టు మూలసూత్రాలు 5వ భాగం

(సోషలిజం-కమ్యూనిజం) 428 పేజీలు రు. 1-50

★

మధ్య ఆసియాలో సోషలిజం

ఎ. రొస్ల్యకోవ్, యన్. తష్లిమేట్ 124 పేజీలు రు. 1-00

పోస్టేజి అదనం ప్రతులకు

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2.

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్

ADMARK

పెద్ద పెట్టున అమెరికా దాడి చేసే ప్రమాదం
చైనా నాయకుల అంచనా

పారిస్, జనవరి 18

"అణ్వాయుధాలతోగాని, ఇతర ఆయుధాలతోగాని అమెరికా చైనాపై చేసే దాడికి సంసిద్ధమై ఉండాలని, ప్రధాని చౌ ఎన్-లై తదితర నాయకులు హాజరయిన సైనిక, రాజకీయ సమావేశం నిర్ణయించిందని నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

ఆ సమావేశ ప్రకటనలో ఇంకాఇలా వుంది: "అనేక రంగాలలో అణ్వాయుధాలతోను, ఇతర ఆయుధాలతోను పెద్దపెట్టున అమెరికా సామ్రాజ్యవాదులు దాడిచేయవచ్చు. అలాంటి దురాక్రమణ యత్నానికి వ్యతిరేకంగా మనం పూర్తి సన్నాహాలు చేసుకోవాలి.

'అమెరికా గనుక జనచైనాపై దాడిచేస్తే మన సైన్యం ఇనప సుత్తి లాగా దెబ్బతీసిన వారిపైనే దెబ్బగొడుతుంది... ప్రపంచ ప్రజలందరితోను సంబంధమున్న మనం అమెరికా సామ్రాజ్యవాదం కన్నాపైచేయిగానేఉంటాం.

సైన్యానికి చెందిన రాజకీయ విభాగం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. 1966వ సంవత్సరానికి కామ్రేడ్ లిన్‌పావో సూచించిన అయిదు అంశాల సూత్రాలపైన 20 రోజుల పాటు చర్చల అనంతరం ఈ సమావేశం ముగిసింది సైన్యంలో రాజకీయాంశాల ప్రాముఖ్యం ఇవ్వాలనేది ఈ సూత్రాల సారాంశం.

బెంగాల్‌లో 1200 మంది తిండిదొంగల అరెస్టు
గత 15 రోజులలో జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

కలకత్తా, జనవరి 18

జనవరి మాసం మొదటి రెండు వారాలలో ఆహార కంట్రోలు ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు 12 వందల మందికి పైగా వర్తకుల్ని అరెస్టు చేశామని బెంగాల్‌రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి నేడిక్కడ చెప్పారు

ఈ 15 రోజులలో బియ్యం, ధాన్యం, గోధుమ దొంగ నిల్వలను 17 వేల మణుగులకు పైగా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదని ఆయన చెప్పారు. దొంగ వర్తకులపై దాడులు రాష్ట్ర మంతటా జరుగుతున్నాయని చెప్పారు.

కాల్టెక్స్ నూనెశుద్ధి కర్మాగారంలో ప్రేలుడు
ఒకరి మృతి; 60 మందికి గాయాలు

కాల్‌స్టెర్‌బాచ్, జనవరి 18

పశ్చిమజర్మనీలోని మెన్ నదిపై వున్న కాల్టెక్స్ నూనె శుద్ధి కర్మాగారంలో ప్రేలుడు సంభవించినందున మంటలు వ్యాపించాయి. ఫలితంగా ఒకరు చనిపోయారు. సుమారు 60 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆ కర్మాగారం విలువ సుమారు 33 కోట్లు వుంటుంది.

రాష్ట్ర వ్యాపిత ఆందోళనకు కేరళ సమర సమితి నిర్ణయం
బియ్యం రేషన్ కోతకు నిరసన

తిరువనంతపురం, జనవరి 18

రాష్ట్ర ప్రజలకిస్తున్న ఆహారరేషన్ తగ్గింపుకు నిరసనగా ఫిబ్రవరి 1 వ తేదీన రాష్ట్రవ్యాపితంగా హర్తాళ్, ప్రదర్శనలు సత్యాగ్రహాలు జరపాలని కేరళ వామపక్షపార్టీల కార్యాచరణ కమిటీ నిర్ణయించింది.

రాష్ట్ర ప్రజల్ని ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యల్ని విస్తృత ప్రజాందోళన ద్వారానే పరిష్కరించటం సాధ్యమని, రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ అచ్యుతమీనన్ ఈ సమావేశంలో స్పష్టంచేశారు.

1 వ తేదీ హర్తాళ్‌లో వర్తకులు, విద్యార్థులు, పారిశ్రామిక కార్మికులు, అన్నివర్గాలవారు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఐ.యన్.టి.యు.సి.తో సహా అన్ని ట్రేడ్ యూనియన్లు సమ్మెలో పాల్గొని హర్తాళ్‌ను జయప్రదం చేయాలని కోరారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ నంబూద్రిపాద్, యస్. యస్. పి. నాయకులు శ్రీ విశ్వంభరన్, ఆర్. యస్. పి నాయకులు గోవర్ధన్‌నాయర్, కె. యన్. సుకుమారన్, కర్షకతొళిలాళీ పార్టీనాయకులు వి. వెల్లింగ్టన్, యమ్. కె. జార్జ్‌లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

రోజుకు 12 ఔన్సుల బియ్యం రేషన్ ఇవ్వాలని విద్యుత్ కొరతమూలంగా పనినుండి తొలగించబడిన కార్మికులకు పూర్తి వేతనాలు యివ్వాలని, ధాన్యం లెవీ బాధ్యతలనుండి చిన్నచిన్న రైతుల్ని మినహాయించాలని సమరసమితి డిమాండ్‌చేస్తున్నదని శ్రీ అచ్యుతమీనన్ అన్నారు.

ధరలను కంట్రోలుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని చెప్పారు.

కేరళ ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని, చిక్కుల్ని గురించి కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంటు సభ్యులకు తెలపటానికి సమరసమితి ఆధ్వర్యాన కొంతమంది ప్రతినిధుల్ని వచ్చే పార్లమెంటు సమావేశంలోగా ఢిల్లీకి పంపుతామని తెలిపారు.

కేరళలో రేషన్ తగ్గింపుపట్ల అన్ని పక్షాల ఆందోళన

తిరువనంతపురం, జనవరి 17

జనవరి 9 నుండి కేరళలో బియ్యంరేషను 160 గ్రాములనుండి 120 గ్రాములకు తగ్గించినందుకు కేరళలోని అన్ని రాజకీయపార్టీలు నిరసన తెలియజేశాయి.

75 మంది కేరళ తిరుగుబాటు కాంగ్రెసు నాయకులు తిరువనంతపురంలో ప్రభుత్వ సెక్రటేరియటువద్ద బహిరంగ ప్రదర్శన చేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఎర్నాకుళంలో సమావేశం జరిపి రేషను తగ్గించినందుకు ఆందోళన వ్యక్తం చేసింది.

ఆహారం విషయంలో కేరళ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి ప్రజా ఉద్యమాన్ని నడపవలసిన విధి తమపై వుందని తీర్మానంలో తెలియజేసింది.

జనవరి 22 కార్యాచరణ విధానాన్ని రూపొందించడానికి కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటుచేసింది.

కేరళ కమ్యూనిస్టు పార్టీ

జనవరి 20 న రాష్ట్ర వ్యాపితంగా ప్రదర్శనలు జరుపుతామని కేరళ కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ

రాష్ట్ర వ్యాపితం, సమ్మె, హర్తాళ్, పికెటింగు వగైరా కార్యక్రమాలను చేబట్టాలని పిలుపిచ్చింది.

కేరళ సంయుక్త సోషలిస్టు పార్టీ

ప్రజల అవసరాలను సాధించడానికి కేరళ సంయుక్త సోషలిస్టు పార్టీ ఏదో విధమైన కార్యాచరణను చేబట్టి తీరుతుందని ఆపార్టీ అధ్యక్షుడు శ్రీ కె. చంద్రశేఖరన్ చెప్పారు.

ఎర్నాకుళంలో ట్రేడ్‌యూనియన్ల నిరసన సదస్సు

ఎర్నాకుళం జనవరి 18

ఆహార ధాన్యాల రేషన్‌లో కోత పెట్టినందుకు నిరసనగా కేరళపట్ల కేంద్ర ప్రభుత్వ వివక్ష వైఖరికి నిరసనగా ఫిబ్రవరి 1 న ప్రదర్శనలు 3 వ తేదీన హర్తాళ్ జరపాలని, ఎర్నాకుళం జిల్లాలోని వివిధ ట్రేడ్ యూనియన్ల సదస్సు నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కార్యాచరణ కమిటీని సదస్సు నిర్ణయించింది.

47 కార్మిక సంఘాలకు చెందిన 150 మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

ఈ సదస్సును టాటా వర్కర్సు యూనియన్, టాటా షాప్ అసోసియేషన్, పెట్రోలియం వర్కర్సు యూనియనులు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.

ఫిబ్రవరి 3 న జరిగే సమ్మెలో 25 వేల మంది కార్మికులు ఈ జిల్లాలో పాల్గొంటారని కార్యాచరణ కమిటీ ప్రతినిధి పత్రికలవారికి చెప్పారు.

సత్యాగ్రహానికి యన్.జి.ఓల నిర్ణయం

పే కమిషన్ సిఫారసులను అమలు జరపటంలో ఉద్యోగులకు గవర్నరు ఇచ్చిన హామీని నెరవేర్చనందుకు నిరసనగా కేరళ ప్రభుత్వ ఉద్యోగులు జనవరి 3 నుంచి సామూహిక సత్యాగ్రహాన్ని జరపాలని, ఉద్యోగులసంఘం నిర్ణయించింది.

రాష్ట్రంలో 175 వేల మంది యన్. జి. వోలు వున్నారు.

ఏడాది పాటు జంషెడ్‌పూర్‌లో ఆచార్యభావే ముకాం

పాట్నా, జనవరి 18

ఆచార్య వినోబాభావే, జమ్‌షెడ్‌పూర్‌లో ఒక సంవత్సరంపాటు మకాంచేయాలని నిర్ణయించారు.

ఈ విషయాన్ని సర్వోదయ ప్రకాశన సమితి సహాయ కార్యదర్శి నేడిక్కడ ప్రకటించారు.

తాష్కెంట్ ఒప్పందం అమలుకు యంత్రాంగం
ప్రాథమిక చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 18

తాష్కెంట్ ప్రకటన అమలు జరిపేందుకు అవసరమయిన యంత్రాంగం ఏర్పాటు విషయమై ప్రాథమిక సంభాషణలు ప్రారంభమయినాయి.

తాష్కెంటు ప్రకటనను అమలు జరపడానికి సమిష్టి కమిటీలను ఏర్పరచాలని శాస్త్రి అయూబ్‌లు అంగీకరించిన సంగతి పాఠకులకు తెలిసినదే.

పశ్చిమ బెంగాల్‌లో డిటెన్యూల విడుదల

కలకత్తా, జనవరి 18

భారత-పాక్ సంఘర్షణ దశలో దేశరక్షణ చట్టంక్రింద బెంగాల్‌లో అరెస్టుచేసిన అల్పసంఖ్యాక వర్గాలవారందర్నీ విడుదల చేసేటందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ పి. సి. సేన్ ఉత్తర్వు జారీ చేశారు.

ఈ విషయాన్ని ఆయన యీ రోజు రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

ఈ ఉత్తర్వు క్రింద పది మంది మినహా అప్పుడు అరెస్టు చేసిన మొత్తం 623 మంది విడుదల జరుగుతుంది.

త్రివేణీ సంగమంలో శాస్త్రి అస్థికల నిమజ్జన కార్యక్రమం

అలహాబాద్, జనవరి 18

కుంభమేళ ఉత్సవానికి ఇక్కడికి వచ్చిన లక్షలాది ప్రజలు లాల్‌బహదూర్‌శాస్త్రి అస్తి నిమజ్జన కార్యక్రమం దర్శించుతారు. త్రివేణీ సంగమంలో ఇక్కడ జనవరి 15 న ఈ అస్తినిమజ్జనం జరుగుతుంది.

శ్రీ శాస్త్రి చితాభస్మం వుంచిన పాత్రలను జనవరి 25 న ప్రత్యేక రైలులో ఇక్కడికి తీసుకువస్తారు. ఆ పాత్రలను ఊరేగింపుతో తీసుకొనిపోయి సంగమంలో నిమజ్జనం చేస్తారు. కేంద్రమంత్రులు, వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమానికి విచ్చేస్తారు.

ఈ కార్యక్రమంవల్ల కుంభమేళా యాత్రికుల రాకపోకలకు ఎట్టి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు చెప్పారు.

వార్ధావద్ద పేనార్ నదిలో శ్రీ శాస్త్రి అస్తికలుగల ఒకపాత్రను నిమజ్జనం చేయడానికి కమలనయన్ బజాజ్ తీసుకువెళతారు.

శాస్త్రికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ జోహార్లు

న్యూఢిల్లీ, జనవరి 18

ఈరోజు సాయంత్రం ఇక్కడ సమావేశమైన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సర్వసభ్య సమావేశం. కీ. శేషులైన లాల్‌బహదూర్ శాస్త్రి స్మృతికి జోహార్లర్పిస్తూ తీర్మానించింది.

పార్టీ ఉపనాయకుడు శ్రీ యస్. యం. ఘోష్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు యస్. వి. గాడ్గిల్, యం. యస్. మల్లయ్య, అహ్మద్ మొహియుద్దీన్‌ల మృతిపట్ల గూడా ఈ సమావేశం తన సంతాపాన్నివ్యక్తంచేస్తూతీర్మానాలనుఆమోదించింది

భారత్‌కు బ్రిటిష్ గయానా బియ్యం
త్వరలో ఒప్పందం

కలకత్తా జనవరి 18

సరైన మార్కెట్ లభిస్తే యేటేటా తమ దేశం 40-50 వేల టన్నుల బియ్యం ఎగుమతి చేయగలదని, నేడిక్కడకు వచ్చిన బ్రిటిష్ గయానా వాణిజ్య పరిశ్రమల మంత్రి చెప్పారు.

భారతదేశం నుండి గోనెసంచులు లభిస్తే, తాము భారతదేశానికి సాలీనా పదివేల టన్నుల బియ్యం అమ్మకానికి ఒప్పందం కుదుర్చుకోవడానికి వచ్చినట్లుగా ఆయన పత్రికలవారితో చెప్పారు.

వారు యీ రోజే బొంబాయి వెళ్తున్నారు.

పత్రికలనుచూసి బెదిరే జాన్సన్

వాషింగ్టన్, జనవరి 18

అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌కు, పత్రికా విలేకరులకు మధ్య సంబంధాలు నానురాను విషమిస్తున్నవి.

జాన్సన్ పత్రికా విలేకరులకు ఎలాంటి సమాచారం అందకుండా అరికడుతున్నారని, పత్రికాగోష్ఠిలో జరపడానికినిరాకరిస్తున్నారన్న విమర్శలు అమెరికన్ పత్రికల సంపాదకీయ వ్యాసాలలోను, వ్యాఖ్యలలోను అధికమయ్యాయి.

అమెరికా ప్రభుత్వం చెప్పే విషయాలను అమెరికన్ ప్రజలు నమ్మడంలేదనే భయం జాన్సన్‌కు పట్టుకొన్నదని, అందుచేత పత్రికా గోష్ఠిలో జరపడానికి ఆయన జంకుతున్నారని పత్రికలు ఆక్షేపిస్తున్నాయి.

అమెరికా అధ్యక్ష భవనంలోని ఉద్యోగులతో ఎవరెవరు టెలిఫోనులో మాట్లాడుతున్నారో, ఆ అధికారులు ఎవరెవరిని కలుసుకుంటున్నారో కనిపెట్టేటందుకు ఏర్పాట్లు జాన్సన్ చేశారనే వార్తలు అమెరికన్ పత్రికలు ప్రకటించాయి.

'పెద్ద అన్న ఒక కన్నువేసి వుంచాడు" అని జాన్సన్ పత్రికలు విమర్శిస్తున్నాయి.

దక్షిణ వియత్నాంలో 1 లక్షా 90 వేలమంది అమెరికా సైనికులు

సైగాన్, జనవరి 18

దక్షిణ వియత్నామ్‌లో కొత్తగా దింపిన 8 వేల మందితోను యిప్పటికి మొత్తం లక్షా 90 వేల మంది అమెరికా సైనికులను వియత్నామ్ ప్రజల స్వాతంత్ర్య పోరాటాన్ని అణచడానికి అమెరికా సామ్రాజ్యవాదులు దింపారు.

సైగాన్‌కు ఈశాన్యంగా 320 మైళ్ళ దూరంలో చూపై విమానాశ్రయంవద్ద అమెరికా నావికా సైనికులను 4 వేల మందిని దింపారు. నేడు మరో 4 వేల మందిని రాజధానికి 48 మైళ్ళలో దింపటం మొదలు పెట్టారు.

జాతీయ రక్షణ విధికోసం విరాళాలు సేకరించేటందుకు, కేరళ సినీ కళాకారులు, గాయకులు తమ రాష్ట్రంలో 26 తేదీనుండి ప్రదర్శనలు ప్రారంభించ నిర్ణయించారు.

ఆశియన్ బ్యాంకుకు అమెరికా పెట్టుబడి

వాషింగ్టన్, జనవరి 18

ఆశియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు షేర్లలో అమెరికా వాటాగా 20 కోట్ల డాలర్లను ఇవ్వడానికి అధ్యక్షుడు జాన్సన్ కాంగ్రెసు అనుమతి కోరారు.

యుద్ధాలలో చితికిపోయిన ఈ ప్రాంతాలకు ఆ ధనం అత్యవసరం అని ఆయన తన సందేశంలో తెలిపారు.

ప్రపంచంలో శాంతి వుండాలంటే ఆశియాలో శాంతి కార్యక్రమం అవసరమన్న విశ్వాసంతో ఆశియన్ డెవలప్‌మెంట్ బ్యాంకులో అమెరికా చేరుతున్నదన్నారు.

ఈ బ్యాంకుకు అవసరమైన 100కోట్ల పెట్టుబడులలో 65 శాతం ఆశియాదేశాలే సమకూరుస్తున్నాయి.

బ్యాంకుకు ఇస్తున్న ఈ ధనం అమెరికా విదేశ వాణిజ్యాదాయాలకు నష్టకరం కాదనీ, ప్రతి ఏటా బ్యాంకుకు ఇచ్చే ధనానికి ప్రతిగా అమెరికా సరుకులు కొనడం సహకారం పొందడం జరుగుతుందనీ అధ్యక్షుడు అన్నారు.

పాండిలో లండన్ కామన్వెల్తు ఛాయాచిత్ర సంస్థ ఆధ్వర్యాన వాస్తుశిల్ప ఛాయాచిత్ర ప్రదర్శన ఒకటి యేర్పాటు చేస్తున్నారు.

MGB MGB

మా అభిమాన ఖాతాదారులకు
శుభాకాంక్షలు

ఎం. జి. బ్రదర్సు లారీ సర్వీసు
ఎమ్మిగనూరు (కర్నూలు జిల్లా)
వారు

తమ క్రొత్త పార్సిలు ఆఫీసులను 24-1-66 తేదీన ఈ క్రింద కనబరచిన పట్టణములందు ప్రారంభించెదరని ప్రకటించుటకు సంతసించుచున్నారు.

1. ఏలూరు
2. మచిలీపట్టణము
3. గుడివాడ
4. భీమవరం
5. పాలకొల్లు
6. నర్సాపూరు
7. తణుకు
8. తాడేపల్లి గూడెం
9. కొవ్వూరు
10. రాజమండ్రి
11. ద్వారపూడి
12. కాకినాడ
13. తుని
14. అనకాపల్లి
15. విశాఖపట్టణము
16. విజయనగరం
17. శ్రీకాకుళం
18. బరంపురం

తమ సహకారము అభిలషించుచున్నారు.

'తల్లివి కాబోతున్నావు నువ్వు ఇద్దరి తిండి తినాలి మరి'
రోజూ ఒక్క ప్రినేటల్ కేప్స్యూల్ వేసుకో!

ఆమె ఆరోగ్యం కోరి అమ్మ చెప్పిన మాటలో ఎంత అనుభవం వుంది! ఎందు కంటే కడుపులో బిడ్డ తల్లి నుంచే తన పోషకాహారాన్ని తీసుకుంటుంది. తల్లికీ, బిడ్డకీ కావలసిన అత్యవసర పదార్థాలు నిత్యమూ తినే తిండిలో లభించక పోవచ్చు. అందుకనే రోజూ ఒక్కొ ప్రినేటల్ కేప్స్యూల్ వేసు కోడం చాలా మంచిది.

ప్రినేటల్ కేప్స్యూల్ సుగుణాలేవిటో డాక్టర్లందరికీ తెలుసు. ఎనిమిది రకాల విటమినులూ, నాలుగు రకాల ఖనిజ పదార్థాలూ సరైన పాళ్ళలో కలిపి, తల్లికీ, బిడ్డకీ కావలసిన ఈ పోషకాహారాన్ని లెడర్లీ కంపెనీ ప్రత్యేకంగా తయారు చేసింది.

ఒక్క ప్రినేటల్ కేప్స్యూల్ వేసు కుంటే చాలు. నిత్యమూ అవసరమైన పోషక పదార్థాలు లభిస్తాయి...వెల 15 పైసలు మాత్రమే.

ప్రతి ప్రినేటల్ కేప్స్యూల్ లోనూ బిడ్డ ఆరోగ్యానికీ, తల్లి క్షేమానికీ చాలా అవసరమైన ఎనిమిది రకాల విటమినులూ, నాలుగు రకాల ఖనిజ పదార్థాలూ వుంటాయని గుర్తుంచుకోండి. వీటివల్ల శరీరానికీ ఎముకలకీ, రక్తానికీ ఎంతో మేలు కలుగుతుంది; రోగ నిరోధక శక్తి కలుగుతుంది.

ప్రసవానికి ముందు తీసుకోవలసిన జాగ్రత్తను గురించి తగిన సలహాలిచ్చే ఉచిత కరపత్రం ప్రతి కావాలంటే సయనమిడ్ ఇండియా లిమిటెడ్, పోస్టుబాక్సు నెం. 195, హైదరాబాదు-1 కి వ్రాయాలి, మీ మందుల షాపుల్లో గాని తీసుకోవచ్చు.

శుభస్య శీఘ్రం! ఇవాళ్టి నుంచే
ప్రినేటల్
కేప్స్యూల్
వేసుకోడం ఆరంభించండి. రోజుకు ఒక్కటి చాలు.



లెడర్లీ డివిజన్. సయనమిడ్ ఇండియా లిమిటెడ్

CMCR13 T66

[illegible] రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ (ప్రింటర్) విజయవాడ - 4 [illegible]